జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 28 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 354 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మాఘ మాసము , ఫల్గుణం, తిథి: ద్వాదశి - 20:45:45 వరకు నక్షత్రం: పునర్వసు - 09:35:50 వరకు కరణం: బవ - 09:38:55 వరకు, బాల: వ - 20:45:45 వరకు పక్షం: శుక్ల యోగం: సౌభాగ్య - 17:01:49 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

## దేశ ఆర్థిక వ్యవస్థలో మార్పు

7.8శాతం వృద్ధి రేటు నమోదు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): 2025-26 అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో దేశ ఆర్థికవ్యవస్థ 7.8శాతం వృద్ధి రేటు నమోదు చేసింది. గతేడాది 7.4శాతం కన్నా పెరిగినట్లు కేంద్రం శుక్రవారం తెలిపింది. నూతన జీఎస్టీ సిరీస్ ప్రకారం ఆర్థిక అంచనాల కోసం

మిగతా1 2లో..

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

బకాయిల కోసం రూ.745 కోట్లు విడుదల

హైదరాబాద్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిలు రూ.745 కోట్లు విడుదల చేసింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని గతంలో ప్రభుత్వం హామీ

మిగతా 2లో..

# నిరాధారపూరితం

## ఢిల్లీ మద్యం కేసులో అభియోగాలే తప్ప ఆధారాలేవీ?

- కేసును కొట్టివేస్తూ సిబిఐపై కోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- ఆధారాలు లేకుండా కేసు నడిపారని మండిపాటు
- కేజ్రీవాల, సిసోడియా, కవితలపై కేసు కొట్టివేత
- హైకోర్టులో సవాల్ చేస్తామని సీబీఐ వెల్లడి



ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈ కేసు నుంచి డిశ్చార్జ్ చేస్తూ రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. దాంతో రాజకీయంగా ఎంతో దుమారం రేపిన కేసు నుంచి కేజ్రీవాల్ కు ఊరట లభించింది. కోర్టు తనకు క్లీన్ చిట్ ఇచ్చిన విషయం తెలియగానే మీడియాతో మాట్లాడుతూ కేజ్రీవాల్ కన్నీళ్లు పెట్టుకున్నారు. తాను ఏ తప్పు చేయలేదని చెబుతూ భావోద్వేగాన్ని అదుపు చేసుకోలేక ఒక్కసారిగా ఏడ్చేశారు. ఎమ్మెల్సీ కవిత సహా 23 మందిపై కేసు కొట్టివేస్తూ కోర్టు ఊరట కలిగించింది.

న్యూఢిల్లీ,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): ఢిల్లీ మద్యం లిక్కర్ పాలసీ కేసును ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కొట్టి వేసింది. ఈ కేసులో దోషులుగా ఉన్న దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ , మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత కు భారీ ఊరట లభించింది. మద్యం పాలసీ కేసుపై తాజాగా విచారణ జరిపిన రౌస్ అవెన్యూ కోర్టు నిందితులందరి పైన నమోదు చేసిన కేసులు కొట్టివేసింది. వారందరి పేర్లను డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించింది. సరైన ఆధారాలు లేకుండానే వీరి పేర్లు కేసులో చేర్చారని సీబీఐపై ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ కేసులో పూర్తిగా లోపభూయిష్టమైన దర్యాప్తు జరిగిందని కోర్టు సీబీఐపై మండిపడింది.

మిగతా 2లో..

## కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్

- మోడీ, అమిత్ షాల కుట్రకు బలయ్యా
- నేను నిర్దోషినని కోర్టు నిరూపించంది
- నన్ను దొంగగా చిత్రీకరించి ప్రచారం చేశారు
- కోర్టు తీర్పుతో ఉద్వేగానికి లోనైన కేజ్రీవాల్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న తనను ఆరు నెలలపాటు జైల్లో పెట్టారు. ఇదంతా మోడీ అమిత్ షాల కుట్ర అని, కోర్టు తీర్పు అనంతరం కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయంగా తనను దెబ్బతీయడంతో పాటు 'ఆప్‌కు చెందిన ఐదుగురు నేతలను జైల్లో

మిగతా 2లో..

## న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

ఢిల్లీ కోర్టు తీర్పుపై మాజీ ఎంపీ కవిత హర్షం

హైదరాబాద్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): న్యాయవ్యవస్థపై తాను పెట్టుకున్న నమ్మకం నిలబడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కవిత అన్నారు. తను నిందితురాలిగా ఉన్న దిల్లీ మద్యం కేసును కోర్టు కొట్టివేసిన నేపథ్యంలో హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. నేను కడిగిన ముత్యంలా బయటికి వస్తానని

మిగతా 2లో..



## దోమల నివారణ, శానిటేషన్‌పై

# ప్రత్యేక దృష్టి

- కేటాయించిన స్థలంలోనే చెత్త వేసేలా అవగాహన
- హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీకి ప్రత్యేక చర్యలు
- అవసరమైతే కిచన్‌లలో సీసీ కెమెరాల ఏర్పాటుతో పరిశీలన
- మున్సిపల్ శాఖపై సమీక్షలో సీఎం రేవంత్ సూచనలు

హైదరాబాద్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): శానిటేషన్, దోమల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశంచేశారు. మున్సిపల్ అధికారులు మార్క్ చేసిన చోటనే చెత్త వేసేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై

మిగతా 12లో..



## లొంగిన మావోయిస్టులకు అండ

- రివార్డులు త్వరలో అందచేస్తాం
- లొంగిన నేతలతో సీఎం రేవంత్ భేటీ

హైదరాబాద్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): మావోయిస్టుల అగ్రనేతలతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ క్రమంలో మావోయిస్టుల లొంగుబాటు పాలసీపై సీఎం చర్చించారు. ఈ సందర్భంగా ఒక్కొక్కరిని పలకరించారాయన.

మిగతా 12లో..

# కేసులు సరైనవే..

## బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసులు అబద్ధం




## జీఐ ఆన్ వీల్స్.. టీజీఎస్ఆర్టీసీ శ్రీకారం

- బస్సులపై జీఐ వారసత్వ ప్రదర్శన
- జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులు
- జెండా ఊపి ప్రారంభించిన గవర్నర్, మంత్రి పొన్నం

హైదరాబాద్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): దేశంలోనే తొలిసారిగా 'జీఐ ఆన్ వీల్స్' కార్యక్రమాన్ని శుక్రవారం హైదరాబాద్‌లోని మహాత్మా గాంధీ బస్ స్టేషన్ వద్ద తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , టీజీఎస్ఆర్టీసీ వైస్ ఛైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ నాగిరెడ్డి , హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి పాల్గొన్నారు.సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, జీఐ గుర్తింపు పొందిన కళారూపాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వాటిని ప్రాచుర్యంలోకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. తెలంగాణ యువ రాష్ట్రంగా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేసుకోవడం అవసరమని తెలిపారు. సంస్కృతి సమాజానికి ఆత్మస్వరూపమని, సాంస్కృతిక అవగాహన లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. ఈ తరహా కార్యక్రమాలు

మిగతా 2లో..

## తమిళనాట ఒకే విడతలో ఎన్నికలు

పరిశీలనలో ఉందన్న ఎన్నికల సంఘం ఛైర్మన్

చెన్నై,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి) : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నిర్వహించాలని పలు పార్టీలు సూచించినట్లు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. వారి విజ్ఞప్తులను వివిధ కోణాల నుంచి పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పుడే దీనిపై ఒక స్పష్టత ఇస్తామని అన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై జ్ఞానేశ్ కుమార్ శుక్రవారంనాడు సమీక్ష

మిగతా 12లో..

## సౌత్ గ్రూప్ అంటూ పేర్కొనడాన్ని తప్పపట్టిన కోర్టు

ప్రాంతాల వారీగా నేరాన్ని నిర్ధారించలేమని వ్యాఖ్య

న్యూఢిల్లీ,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): ఢిల్లీ లిక్కర్ కేసులో 'సౌత్ గ్రూప్' పేరుపై సీబీఐ కోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. లిక్కర్ కేసులో కొంతమంది నిందితులను వారి ప్రాంతాన్ని ఆధారంగా చేసుకుని 'సౌత్ గ్రూప్' అని పిలవడం సరైన పద్ధతి కాదని

మిగతా 12లో..

## రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ

# బిఆర్ఎస్ వెనకే

పాలమూరులో గెలిచిన కౌన్సిలర్లకు సన్మానం

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందనన కేటీఆర్



హైదరాబాద్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ నడిగడ్డలో మాత్రం ప్రజల విశ్వాసం ఇప్పటికీ బీఆర్ఎస్ పైనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నడిగడ్డ స్ఫూర్తి రాష్ట్రం మొత్తం వ్యాపించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లకు తెలంగాణ భవన్‌లో సన్మానించారు. సర్పంచ్ ఎన్నికల నుంచి మున్సిపల్ ఎన్నికల వరకు మెజారిటీ స్థానాలు గెలుచుకోవడం పార్టీ బలాన్ని నిరూపిస్తోందన్నారు. ఆలంపూర్, ఐజ, గద్వాల, వడ్డేపల్లి ప్రాంతాల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు అందించిన మద్దతు విశేషమని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అరాచక పాలన నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. నాగర్‌కర్నూల్‌లో రెండు నెలల పాప మరణ ఘటన, కోదాడలో దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ వంటి ఘటనలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతలు ప్రజలను రోడ్డున పడేసిన దారుణ చర్యలని ఆక్షేపించారు. కేసీఆర్ నాయకత్వంలో గతంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెడ్లలా ముందుకు సాగాయని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, అరాచకం జోడెడ్లుగా మారాయని విమర్శించారు. చెక్ డ్యామ్‌లు పేల్చడం,

మిగతా 12లో..

## చిలుకూరు పూర్వ ప్రధానార్చకుడు సౌందర్ రాజన్ కన్నుమూత

- మృతికి పలువురు ప్రముఖులు సంతాపం
- సౌందర్ రాజన్ మృతికి సిఎం రేవంత్ సంతాపం
- సంతాపం ప్రకటించిన మాజీ సిఎం జగన్

హైదరాబాద్, ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): చిలుకూరు బాలాజీ ఆలయ పూర్వ ప్రధాన అర్చకుడు సౌందర్ రాజన్ (90) కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సమస్యల కారణంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. శుక్రవారం చిలుకూరులోని నివాసంలో కన్నుమూశారు.

మిగతా 12లో..



# సంపాదకీయం

## చీప్.. లిక్కర్ కేసు !

లిక్కర్ కేసు ఉత్తిదే అని తేలిపోయింది. అభియోగాలు కాదు..ఆధారాలు చూపండి అని కోర్టు వేసిన ప్రశ్నలకు సిబిఐ బిక్కచచ్చిందనే చెప్పాలి. అభియోగాలు సరే..ఆధారాలు ఉన్నాయా అని నిలదీసింది. ఆధారాలు లేకుండా ఎలా కేసు నమోదు చేశారని ప్రశ్నించింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ లిక్కర్ కేసును కొట్టివేసింది. ఈ వ్యవహారంతో ఢిల్లీ మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా 23మంది నిర్దోషులగా కోర్టు తేల్చింది. ఇంతవరకు బాగానే ఉన్నా..సిబిఐ ఎందుకింత నిర్లక్ష్యంగా, నిస్తేజంగా తయారయ్యిందన్న అనుమానం కలుగుతోంది. సిబిఐ లాంటి సంస్థ లిక్కర్ పాలసీ కేసులో పక్కా ఆధారాలు లేకుండా ఎందుకింత డ్రామా నడిపిందన్నదే అనుమానం. ఇక్కడే ఆధారాలు లేవని కోర్టు తేల్చింది. అయినా హైకోర్టులో సవాల్ చేస్తామని చెబుతోంది. అక్కడా ఇలాగే ఎదురుదెబ్బలు తప్పవంటే...ఆధారాలు రెడీ చేసుకోవాలి. అలాంటి ఆధారాలు ఉన్నాయా అన్నది సిబిఐకే తెలియాలి. నిజానికి ఈ కేసులో ఆధారాలు ఉండివుంటే సిబిఐ బలంగా పోరాడి ఉండేది. కానీ ఆధారాలు లేకుండా కేసులు పెట్టడం వల్ల కేజ్రీవాల్ రాజకీయ జీవితం దెబ్బతింది. కవిత రాజకీయ జీవితం దెబ్బతింది. అంటే ఇదంతా ఓ పద్దతి ప్రకారం, ఓ ప్లాన్ ప్రకారం జరిగిందా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఆయేషా మీరా కేసు, వైఎస్ వివేకానంద కేసు, ఇప్పుడు లిక్కర్ పాలసీ కేసు కూడా తుస్సుమంది. ఏ విషయంలోనూ సిబిఐ విజయం సాధించలేదు. అయితే రాజకీయంగా మోడీ, అమిత్ షాలు విజయం సాధించారు. ఈ కేసులతో వారు రాజకీయంగా లబ్ది పొందారనే చెప్పాలి. ఇకపోతే ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీ సిఎంను ఆరు నెలలపాటు జైలులో పెట్టారు. మనీష్ సిసోడియాను రెండేళ్లకు పైగానే జైల్లో పెట్టారు. కవితను కూడా ఓ ఆరు నెలలు జైల్లో పెట్టారు. ఇప్పుడు వారి జీవితాల్లో ఓ మచ్చ పడింది. వారు నిర్దోషుల ని కోర్టు తెలిపింది. అయితే ఈ జైలు జీవితం అనుభవించడానికి కారణమైన సిబిఐ ఏం సమాధానం చెబుతుందన్నదే ప్రశ్న. పలుకుబడి ఉన్నవారే ఇంతటి నరకానికి గురయితే ఇక, సామాన్యుల గతేం కాను. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను లిక్కర్ వ్యవహారంలో ఈడీ అధికారులు అరెస్టు వెనక.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తలపెట్టిన రాజకీయ యాగం ఉందని ఆనాడు నమ్మని వారికి ఇప్పుడు నిజమని తోస్తున్నది. ఈ ప్రశ్నకు అప్పుడే సమాధానం లభించినా ఎవ్వరూ నమ్మలేదు. లిక్కర్ పాలసీ కేసు నిజమే కాబోలని అంతా అనుకున్నారు. ఎందుకంటే కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కాషాయ ఏలుబడి లోకి రావాలన్న మోదీ సంకల్పంలో భాగంగానే కేసులని అర్థం అవుతోంది. యూపీఏ హయాంలో అన్నా హజారేతో కలసి అవినీతి వ్యతిరేక ఉద్యమం నడిపిన కేజ్రీవాల్... ఇప్పుడు అవే అవినీతి ఆరోపణలపై అరెస్టవడం మోదీ మహిమ కాక మరోటి కాదని ఇప్పుడు తేలిపోయింది. అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరక ముందు ఇండియన్ రెవెన్యూ సర్వీస్ అధికారిగా పనిచేసిన కేజ్రీవాల్‌పై సర్వీస్‌లో ఉన్నప్పుడు అవినీతి ఆరోపణలు లేవు. ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత కూడా ఆయనపై అవినీతి ఆరోపణలు లేవు. ఆమ్ ఆద్మీ పార్టీని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలనుకున్న తర్వాతే ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. తనకు పోటీగా వస్తున్నాడని మోడీ భావించినందు వల్లనే పక్కాగా ఈ కేసు పథక రచన సాగిందని, తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ ఇచ్చిన తీర్పుతో స్పష్టం అయ్యింది. ఈలోగా కేజ్రీవాల్‌కు జరగాల్సిన డ్యామేజీ జరిగి పోయింది. మద్యం కేసులో స్వీకరించిన ముడుపుల మొత్తాన్ని పంజాబ్, గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారని ఈడీ ఆరోపించడంతో పాటు, పెట్టిన కేసులతో ఆయన పరువు గంగలో కలిసింది. ఎంతగా అంటే ఆప్ పార్టీ అతః పాతాళానికి తొక్కివేయబడింది. మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కుమార్తె కవితను కూడా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు లిక్కర్ కేసులో అరెస్టు చేసి ఢిల్లీ జైల్లో పడేశారు. ఆరు నెలలు ఆమె జైలులో మగ్గాల్లి వచ్చింది. కవిత అరెస్టు న్యాయమా? అన్యాయమా? అన్న చర్చ జరిగింది. ఈ దుస్థితికి ఆమె స్వయంకృతాపరాధమే కారణం అన్న ప్రచారం జరిగింది. పదేళ్లపాటు తండ్రి కేసీఆర్ ఏకఛత్రాధిపత్యంగా పాలించిన తెలంగాణ రాష్ట్రంలో సంపాదించుకున్నది చాలక లిక్కర్ కేసులో తలదూర్చారని అంతా న ఇందించారు. సంపాదించింది చాలదు అన్నట్టుగా ఆమె ఏకంగా దేశ రాజధాని ఢిల్లీలో లిక్కర్ వ్యాపారంలోకి కూడా చొరబడ్డారని దుమ్మెత్తి పోశారు. ఈడీ అధికారులు ఉద్దేశపూర్వకంగానే కవితకు న్యాయస్థానాలలో ఉపశమనం లభించకుండా అరెస్టు చేశారని కేటీఆర్ ఆరోపించారు. జార్ఖండ్ రాష్ట్రం కోసం పోరాడిన దివంగత శిబూ సోరెన్ జైలుకు కూడా వెళ్లారు. ముఖ్యమంత్రిగా ఉన్న ఆయన కుమారుడు హేమంత్ సోరెన్‌ను కూడా జైల్లో పెట్టారు.

ఇదంతా కూడా మోడీ రాజకీయ చతురతలో భాగమా అన్న అనుమానాలు ఉన్నాయి. జైలుకు వెళ్లిన వారు ఔననే అంటున్నారు. రాజకీయంగా బిజెపిని విస్తరించే క్రమంలో తమకు అడ్డుగా ఉన్న పార్టీలను అడుసు లోకి తొక్కే ప్రయత్నంలో భాగంగానే కేసులతో జైల్లో కుక్కారన్నది ప్రధాన ఆరోపణ. ఈ ఆరోపణలు ఎలా ఉన్నా కోర్టు తీర్పుతో ఇప్పుడది నిజమని స్పష్టం అవుతోంది. అదను చూసి దెబ్బ కొట్టాలని అంటారు. కేజ్రీవాల్, కవితలను అరెస్టు చేయడం, కేసు వీగి పోవడం వంటి పరిణామాలు ఇప్పుడు బీజేపీకి కీడు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. వీరంతా మరోమారు మోడీ లక్ష్యంగా గళం విప్పే అవకాశం ఉంది. ప్రధాని మోదీని ఎదిరించడం అసాధ్యమని గుర్తించిన నాయకులు తమ సొంత రాష్ట్రాలకే పరిమితమై సామంత రాజులుగా మారిపోయి అధికారంలో కొనసాగగలుగుతున్నారు. అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీకే పరిమితమై ఉన్నట్టయితే గోవా, పంజాబ్ ఎన్నికల్లో తలదూర్చేవారు కాదు. ఢిల్లీని ఏలుకోమని ప్రజలు ఆశీర్వదిస్తే దేశాన్ని ఏలుతానని బయలుదేరి ఇప్పుడు జైలుకు వెళ్లాల్సిన పరిస్థితి కొనితెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పోటీ చేయడం వల్ల అనేక రాష్ట్రాలలో ప్రతిపక్ష ఓట్లు చీలి బీజేపీ లాభపడింది. ప్రతిపక్షాల అనైక్యత, రాజకీయ దురాశ వల్ల రాజకీయంగా పెనుభూతంగా మారిన ప్రధాని మోదీని ఇప్పుడు అందరూ ఏకమైనా కదిలించలేని పరిస్థితి. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నిన్నటి వరకు ఎగిరెగిరి పడ్డారు. ప్రధానమంత్రి అయిపోదామని కలలుగన్నారు. స్వరాష్ట్రంలో ఎదురు ఉండకూడదని వామపక్ష కూటమిని దెబ్బతీశారు. అధికారంలో కొనసాగాలంటే నరేంద్ర మోదీ రాజకీయ చదరంగంలో ఆరితేరాలి.

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చింది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు తాజాగా బకాయిలు విడుదలయ్యాయి. మరోవైపు గ్రామ పంచాయతీలకు సైతం రూ.389 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ఆర్థిక బకాయిల విషయంలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం నాడు ఆయన ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు రూ.745 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేశారు. గతంలో ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత పెండింగ్ బిల్లులను విడతల వారీగా క్లియర్ చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకుంది.

# కేసులు సరైనవే..

మొదటిపేజీ తరువాయి..

జ

యువతలో సంప్రదాయ కళలపై ఆసక్తిని పెంచుతాయని, కళాకారులకు గౌరవాన్ని కల్పిస్తాయని పేర్కొన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం గవర్నర్ గారి దూరదృష్టి ఫలితమని తెలిపారు. జీఐ ఉత్పత్తుల ప్రాచుర్యం, మార్కెటింగ్ మరియు విస్తరణకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ చర్యల ద్వారా గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని చెప్పారు. టీజీఎస్ఆర్టీసీ ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో అమలు చేయడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోచంపల్లి ఇక్కత్ వరంగల్ , వరంగల్ తివాచీలు (కార్పెట్లు), కరీంనగర్ సిల్వర్ ఫిలిగ్రీ, నారాయణపేట్ చీరలు, చెరియల్ స్క్రోల్ పెయింటింగ్స్, నిర్మల్ పెయింటింగ్స్ వంటి తెలంగాణకు చెందిన ఆరు ప్రముఖ జీఐ హస్తకళలను బస్సులపై ప్రత్యేకంగా ప్రతిష్ఠించారు. ఈ కళారూపాలు తెలంగాణ కళాకారుల నైపుణ్యానికి ప్రతీకలుగా నిలుస్తూ, ప్రజా రవాణా ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం పొందనున్నాయి. ప్రజా రవాణా వ్యవస్థను సృజనాత్మక వేదికగా మలచి, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు చేరవేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా చేపట్టటం జరిగిందని మంత్రి స్పష్టం చేశారు. మేనేజింగ్ డైరెక్టర్ నాగి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమం గవర్నర్ గారి ఆలోచనల ఫలితమని తెలిపారు. బస్సులపై జీఐ కళారూపాలను ప్రదర్శించడం ద్వారా సంస్కృతిని ప్రజలకు చేరువ చేయడంతో పాటు కళాకారులకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యమని చెప్పారు. బస్సులపై ప్రదర్శించిన డిజైన్లను జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు బహుమతులు మెమొంటోలు అందజేశారు. జీఐ గుర్తింపుల సాధనలో సేవలందించిన సుభజిత్ సహా ప్రత్యేకంగా సన్మానించారు. ఆరు జీఐ కళారూపాలకు చెందిన కళాకారులను కూడా ఘనంగా సత్కరించారు. తదనంతరం గవర్నర్ , మంత్రి , జిల్లా కలెక్టర్ టీజీఎస్ఆర్టీసీ అధికారులు కలిసి జీఐ హస్తకళలతో అలంకరించిన ప్రత్యేక బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ÷భౌగోళిక సూచిక (జీఐ) అనేది ఒక ప్రాంతానికి ప్రత్యేకమైన ఉత్పత్తి లక్షణాలు, నైపుణ్యం, సంప్రదాయాన్ని ప్రతిబింబించే సమిష్టి మేధో సంపత్తి హక్కు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి 18 జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులు ఉన్నాయి. జీఐ గుర్తింపు ద్వారా సంప్రదాయ కళలు, వారసత్వాన్ని సంరక్షించడం, నకిలీలను నివారించడం, కళాకారులకు గుర్తింపు కల్పించడం, వారి జీవనోపాధిని స్థిరంగా నిలుపుటకు దోహదపడుతుంది. కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజశేఖర్ , శ్రీ ఖుస్రో షా ఖాన్, రీజినల్ మేనేజర్లు శ్రీలత , సుధ పరిమళ , జేఎన్ఏఎఫ్ఏయూ ప్రతినిధులు, కళాకారులు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దేశ ఆర్థిక వ్యవస్థలో మార్పు

మొదటిపేజీ తరువాయి..

2022-23ని బేసిక్ ఇయర్‌గా తీసుకున్నట్లు తెలిపింది. గతంలో ఇది 2011-12గా ఉండేది. ÷కొత్త సిరీస్ ప్రకారం ప్రస్తుత సంవత్సరంలో స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) 7.6శాతంగా అంచనా వేసినట్లు గణాంకాల మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ తెలిపింది. గతేడాది జనవరిలో అంచనా విడుదలైన అంచనాల ప్రకారం.. ఇది 7.4శాతంగా ఉంది. 2025-26 జులై-సెప్టెంబర్ కాలానికి వృద్ధి రేటును 8.2శాతం నుండి 8.4శాతానికి పెంచారు. అయితే మొదటి త్రైమాసికంలో వృద్ధి రేటును 7.8శాతం నుండి 7.6శాతానికి తగ్గించారు.




## కన్నీరు పెట్టుకున్న కేజ్రీవాల్

మొదటిపేజీ తరువాయి..

'ఆప్‌కు చెందిన ఐదుగురు నేతలను జైల్లో పెట్టారు. నా జీవితంలో ఎన్నడూ తప్పు చేయలేదు. కేవలం విపక్షాలపైనే ప్రధాని మోదీ దృష్టి పెట్టారు. ప్రజా సమస్యలను మోదీ పట్టించుకోరు. నాపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారు. ఆమ్‌ఆద్మీ పార్టీని నాశనం చేసేందుకు ప్రయత్నించారు. నేను అసలుసిసలైన నిజాయితీపరుడిని. నేను కేవలం ప్రజల కోసమే పనిచేశాను. నిజం ఎప్పటికైనా గెలుస్తుంది' అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. సిసోడియాపై ప్రాథమికంగా కేసు కూడా నిలబడలేదని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా లను కోర్టు డిశ్చార్జ్ చేసింది. కేజ్రీవాల్‌ను సరైన ఆధారాలు లేకుండా ఇరికించారని జడ్జి వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. కవితతో పాటు ఈ కేసులో ఉన్న 23 మంది నిందితులు తప్పు చేశారన్న సాక్ష్యా దారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యానించింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. కేసులో నిర్దోషిగా విడుదలైన తర్వాత అరవింద్ కేజ్రీవాల్ భావోద్వేగానికి గురయ్యారు. మీడియా ముందు కన్నీరు పెట్టుకున్నారు. తీర్పు తర్వాత, తనపై ఉన్న కేసు పూర్తిగా కల్పితమని మరోసారి పునరుద్ఘాటించారు. ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేయడానికి స్వతంత్ర భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. ఆమ్ ఆద్మీ పార్టీలోని ఐదుగురు ప్రముఖ నాయకులను జైలులో పెట్టారని గుర్తు చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అరెస్టు చేసి జైలుకు పంపారని, ఇది భారత చరిత్రలో ఇంతకు ముందెన్నడూ జరగలేదని అన్నారు. తాను ఆరు నెలలు జైలులో ఉన్నానని, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా దాదాపు రెండు సంవత్సరాలు జైలులో గడిపారని తెలిపారు. ఈ లిక్కర్ వ్యవహారం కల్పితమని, తన ప్రతిష్టను దిగజార్చడమే లక్ష్యంగా దుష్ప్రచారం చేస్తున్నారని కేజ్రీవాల్ అన్నారు. టీవీ ఛానెళ్లలో తనను పదే పదే అవినీతిపరుడిగా చిత్రీకరించారని కన్నీరుమున్నీరుగా విలపించారు.

**Lost of Passport**

I, **Paladugu Himesh Chowdary** S/o. P.V. Krishna Prarmatma Rao, R/o. 10-148/17/A, Sai Nagar, Balanagar, Hyderabad - 500 042.This notice is hereby given to caution the general public that the above said has lost his original passport bearing **no. Z8006326,** issued at Hyderabad on 17-09-2024, while travelling from house to SBI Bank - HAL, Balanagar. A complaint pertaining to lost documents have been registered at Cyberabad Commissionerate Office. The general public are hereby cautioned not to deal with the said lost documents in any manner. If anyone found may handover the documents to the undermentioned.

From:
**Paladugu Himesh Chowdary**
Mob: 8466981725

# నిరాధారపూరితం

మొదటిపేజీ తరువాయి..

ఈ విషయంలో సీబీఐ అధికారుల పైనే దర్యాప్తు జరగాలని కోర్టు పేర్కొంది. కవిత ఆడిటర్ బుచ్చిబాబు సహా అభియోగాలు మోపిన 23 మందికి ఈ కేసు నుంచి విముక్తి కల్పిస్తున్నట్లు తెలిపింది. వారిపై ఉన్న అభియోగాలను నిరూపించడంలో సీబీఐ విఫలమైందని వ్యాఖ్యానించింది. ఎటువంటి ఆధారాలు లేకుండా కేవలం ఊహాగానాల ఆధారంగా ఈ కేసులో కుట్ర జరిగిందని సీబీఐ అధికారులు ఆరోపించారని న్యాయస్థానం పేర్కొంది. కానీ దానిని నిరూపించడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎక్సైజ్ పాలసీపై ముగ్గురు న్యాయ నిపుణుల అభిప్రాయాలు తమ కేసుకు మద్దతు ఇస్తున్నాయని గతంలో సీబీఐ చేసిన ప్రకటనపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ కోర్టు తీర్పును సవాలుచేస్తూ సీబీఐ అధికారులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ ప్రభుత్వం 2021 నవంబర్ 17న మద్యం పాలసీని తీసుకొచ్చింది. 2022 సెప్టెంబరు చివరికి దానిని వెనక్కి తీసుకుంది. ఈ మధ్యలో మద్యం విధానంలో పలు అవకతవకలు జరిగాయని.. ఆప్ నేతలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ ఆరోపణలు వచ్చాయి. ఎక్సైజ్ పాలసీని సవరించేటప్పుడు వీరు అక్రమాలకు పాల్పడ్డారని సీబీఐ, ఈడీలు ఆరోపించాయి. లైసెన్స్‌దారులకు అవసరమైన సాయం చేసి, ప్రతిఫలంగా కొంత మొత్తాన్ని పొందినట్లు దర్యాప్తు సంస్థలు చెప్పాయి. ఈ కుంభకోణంలో భాగంగా ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి సిసోదియా, ఇతర ఆప్ నేతలు, మాజీ తెలంగాణ ఎంపీ కవితలను అధికారులు అరెస్టు చేశారు. అనంతరం వారు బెయిల్‌పై విడుదలయ్యారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. సీబీఐ కోర్టు ఈ కేసునుంచి కేజ్రీవాల్‌ను డిశ్చార్జ్ చేసింది. శుక్రవారం ఢిల్లీ మద్యం పాలసీ కేసుపై ది రౌస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. సీబీఐ వేసిన చార్జ్‌షీట్‌లో మెరిట్ లేదని కోర్టు పేర్కొంది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు కూడా క్లీన్‌చిట్ ఇచ్చింది. కవితతో పాటు 23 మంది నిందితులు తప్పు చేసినట్టు సాక్ష్యాధారాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. అందరికీ క్లీన్ చిట్ ఇచ్చింది. అయితే, రౌస్ అవెన్యూ కోర్టు తీర్పును సీబీఐ సవాల్ చేయనుంది.

## న్యాయవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం నిలబడింది

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ప్రజలకు మొదట్నుంచి చెబుతున్నాను. అలాగే వచ్చాను. ఇది కేవలం రాజకీయ కక్షతో పెట్టిన కేసు అని ఎన్నోసార్లు చెప్పాను. అదే నిజమైంది. దీంతో నేను, నా కుటుంబం కొన్ని నెలలపాటు క్షోభ అనుభవించాం. విపక్షాలను వేధించేందుకు దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారు. కోర్టు తీర్పు రాకుండానే నాపై కొందరు అనుచితంగా మాట్లాడారు. కష్ట సమయంలో అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. మరింత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేస్తాను అని కవిత అన్నారు. కోర్టు తీర్పు వెలువడిన అనంతరం 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో ఆమె పోస్ట్ చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు కీలక తీర్పు వెల్లడించింది. లిక్కర్ పాలసీ అవినీతి కేసులో సరైన ఆధారాలు లేవని వ్యాఖ్యలు చేసింది. సీబీఐ సరైన మెటీరియల్ లేకుండా కేసులో ఇరికించిందని కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. భారీ ఛార్జ్‌షీట్‌లో అనేక లోపాలు ఉన్నాయని, వాటికి సాక్షులు లేదా స్టేట్‌మెంట్ల మద్దతు లేదని స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు భారీ ఊరట లభించింది. కవితకు క్లీన్ చీట్ ఇచ్చింది రౌస్ అవెన్యూ కోర్టు కవితపై సీబీఐ నమోదు చేసిన అభియోగాలన్నిటిని కొట్టివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు సీబీఐ ప్రత్యేక కోర్టు జడ్జి జితేందర్ సింగ్. అరవింద్ కేజ్రీవాల్, సిసోడియాతో పాటు కవితకు క్లీన్ చిట్ ఇచ్చింది. లిక్కర్ కేసులో ఐదు నెలల పాటు కవిత జైల్లో ఉన్నారు. లిక్కర్ కేసులో కోర్టు తీర్పుపై కవిత స్పందించారు. కవిత మాట్లాడుతూ.. నిజం గెలిచింది.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చా.. నా తల్లిదండ్రులు, అత్తామామలు మాకు అండగా నిలిచారు.. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీని టా÷-గ్గ÷ట్ చేయడానికే ఈ కేసు పెట్టారు.. నన్ను మూడేళ్ల పాటు నానా మాటలు అన్నారు.. సోషల్ మీడియాలో ట్రోల్స్ చేశారు.. రాజకీయ కుట్రతోనే ఈ కేసు పెట్టారని నిరూపితమైంది.. నాకు అండగా నిలిచిన వారిని మరిచిపోను అంటూ కవిత భావోద్వేగానికి గురైంది. ఢిల్లీ మద్యం కేసు కారణంగానే బిఆర్ఎస్ ఓటమి చెందిందని కెటిఆర్ చేసిన వ్యాఖ్యలపై జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. స్వయంకృతంతో ఓడిపోయిన వారు ఇప్పుడు ఈ కేసే కారణమని చెప్పుకోవడం సిగ్గు చేటన్నారు. మద్యం కేసులో తన తప్పు తేలకుండానే వ్యక్తిత్వ హననం చేశారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వెల్లడైన తర్వాత ఎక్స్‌లో తన అన్న కేటీఆర్ పెట్టిన పోస్టు చూశానని, నాపై పెట్టిన కేసు వల్లే బీఆర్ఎస్ ఓడిందనట్లుగా ఆయన పోస్టు చేశారని అన్నారు. బీఆర్ఎస్ నేతలను నేను సూటిగా ప్రశ్నిస్తున్నా. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమికి నేను కారణమా? ప్రజలకు ఇళ్లు ఇవ్వకపోవడం బీఆర్ఎస్ ఓటమికి కారణం. ఉద్యోగాలు ఇవ్వకపోవడం కారణం. అభ్యర్థులను మార్చకుండా దోపిడీదారులకే మళ్లీ టికెట్లు ఇవ్వడం కారణం. అన్నిటికంటే ముఖ్యంగా మీ అహంకార ధోరణె పార్టీ ఓటమికి కారణం అంటూ ఏకి పారేశారు. ఇవాళ కోర్టు తీర్పును మీకు అనుకూలంగా మార్చుకొని మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ఓటమిని నా మెడలో వేయాలని చూడటం కరెక్ట్ కాదు. కేటీఆర్.. ఇప్పటికైనా మీరు ప్రజల తీర్పును గౌరవించాలని అన్నారు. నేను కడిగిన ముత్యంలా వస్తానని అన్నారు. అలాగే తీర్పుతో రుజువు అయ్యిందన్నారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో కవితకు క్లీన్‌చిట్ ఇస్తూ వచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'మద్యం కుంభకోణం పేరుతో దిల్లీలో ఆప్ ప్రభుత్వాన్ని కూల్చారు. ఈ కుంభకోణం కారణంగానే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలైంది. ఇవాళ కవితకు అనుకూలంగా వచ్చిన తీర్పుతో న్యాయం జరిగింది. ఇదే విధంగా మా నాయకులపై పెట్టిన ప్రతి కేసు రాజకీయ కక్షలో భాగమే. నిజాలు బయటకు రానంత కాలం కాంగ్రెస్, భాజపా దుష్ప్రచారాలను చూస్తూనే ఉంటాం అని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ విభాగము
జిల్లా కలెక్టర్ గారి కార్యాలయము, ఆదిలాబాద్
(ఫారం -VI)
(ప్రాథమిక నోటిఫికేషన్)
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధకమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రాష్ట్ర రూల్ 19(1) అనుసరించి)

కలెక్టర్ ఫైల్ నెం.జి1/2218/2018 తేది: -02-2026
ఆర్.డి.ఓ. ఫైల్ నెం.బి/730/2018 తేది: -02-2026

ఈ దిగువ నిర్దిష్టపరిచిన ఆదిలాబాద్ జిల్లా బేల మండలములోని 1. సిర్సన్న 2. సింగాపూర్ గ్రామములోని మొత్తం విస్తీర్ణము ఎ.5.20 గుంటలు (ఎ.5.20 గుంటలు (పట్టా భూమి) (+) (ఎ.0.04 గుంటలు ప్రభుత్వ భూమి) భూమి ప్రజా ప్రయోజనార్థం నిమిత్తం అనగా ఇంటర్ స్టేట్ లోయర్ పెన్ గంగా ప్రాజెక్టు (డిఐ) డిస్ట్రిబ్యూటరీ కాలువ - డిఎల్-18, మెయిన్ కాలువల నిర్మాణము నిమిత్తం దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సెక్షన్ 6(2) క్రింద (చట్టం 30/2013)లో పేర్కొనిన ప్రకారం నీటి పారుదల శాఖ ప్రాజెక్టుకు సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక అవసరం లేనందున అనుబంధంలో పేర్కొనిన భూములకై నోటీసు జారీ చేయనైనది.

ఇట్టి ఇంటర్ స్టేట్ లోయర్ పెన్ గంగా ప్రాజెక్టు ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.ఎం.ఎస్.నెం. 58 ఐ అండ్ సిఎడి (ఎల్.ఎ.ఆర్ & ఆర్/ఎ2) ఇట్టి ప్రాజెక్టునకు ప్రభుత్వం ఉత్తర్వుల శాఖ తేది 25.07.2017 ననుసరించి భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 చాప్టర్ -II మరియు III పరిధి నుండి మినహాయింపు ఇవ్వబడినది.

కావున ఆదిలాబాద్ జిల్లా బేల మండలములోని 1. సిర్సన్న 2. సింగాపూర్ గ్రామములోని మొత్తం విస్తీర్ణము ఎ.5.16 గుంటలు భూమి యొక్క వివరములు ఈ క్రింది చూపిన వానిని భూసేకరణ పనులు ప్రారంభ నిమిత్తం ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేయనైనది.

షెడ్యూలు
గ్రామము: సిర్సన్న/సింగపూర్ మండలము: బేల జిల్లా:ఆదిలాబాద్

| క్ర. సం | సర్వే నెం. | బిట్ నెం. | సర్వే విస్తీర్ణం | పట్టా/ మెట్ట/ తరి | ఎంజాయిమెంట్ విస్తీర్ణం | పట్టేదార్ పేరు/ తండ్రి పేరు | కాస్తు దారు/ హక్కు దారు పేరు/ తండ్రి పేరు | చెట్లు/ బోర్ వెల్/ పైప్ లైన్/ ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | 1.సిర్సన్న - గ్రామము | | |
| 1 | 73/2 | 73/3 | 0.31 | పట్టా/ మెట్ట | 0.15 | గణపతివార్ అర్చన్ గీత భర్త లక్ష్మణ్ | స్వంతం | లేవు |
| 2 | | 73/1 | | | 0.16 | కె.పెద్ద ఆశారెడ్డి తండ్రి కిష్టు | స్వంతం | " |
| 3 | 74/2 | 74/3 | 0.20 | పట్టా/ మెట్ట | 0.10 | ఊరడే రూప భర్త ఉమేశ్ | స్వంతం | " |
| 4 | | 74/2 | | | 0.10 | యు. వినోద్ తండ్రి రఘు రాంరెడ్డి | స్వంతం | " |
| 5 | 76/2 | 76/ఇ | 0.26 | పట్టా/ మెట్ట | 0.13 | కె. రూపేశ్ తండ్రి వినాయక్‌రావు | స్వంతం | " |
| 6 | | 76/అ | | | 0.13 | కె. సతీష్ తండ్రి వినాయక్‌రావు | స్వంతం | " |
| 7 | 77/2 | 77/3 | 1.05 | పట్టా/ మెట్ట | 0.22 | వై. కిష్టారెడ్డి తండ్రి నాగో రావ్ | స్వంతం | " |
| 8 | | 77/1 | | | 0.23 | వై. సుందరి తండ్రి రాజ రామ్ | స్వంతం | " |
| 9 | 78/2 | 78/4 | 0.03 | పట్టా/ మెట్ట | 0.03 | వై. రాజు తండ్రి గౌరన్న | స్వంతం | " |
| 10 | 81/2 | 81/1అ | 0.32 0.04 | పట్టా/ మెట్ట | 0.12 | జి. శాలిక్ రావ్ తండ్రి గోవింద్ రావ్ | స్వంతం | " |
| 11 | 81/5/2 | 81/1 | 0.36 | పట్టా/ మెట్ట | 0.09 | బారోళ్ళ సుమంజలి భర్త విజయ్‌కుమార్ | స్వంతం | " |
| 12 | | 81/2 | | పట్టా/మెట్ట | 0.15 | కిషోర్ తండ్రి బాపురావ్ | స్వంతం | " |
| 13 | 86/2 | 86/5 | 0.02 | పట్టా/ మెట్ట | 0.02 | ఆనంద్ రావ్ తండ్రి బలిరామ్ | స్వంతం | " |
| 14 | 81/24/2 | 86/24/2 | 0.04 | ప్రభుత్వ | 0.04 | ప్రభుత్వ భూమి | ప్రభుత్వ భూమి | " |
| | మొత్తం | | 4.07 | | 4.07 | | | |
| | | | | | | 2.సింగాపూర్- గ్రామము | | |
| 1 | 28/1/2 | 28/ఎ | 1.13 | పట్టా మెట్ట | 0.24 | కుంట రాజశేఖర్‌రెడ్డి తండ్రి గోవింద్‌రెడ్డి | స్వంతం | లేవు |
| 2 | | 28/డి | | | 0.14 | సంజీవ్‌రెడ్డి తండ్రి వెంకట్‌రామ్ | స్వంతం | |
| 3 | | 28/బి/1 | | | 0.15 | యెల్టి కిష్టారెడ్డి తండ్రి భూమన్న | స్వంతం | లేవు |
| | మొత్తం | | 1.13 | | 1.13 | | | |
| సంపూర్ణ మొత్తం | | | 5.16 | | 5.16 | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) అనుసరించి సంబంధిత వ్యక్తులందరి తెలియజేయు నిమిత్తం జారీ చేయనైనది.

ఇంటర్ స్టేట్ లోయర్ పెన్ గంగా ప్రాజెక్టు నిర్మాణమునకు అధ్యాయము-II మరియు III సామాజిక ప్రభావము ఈ నిబంధనలు ప్రతిపాదనకు వర్తింపబడవు.

భూమి యొక్క ప్లాన్, ఏదైన పని దినము మరియు పని వేళలలో ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), రాజస్వ మండల అధికారి గారి కార్యాలయములో తనిఖీ చేసుకోవచ్చును. తదుపరి తెలంగాణా ప్రభుత్వం / కలెక్టర్ మరియు సంబంధిత ప్రభుత్వం ఎంత భూమిని స్వాధీనము చేసుకోవాలో నిర్ణయించుకొనే క్రమములో సెక్షన్ 12 ప్రకారం అధికారులు, ఉద్యోగులు వారి వద్ద పని చేసే కార్మికులకు పైన చూపిన భూములలో గల ఏదైన ప్రదేశంలోని ప్రవేశించి, సర్వే జరిపి భూకమతాన్ని కొలిచే అధికారం, భూమిని త్రవ్వటానికి లేదా భూస్వరూపం తెలుపు బోర్ వెయ్యటానికి మరియు అవసరమైన ఇతర చర్యలు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసిన తేదీ నుండి ఆ నోటిఫికేషన్‌లో ఉదహరింపబడిన భూములకు సంబంధించిన ఎవరూ ఎటువంటి లావాదేవీలు/తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సెక్షన్ (15) ప్రకారం, ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపిన భూములలో ఎలాంటి సంబంధమున్న వ్యక్తులైన భూసేకరణపై అభ్యంతరములున్నచో అట్టి వ్యక్తులు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినముల లోపు భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- రాజస్వ మండలాధికారి మరియు భూసేకరణ అధికారి, ఆదిలాబాద్
సం/- అదనపు కలెక్టర్ ఆదిలాబాద్
సం/- జిల్లా కలెక్టర్ ఆదిలాబాద్

DIPR RO.No.1234/LA/PP/Advt/Pub/2025-26

## ప్రీ-ప్రైమరీ పోస్టుల్లో డీపీఎస్ఈ అభ్యర్థులకు ప్రాధాన్యత కల్పించాలి




నేరడిగొండ ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో త్వరలో చేపట్టనున్న ప్రీ-ప్రైమరీ ఉపాధ్యాయ నియామకాల్లో డిప్లొమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్ (డిపిఎస్ఈ) పూర్తి చేసిన అభ్యర్థులకే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని నేరడిగొండ మండలానికి చెందిన అభ్యర్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ కార్యాలయంలో డైరెక్టర్ నవీన్ నికోలస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల బృందం తమ సమస్యలను వివరించుతూ, జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి-2020) ప్రకారం ప్రీ-ప్రైమరీ స్థాయి బోధనకు ప్రత్యేక శిక్షణ పొంద డీపీఎస్ఈ అభ్యర్థులనే అర్హులుగా గుర్తించాలని కోరిం. ప్రస్తుతం నేరడిగొండ మండలం సహా రాష్ట్రవ్యాప్తంగా డీపీఎస్ఈ పూర్తి చేసిన పలువురు యువత సరైన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఇటీవల విడుదలైన ప్రభుత్వ మెమో నంబర్ 3346లో డీపీఎస్ఈ అభ్యర్థుల ప్రస్తావన లేకపోవడాన్ని వారు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నిర్వహించనున్న డీఎస్సీ నియామకాల్లో తమకు ప్రత్యేక కోటా లేదా స్పష్టమైన ప్రాధాన్యత కల్పించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డీపీఎస్ఈ విద్యార్థుల సంఘం నాయకులు జాదవ్ శ్రీకాంత్, ఆకుల సురేష్, నవ్య, మేఘనతో పాటు నేరడిగొండ మండలానికి చెంన పలువురు అభ్యర్థులు పాల్గొన్నారు. వారి వినతిపై స్పందించిన డైరెక్టర్, ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## హైదరాబాద్‌లో బీసీల దీక్షకు మద్దతుగా....

- మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంఘం నాయకుడు గజెల్లి వెంకటయ్య నిరసన దీక్ష



మంచిర్యాల, 27, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి): హైదరాబాద్ లోని ఇంరా పార్కు వద్ద ధర్నా చౌక్‌లో మాజీ ఐఏఎస్ అధికారి, చైర్మన్ బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరమ్ టీ చిరంజీవులు నాయకత్వంలో వచ్చే నెలలో తెలంగాణ రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రంలోని వెనుక బడిన తరగతులకు, అణగారిన వర్గాలకు, బీసీ కులాల సంక్షేమానికి 50 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ తో నేడు హైదరాబాద్ లోని ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతుగా మంచిర్యాల జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేక, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, జిల్లా బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ గాంధీ పార్కు లో హైదరాబాద్ లో బీసీ ల నిరాహార దీక్షకు మద్దతుగా శుక్రవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, బడ్జెట్ లో బీసీ లకు అన్యాయాన్ని - ఇక సహించమని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం 1200 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ ల బదానాల పునాదుల పై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రం లో రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు గడుస్తున్నా రాష్ట్ర జనాభాలో 61 శాతం ఉన్న బీసీ లకు మాత్రం ప్రతి ప్రభుత్వం అరకొర నిధులు కేటాయించి, ఆ కేటాయించిన నిధులను కూడా పూర్తిగా విడుదల చేయకుండా, బీసీలను తీవ్ర నిర్లక్ష్యానికి, అన్యాయానికి గురి చేస్తునే ఉన్నార న్నారు. ప్రజా స్వామ్యం లో సంఖ్య బలం ప్రాతిపదికగా న్యాయం జరగా, కానీ బీసీ లకు కేటాయింపులు జనాభా నిష్పత్తికి విరుద్ధంగా అతి తక్కువ ఉన్నాయని, అంతే కాకుండా, ఆ కేటాయింపులను కూడా ఖర్చు చేయకుండా నిలిపి వేయడం ద్వారా బీసీ లపై ద్వంద్వ అన్యాయం జరుగుతుందన్నారు. 2014 నుంచి 2025-26 వరకు సుమారు 23.74 లక్షల కోట్ల బడ్జెట్‌కు ఆమోదం లభించగా, అందులో 20.87 లక్షల కోట్లను ఖర్చు చేశారని, ఇదే కాక బడ్జెట్ కు బయట కార్పొరేషన్‌ల ద్వారా అప్పులు తీసుకొని ఇంకో 7 లక్షల కోట్ల వరకు ఖర్చు చేశా రని, అంటే మొత్తం కలిపి సుమారు 28 లక్షల కోట్ల ప్రజా ధనాన్ని ఖర్చు చేసిన ప్రభుత్వాలు . అదే విధంగా ఇదే కాలంలో బీసీ లకు బడ్జెట్ లో కేటాయించిన మొత్తం కేవలం 65.54 కోట్లే, దానిలో నిజంగా ఖర్చు చేసింది మాత్రం 31.713 కోట్లు మాత్రమే అన్నారు. ఇందులో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల కొరకు , స్కాలర్షిప్ల కొరకు ఖర్చు చేసిన సుమారు 2500 కోట్లు, బతుకమ్మ చీరల ఖర్చు 2500 కోట్లు తీసివేస్తే బీసీ ల పై చేసిన సుమారు 26 వేల కోట్లు మాత్రమే ఇది ఒక శాతం కంటే కూడా తక్కువే అన్నారు. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు బీసీ లకు మహాత్మా జ్యోతి భ పూలే సాప్లాన్ చట్టము అమలు చేయాలని, కామారెడ్డి డిక్లరేషన్ లోని 21 హామీలను పూర్తిగా అమలు చేయాలని ఈ బడ్జెట్ లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి బీసీ లకు 50 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలని, ఈ ఆర్థిక సంవత్సరం 2025-26 కేటాయింపులు రూ 11405 కోట్లు 31 మార్చి లోపు రిలీజ్ చేసి ప్రభుత్వం ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జై బీసీ జై జై బీసీ, బీసీల ఐక్యత వర్ధిలాలి అని మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తి తో రాజ్యాధికారం కోసం పోరాడుదాం అని నినాదాలు చేశారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ




పెంచికల్పేట్ మండలం, ఫిభ్రవరి. 27:ప్రజాజ్యో : పెంచికల్ పేట్ మండలంలోని దరోగపల్లి గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కారోబార్ మరియు కామాటి లకు గౌరవ వేతనం చెల్లించిన దరోగపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొట్టుపెల్లి కృష్ణవేణి-హరీష్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో వీరి పాత్రను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రజలు మరియు నాయకులు పాల్గొన్నారు.

## బీరప్ప నూతన విగ్రహాల ప్రతిష్టాపనపాల్గొన్న ఎమ్మెల్యే రామారావు పటేల్





బాసర, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) : బాసర మండల కేంద్రంలోని కురుమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ బీరప్ప సహిత అక్క,మహంకాళి కామరాతి దేవి,బోయిడి భోగన్న బయన్నల విగ్రహ ప్రతిష్టాపన శిఖర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో శుక్రవారం ఘనంగా జరిగాయి గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం భక్తులకు సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు నూతనంగా ప్రతిష్టించిన బీరప్ప దేవాలయాన్ని ముధోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామారావు పటేల్ మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు వీరికి కురుమ సంఘం మరియు గ్రామ అభివృద్ధికమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. కురుమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డికి మరియు బాసర వీడిసి అధ్యక్షుడు,సభ్యులకు రాజకీయ నాయకుల కు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కౌన్సిలర్లు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలి




- చెన్నూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం
- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

మంచిర్యాల, 27, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) : మంచిర్యాల జిల్లా లోని చెన్నూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. చెన్నూరు మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని, చైర్‌పర్సన్‌తో పాటు పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి నాయకులను గెలిపించిన చెన్నూరు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కౌన్సిలర్లు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించేలా పని చేయాలని సూచించారు. చెన్నూరు మున్సిపాలిటీలో సుమారు 50 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. అనేక వార్డుల్లో బోర్‌వెల్స్, సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమృత్ 2.0 పథకం ద్వారా ఇంటింటికి తాగునీరు అందజేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పేరిట నిధులను దుర్వినియోగం చేసిందని విమర్శించిన మంత్రి, చెన్నూరు పట్టణ ప్రజలకు గోదావరి నుంచి శుద్ధజలాల పథకం అమలు చేస్తామని తెలిపారు. పట్టణంలో త్వరలోనే రోడ్డు విస్తరణ పనులు కూడా చేపడతామని ప్రకటించారు. పట్టణంలోని కుల సంఘాల భవనాల నిర్మాణానికి ఇప్పటికే నిధులు కేటాయించినట్లు తెలిపారు. మరో ఆరు నెలల్లో గోదావరి ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. మారెమ్మవాడ రహదారి సమస్యను ఇప్పటికే పరిష్కరించామని గుర్తుచేశారు. మున్సిపాలిటీలో 100 కొత్త ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన సమస్యలపై కేబినెట్‌లో చర్చలు జరిపినట్లు చెప్పారు. దేవులవాడ, బబ్బేరు, చెలుక గ్రామాల రైతులకు సుమారు 18 కోట్ల పరిహారం మంజూరు చేసి పంపిణీ చేసినట్లు వివరించారు. అలాగే, మే నెలలో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. 1.20 కోట్లతో శ్మశానవాటిక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. చెన్నూరులోని ప్రతి వార్డులో సమన్వయంతో పని చేసి, మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కూలీల జీవితానికి ఖరీదు ఎంత?




మంచిర్యాలరూరల్ ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) : మంచిర్యాల నగరం నిర్మాణ రంగంలో రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న తరుణంలో కూలీల పరిస్థితి దయనీయంగా మారింది అనేది ముమ్మాటికీ నిజం. ప్రస్తుత పరిస్థితుల్లో లేబర్ కార్డు లేకుండా నిర్మాణ రంగంలో కూలీల ప్రాణాలతో ఆటలాడుతున్న వ్యవస్థ ఇది. నగరాల అభివృద్ధి,ఎత్తైన భవనాలు,ఆధునిక ఆసుపత్రులు, షాపింగ్ మాల్స్ ఇవన్నీ నిర్మాణ రంగం కష్టజీవుల చెమటతోనే రూపుదిద్దుకుంటు న్నాయి. కానీ ఈనిర్మాణ రంగానికి ప్రాణం పోసే కూలీల పరిస్థితి మాత్రం ఇంకా దుర్భరంగానే ఉం.వారి ప్రాణాలకు, ఆరోగ్యానికి, కుటుంబ భవిష్యత్తుకు కనీస భరోసా లేకుండా పని చేయాల్సి వస్తోం. ఈనేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కార్మికశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు విషయం చాలా మంది కడు పేదలకు అందని సంక్షేమ ఫలం. కానీ నేలస్థాయిలో ఆ పథకాల అమలు ఎంతవరకు జరుగుతోంది? నిజంగా కూలీలకు లబ్ధి అందుతోందా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సంక్షేమ పథకాల జాబితా ఆకర్షణీయంగా కనిపిస్తున్నా...బోర్డు ప్రకటించిన ప్రయోజనాలు పరిశీలిస్తే ఇవి ప్రధానంగా కనిపిస్తాయి. పని సమయంలో ప్రమాదం జరిగి అంగవైకల్యం కలిగితే ?50 వేలు సాయం, పని ప్రదేశంలో అస్వస్థతకు గురైతే వైద్య సహాయం కింద? 50 వేల వరకు కూలీ సహజ మరణం జరిగితే అంత్యక్రియల ఖర్చులకు?10 వేల వరకు ప్రమాదవశాత్తు మరణిస్తే కుటుంబానికి ?10 లక్షల ఆర్థిక సాయం, ప్రసవ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయంపిల్లలకు విద్యా సహాయం/స్కాలర్షిప్ ?10,000 వరకు బోర్డు అంస్తుం. ఈపథకాలు వింటే కార్మికులకు ఇది ఒక భరోసా వ్యవస్థలా కనిపిస్తుం. కానీ వాస్తవానికి ఈప్రయోజనాలు పొందడానికి "లేబర్ కార్డు" తప్పనిసరి. అదే పెద్ద అడ్డంకిగా మారుతోం.--లేబర్ కార్డు హక్కా? కష్టసాధ్యమైన ప్రక్రియా? లేబర్ కార్డు పొందాలంటే మీసేవ కేంద్రాల్లో ఆన్లైన్ దరఖాస్తు చేయాలి. అనంతరం సంబంధిత కార్మిక శాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలి. అవసరమైన పత్రాలు, ధృవీకరణలు, మధ్యవర్తుల జోక్యం ఇవన్నీ కలిసి పేద కూలీలకు ఇ ఒక క్లిష్టమైన ప్రక్రియగా మారుతోంది. రోజుకు దినసరి కూలీపై ఆధారపడే కుటుంబానికి కార్యాలయాల చుట్టూ తిరగడం అంటే ఆ రోజు ఆదాయం కోల్పోవడమే. ఈ కారణంగా చాలామంది కూలీలు లేబర్ కార్డు తీసుకోకుండానే పని చేస్తున్నారు. ప్రమాదం జరిగే వరకు వారికి ఈ కార్డు అవసరం గుర్తుకురాదు. ప్రమాదం జరిగిన తర్వాత మాత్రం ఆలస్యం అయిపోతుంది. మంచిర్యాల ఘటన-వ్యవస్థకు ఒక హెచ్చరికదాదాపు 15 నెలల క్రితం మంచిర్యాల నగరంలోని ఒక ప్రముఖ ఆసుపత్రి నిర్మాణ దశలో భాగంగా జరిగిన విషాద ఘటనలో పలువురు పేద కూలీలు ప్రాణాలు కోల్పోయారు. ఆసంఘటన తర్వాత బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందిందా? లేబర్ కార్డులు ఉన్నాయా? అనే విష యాలు స్పష్టంగా తెలియలేదు. ఈఘటన జిల్లాలో ప్రమాద హెచ్చరిక పేర్కొనవలసిన విషయం. ప్రతి నిర్మాణ ప్రాజెక్టులో పనిచేసే కూలీలందరికీ లేబర్ కార్డు తప్పనిసరి చేయాల్సిం. కానీ ఆ శగా అధికార యంత్రాంగం ఎంతవరకు చర్యలు తీసుకుందో అనే సందేహాస్ప దం.-కాంట్రాక్టర్ల బాధ్యత ఎక్కడ? నిర్మాణ రంగంలో కాంట్రాక్టర్లు భారీ లాభాలు పొందుతున్నారు. కానీ వారి వద్ద పనిచేసే కూలీల భద్రత, సంక్షేమం విషయాల్లో నిర్లక్ష్యం కనిపిస్తోం. కార్మికులకు సేఫ్టీ గేర్ ఇవ్వకపోవడం,బీమా లేకపోవడం,లేబర్ కార్డులపై పట్టించుకోకపోవడం సాధారణంగా మారిం. ప్రతి నిర్మాణ ప్రాజెక్ట్ ప్రారంభించే ముందు కూలీలందరికీ లేబర్ కార్డు ఉందో లేదో నిర్ధారించడం కాంట్రాక్టర్ల బాధ్యతగా చేయాలి. లేకపోతే కఠిన చర్యలు తీసుకునే విధంగా చట్టాలను అమలు చేయాలి. ప్రభుత్వం ప్రకటనలకే పరిమితం కాకూడదు సంక్షేమ పథకాలు ప్రకటించడం సులభం. కానీ వాటిని కచ్చితంగా అమలు చేయడం,అవగాహన కృంచడం, తనిఖీలు నిర్వహించడం ముఖ్యమైన బాధ్యత. గ్రామీణ ప్రాంతాల్లో,పట్టణాల్లో ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించి కూలీలకు లేబర్ కార్డు ప్రాముఖ్యత తెలియజేయా. దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయాలి. అవసరమైతే మొబైల్ క్యాంపులు ఏర్పాటు చేసి కూలీల పని ప్రదేశాల వద్దే నమోదు చేయాలి. లేబర్ కార్డు కూలి కుటుంబానికి జీవన రక్షక వలయంప్రమాదం జరిగిన తర్వాత ఇచ్చే సాయం కంటే, ముందస్తు భద్రతే ముఖ్యమైనది. లేబర్ కార్డు అనేది కేవలం ఒక గుర్తింపు కార్డు కాదు. అది ఒక కుటుంబానికి ఆర్థిక భరోసా. ఒక పిల్లవాడి చదువుకు ఆశ. ఒక విధవరాలికి జీవనాధారం. నిర్మాణ రంగం అభివృద్ధి చెందుతున్నా,ఆ రంగంలో పనిచేసే కూలీల జీవితాలు ఇంకా అసురక్షితం గానే ఉంటే అది నిజమైన అభివృద్ధి కాదు. లేబర్ కార్డు ప్రతి నిర్మాణ కార్మికుడి హక్కు. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి. కాంట్రాక్టర్లు బాధ్యత వహించాలి. కూలీలు అవగాహన పెంచుకోవాలి. లేకపోతే రేపటి మరో ప్రమాదం తర్వాత మళ్లీ అదే మాటలు,అదే హామీలు,అదే బాధ ఇదే చక్రం తిరుగుతూనే ఉంటుంది.

## వార్డు సభ్యుల శిక్షణా శిబిరం విజయవంతం




జైపూర్, ఫిబ్రవరి 27: ప్రజా జ్యోతి : జైపూర్ మండల పరిధిలోని 10 గ్రామపంచాయతీల వార్డు సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ఐదు రోజుల శిక్షణా శిబిరం శుక్రవారం ముగిసిందని ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు మండల కేంద్రంలోని రైతు వేకలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 94 మంది వార్డు సభ్యులు పాల్గొన్నారు. నాలుగు మంది ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (టిఓటి)ల ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల హక్కులు బాధ్యతలు, నూతన పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీ ఆదాయ వ్యయాల నిర్వహణ, రికార్డుల సంరక్షణ, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు విధానాలపై సమగ్ర శిక్షణ అంచారు. చివరి రోజు పాల్గొన్న సభ్యులకు పరీక్ష నిర్వహించి సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ శిక్షణ తమకు ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించేందుకు స్పష్టమైన అవగాహన కలిగిందని పేర్కొన్నారు. శిక్షణా కాలంలో అంంచిన సౌకర్యాలపై నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో జి. సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపు రావు హాజరై, శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామపంచాయతీలలో అమలు చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని సూచించారు. అనంతరం వారు వార్డు సభ్యులకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టివోటిలు పి.సురేష్, ఎన్.దేవేందర్, ఎం.సురేష్, ఈ.రమేష్, పంచాయతీ కార్యదర్శులు మరియు వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.


## లఖంపూర్ ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధి పనులకు ప్రారంభించిన ఎమ్మెల్యే-ఎంపీ



నేరడిగొండ ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి ): నేరడిగొండ మండలంలోని లఖంపూర్‌లో గల ప్రభుత్వ ఆశ్రమ బాలికల పాఠశాలలో సైన్స్ ల్యాబ్ మరియు సిబ్బంది నివాస గృహాల నిర్మాణ భూమిపూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆలాబాద్ ఎంపీ గోడం నగేష్, మరియు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ. 80 లక్షలతో సిబ్బం గృహాలు మరియు సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి రూ.21 లక్షల వ్యయంతో నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచ్ నేరడిగొండ సర్పంచ్ ఏలేటి నీలిమ రవీందర్ రెడ్డి, లకంపూర్ సర్పంచ్ సేడమకి గంగాధర్, వడూర్ సర్పంచ్ ఆడెపు. శ్రీకాంత్,కుమారి సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి - లస్మన్న, రాథోడ్ సురేందర్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అర్కా మధుకర్, ఉపాధ్యాయులు జాదవ్ రాజు నాయక్, రాజేశ్వర్, ఆర్. బాబు సింగ్, జాదవ్ స్వప్న, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నస్పూర్‌లో ఆరోగ్య అవగాహన సదస్సు

- మార్చి 1న ఉచిత వైద్య అవగాహన కార్యక్రమం



మంచిర్యాల/ నస్పూర్,27, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) : మంచిర్యాల జిల్లా నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో మార్చి 1వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటలకు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సులో పేరొందిన వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచితంగా వైద్య అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రక్తపోటు, షుగర్ (డయాబెటిస్), థైరాయిడ్, పీసీఓడీ, గ్యాస్ట్రిక్ సమస్యలు, రక్తహీనత, ఆసిడిటీ, వంధ్యత, స్థూలకాయం, గుండె సంబంధిత అడ్డంకులు వంటి జీవనశైలి వ్యాధులపై అవగాహన కల్పించనున్నారు. తప్పు జీవన విధానం, ఆహారపు అలవాట్లు, వ్యాయామ లోపం కారణంగా నేటి సమాజంలో జీవనశైలి వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని వైద్యులు పేర్కొన్నారు. ఈ వ్యాధులను ముందే గుర్తించి నివారించేందుకు ఇలాంటి అవగాహన సదస్సులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ సదస్సులో డా.శివానంద్ దేశ్‌ముఖ్, డా.శ్రుతి దేశ్‌ముఖ్ పాల్గొని ప్రజలకు అవసరమైన సూచనలు, మార్గదర్శకత్వం అందించనున్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సదస్సులో పాల్గొని ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని నిర్వాహకులు కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు


- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- అభివృద్ధికి ఆకర్షితులై 50 మంది కార్యకర్తలు పార్టీలో చేరిక



మంచిర్యాల, 27, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చాయని రాష్ట్ర గనులు కార్మిక శాఖ మంత్రి గడ్డం వి వెంకటస్వామి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ రాజకీయ పార్టీలకు చెంన సుమారు 50 మం కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన చేరిక కార్యక్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. సుద్దాల గ్రామ సర్పంచ్ దొంగిరి స్వప్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, కొత్తగా పార్టీలో చేరిన కార్యకర్తలకు మంత్రి వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకొస్తు న్నాయని అన్నారు. గ్రామ స్థాయిలో ప్రతి ఇంటికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించిన మంత్రి, పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా నూతన అదనపు కలెక్టర్‌గా ఖీమ్యా నాయక్ బాధ్యతల స్వీకారం

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):
వనపర్తి జిల్లా నూతన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా ఖీమ్యా నాయక్



ఐఏఎస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఛాంబర్‌లో ఆయన అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు ఆయన్ను కలిసి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా స్థానిక సంస్థల పనితీరును మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, వేగం, సమన్వయం ఉండేలా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం అవసరం

– మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):
న్యాయవాదులపై పెరుగుతున్న దాడులు, సమాజంలో పెడధోరణుల కారణంగా వారికి సరైన రక్షణ లేకుండా పోతుందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గత నాలుగు రోజులుగా న్యాయవాదులు తమ



రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న నిరాహార దీక్షా శిబిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయవాదుల వృత్తి ధర్మం కక్షిధారునికి న్యాయం చేయడమేనని, "ఏ కేసునైనా నేను వాదించను" అనే స్వేచ్ఛ న్యాయవాదికి ఉండదని పేర్కొన్నారు. ఒక కేసు వాదించారనే కారణంతో కక్ష పెంచుకుని దాడులు చేయడం అవివేకమని ఆయన స్పష్టం చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ యువ న్యాయవాదులు సీనియర్ న్యాయవాదుల సలహాలు తీసుకుంటూ న్యాయాన్ని నిలబెట్టాలని సూచించారు. వృత్తిలో ఈర్ష్య, విభేదాలను పక్కనబెట్టి తమ ప్రవీణ్యతతో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. న్యాయవాదులు చేపట్టిన ఈ పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని నిరంజన్ రెడ్డి తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ

– బూత్‌పూర్ కేంద్రాన్ని సందర్శించిన ఇంచార్జీ కలెక్టర్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )
ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో పరీక్షల నిర్వహణ సజావుగా జరుగుతున్నాయో లేదో తెలుసుకునేందుకు ఇంచార్జీ కలెక్టర్ మధుసూదన్ నాయక్ శుక్రవారం బూత్‌పూర్ మండల కేంద్రంలోని పరీక్షా



కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బూత్‌పూర్ తహశీల్దార్‌తో కలిసి పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లు, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల పనితీరు, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా తదితర మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్షా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని, ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు.
పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న అధికారుల సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఇంచార్జీ కలెక్టర్ తెలిపారు.

## అయిజలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలి

ఐజ (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 27
అయిజ మున్సిపాలిటీలో నిరుపయోగంగా ఉన్న పాత పోలీస్ స్టేషన్ భవనాన్ని తిరిగి వినియోగంలోకి తెచ్చి, అక్కడ పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని స్థానిక కాలనీవాసులు కోరారు. ఈ మేరకు శుక్రవారం డీఎస్పీ మొగులయ్యని కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణ విస్తరణ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు రక్షణగా ఉండేందుకు ఈ అవుట్ పోస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని వారు వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డీఎస్పీ, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# మెడికల్ కళాశాల ప్రాంగణంలో స్కూల్ నిర్మాణం అనాలోచిత చర్య

**విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం**

**యంగ్ ఇండియా స్కూల్‌కు ప్రత్యామ్నాయ స్థలం చూడాలి**

**ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి**

**అవసరమైతే నా భూమి ఇస్తా: మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):
మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం కోసం 8 ఎకరాల స్థలం కేటాయించడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు. వనపర్తి జిల్లాలోని మెడికల్ కళాశాలను శుక్రవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సందర్శించి విద్యార్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడారు. మెడికల్, ప్యారా మెడికల్, హాస్టల్, రీసెర్చ్ సెంటర్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని 50 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల ఏర్పాటుచేశామని తెలిపారు. భవిష్యత్ లో మెడికల్ కళాశాల విస్తరణకు స్థలం అవసరమని, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరారు. ఇతర ప్రభుత్వ భూముల్లో స్కూల్ నిర్మించవచ్చని సూచించారు. మెడికల్ కాలేజీల్లో బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ జరుగుతుందని, అలాంటి ప్రాంగణంలో పాఠశాల ఏర్పాటు విద్యార్థుల ఆరోగ్యానికి హానికరమని అన్నారు.
ఈ విషయంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకి లేఖ రాసి, ఫోన్ ద్వారా కూడా వివరించినట్లు తెలిపారు. సమస్యను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోతే తన సొంత భూమి ఇవ్వడానికి సిద్ధమని నిరంజన్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, గంధం బాలపీర్, గంధం పరంజ్యోతి, ధర్మా నాయక్, కౌన్సిలర్లు మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, హరిబాబు, నాయకులు బండారు కృష్ణ, దేవర్ల నరసింహ, రవి ప్రకాష్ రెడ్డి, బాబు నాయక్, డాక్టర్ డ్యానియల్, హేమంత్



ముదిరాజ్, వెంకట్ సాగర్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, మంద రాము, బొబ్బిలి ప్రేమ్ కుమార్, పెద్ద ముక్కల రవి, ముద్దు సార్, తేజా రెడ్డి, మర్రికుంట శ్రీను, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నంబర్-1 సుందర నగరంగా మహబూబ్‌నగర్

**ప్రజల విశ్వాసమే మా బలం : మంత్రి వాకిటి శ్రీహరి**

**బీసీ మహిళ మేయర్‌గా ఎన్నిక చారిత్రాత్మకం**

**ఏకగ్రీవ ఎన్నిక ప్రజాస్వామ్య పరిపక్వతకు నిదర్శనం**

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్‌నగర్ పట్టణాన్ని రాష్ట్రంలోనే నంబర్–1 సుందర



నగరంగా తీర్చిదిద్దే దిశగా ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే విధంగా పనిచేయాలని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన మేయర్ గుమాల్ మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా, తన–మన అనే భావం లేకుండా అందరికీ సమాన న్యాయం చేస్తూ పరిపాలన సాగించాలని సూచించారు. ప్రజలు నమ్మి ఇచ్చిన బాధ్యతను గౌరవించి వారి విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పని చేయాలని అన్నారు. పట్టణ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను సమకూర్చుకొని రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పార్కులు, ఫ్లైఓవర్లు, పాఠశాలలు, విద్యాసంస్థలు, ఐఐఐటీ, వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ చరిత్రలో తొలిసారిగా బీసీ మహిళను మేయర్‌గా ఎన్నుకోవడం గర్వకారణమని మంత్రి తెలిపారు. మేయర్, డిప్యూటీ మేయర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ప్రజాస్వామ్య పరిపక్వతకు నిదర్శనమని చెప్పారు. ఈ విజయం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి రాజకీయ దూరదృష్టికి ప్రతీక అని వ్యాఖ్యానించారు. తన రాజకీయ జీవితం వార్డు సభ్యునిగా ప్రారంభమై సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ, జిల్లా ఫ్లోర్ లీడర్, జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే, మంత్రిగా ఎదిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ప్రజల సేవనే ధ్యేయంగా పెట్టుకొని కష్టపడి పనిచేస్తే రాజకీయ భవిష్యత్తు బలపడుతుందని కార్పొరేటర్లకు సూచించారు. ఎమ్మెల్యేగా గెలవడం కంటే కార్పొరేటర్‌గా గెలవడం కష్టం అని, ప్రజలు వ్యక్తిత్వాన్ని చూసి ఓటేస్తారని అన్నారు. ప్రపంచంలో ఎవరినైనా మోసం చేయవచ్చేమో కానీ ఓటు వేసి గెలిపించిన ప్రజలను మాత్రం మోసం చేయరాదని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల ఆశీర్వాదాన్ని సంపాదించి నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. పాలమూరు జిల్లా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండేళ్లుగా విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, ఉపాధి రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రధాన సిద్ధాంతం సామాజిక న్యాయం, సమానత్వమని పేర్కొన్నారు. కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత తొలిసారిగా బీసీ మహిళను మేయర్‌గా ఎన్నుకోవడం చారిత్రాత్మకమని అన్నారు. అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఏకగ్రీవ ఎన్నిక జరగడం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. ముఖ్యమంత్రి పూర్తి సహకారంతో మహబూబ్‌నగర్ అభివృద్ధి వేగవంతమవుతోందని, ఇప్పటికే వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయని చెప్పారు. రాజకీయ భేదాభిప్రాయాలను పక్కనబెట్టి సమగ్ర ప్రణాళికతో పని చేసి కార్పొరేషన్‌ను రాష్ట్రంలో నంబర్–1గా నిలపాలని కోరారు. కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లకు పరిపాలనా విధానాలపై ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మేయర్ గుమాల్ మమత మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన మంత్రి, ఎమ్మెల్యే మరియు వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్‌నగర్‌ను రాష్ట్రంలోనే అందమైన నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహబూబ్‌నగర్ పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దేందుకు అందరి



సహకారంతో పనిచేస్తామని తెలిపారు. చివరగా మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎన్.పి. వెంకటేశ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధికి సమర్ధవంతంగా పని చేయాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల
ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా అన్ని రంగాల్లో ముందుండేలా జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికార యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్‌గా శుక్రవారం ఐడిఓసి లోని తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశమై మాట్లాడారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికి అందేలా ఆయా శాఖల అధికారులు నిబద్ధతతో పని చేయాలన్నారు.ప్రభుత్వ నిబంధనలను అనుసరించి పౌరులకు నిష్పక్షపాతంగా,పారదర్శకమైన సేవలందించాలన్నారు.ఆయా ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుపడాలంటే అధికారులు తరచూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ తమ పరిధిలోని పనులను వేగవంతం చేయాలన్నారు.జిల్లాలో అన్ని శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు,భవిష్యత్తులో చేయబోయే పనుల సమగ్ర వివరాల నివేదికను తయారు చేసి అందజేయాలన్నారు. జిల్లాలోని ఆయా శాఖల ఆర్థిక పరిస్థితుల వివరాలను కూడా అందజేయాలన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి ఆయా శాఖల ఉన్నతాధికారులు అడిగే ప్రతి సమాచారాన్ని నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కు పలువురు జిల్లా అధికారులు,కలెక్టరేట్



సిబ్బంది ఘనంగా స్వాగతం పలుకుతూ పుష్పగుచ్చాలు,మొక్కలు అందజేశారు.పలువురు అధికారులు శాలువాతో సన్మానించారు.అనంతరం పలువురు మత పెద్దలు కలెక్టర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపి,ఆశీర్వచనం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ (రెవిన్యూ),నర్సింగరావు (స్థానిక సంస్థలు),ఆర్డీవో శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి,పలువురు జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. పంపించేందుకు సంబంధిత అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు.విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులతో కఠినంగా వ్యవహరిస్తానన్నారు.పీఎండిడికేవై (ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన)కు మన జిల్లా కూడా ఎంపిక కావడంతో ఈ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.విద్య,వైద్యం,వ్యవసాయం,ఇందిరమ్మ గృహాలు,తదితర శాఖల పనితీరు చెప్పుకోదగ్గ స్థాయిలో ఉండేలా

## రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా జె.ఎల్.బి హరిప్రియ బాధ్యతల స్వీకారం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో ) <
మహబూబ్‌నగర్ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా జె.ఎల్.బి హరిప్రియ శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారుల సమక్షంలో బాధ్యతలు చేపట్టిన ఆమెకు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో రెవెన్యూ పరిపాలనను



సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ప్రభుత్వ విధానాలను పారదర్శకంగా అమలు చేయడం, ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించడం ప్రాధాన్యంగా తీసుకుంటామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో పెండింగ్‌లో ఉన్న అంశాలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు.
జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేసి పరిపాలనను మరింత బలోపేతం చేయాలని ఆమె అధికారులకు సూచించారు.

## మహిళల ఆత్మనిర్భరతకు మరో అడుగు – ఇందిరా మహిళా శక్తి గ్రామ దుకాణం ప్రారంభం

మహబూబ్‌నగర్,
ఫిబ్రవరి 27 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్‌నగర్ పట్టణంలో జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో, నాబార్డ్ ఆర్థిక సహకారంతో అంబేద్కర్ చౌరస్తా సమీపంలోని డ్వాక్రా భవన్ షాపింగ్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన 'ఇందిరా మహిళా శక్తి గ్రామ దుకాణం'ను శుక్రవారం మహబూబ్‌నగర్





శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా మహిళా సమాఖ్య సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. జిల్లాలోని 15 మండలాల స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులను ఈ దుకాణంలో విక్రయించడం ద్వారా వారికి ఆర్థికంగా తోడ్పాటు అందుతుందని తెలిపారు. మహిళల ఆత్మనిర్భరతకు ఇటువంటి వేదికలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ దుకాణం ఏర్పాటుకు సహకరించిన డి.ఆర్.డి.ఎ, నాబార్డ్ అధికారులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో డి.పి.యం రామమూర్తి, నాబార్డ్ డి.డి.యం షణ్ముఖ చారి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వాతి, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ ప్రవేశాలపై ఇంటింటి ప్రచారం



**పరకాల, ఫిబ్రవరి 27, (ప్రజాజ్యోతి):** ఉచిత విద్యతో పాటు వసతి సౌకర్యాలు కృస్తున్న తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ విద్యాసంస్థల్లో 2026-27 విద్యాసంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైన నేపథ్యంలో శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ముస్లిం మైనార్టీల గృహాలకు వెళ్లి విద్యార్థుల నమోదు కార్యక్రమం చేపట్టారు. ఐదో తరగతిలో అన్ని వర్గాల విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తుండగా, ఆరో, ఏడో, ఎనిమిదో తరగతుల్లో మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఖాళీలు ఉన్న చోట అవకాశాలు ఉన్నట్లు వివరించారు. అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులకు మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల లక్ష్యాలు, ఉచిత విద్య, వసతి, మెరుగైన బోధన సౌకర్యాల గురించి అవగాహన కృంచారు. ఓగులాపూర్‌లోని పరకాల మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతూ ఇంటింటికీ తిరిగి పేర్లు నమోదు చేశారు. ఐదో తరగతి నుంచి ప్రవేశాలు అందుబాటులో ఉన్నందున తమ పిల్లలు, బంధువుల పిల్లలను మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఎ.కె. సంపత్‌కుమార్, ఉర్దూ ఉపాధ్యాయురాలు మైమునా బేగం, మైనారిటీ నాయకుడు జాఫర్ రిజ్వి పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గంట కళావతి



**పరకాల, ఫిబ్రవరి 27, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలోని 12వ వార్డుకు చెంన అజ్మీర విజయ--బలరాం నాయక్ దంపతుల కుమారుడు సాయి కుమార్ వివాహ రిసెప్షన్ కార్యక్రమం శుక్రవారం పట్టణంలోని డీపీఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివాహ విందులో పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వంచారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్‌ను కలిసిన రాజభద్రయ్య



**హసన్‌పర్తి, ఫిబ్రవరి-27 (ప్రజాజ్యోతి):** టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్‌గా నూతనంగా నియమితులైన మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను హైదరాబాద్‌లోని గాంధీభవన్లో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం గాంధీభవన్‌లో టీపీసీసీ ఎస్సీ విభాగం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ మార్చి 10న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం వేదికగా టీపీసీసీ ఎస్సీ విభాగం చైర్మన్‌గా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య, టీపీసీసీ కన్వీనర్ హెచ్.ఆర్. మోహన్, దొబ్బేటి రమేష్, వర్షం అశోక్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గొర్రె మహేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు తూల రవీందర్, సర్దార్ రాజశేఖర్, కొండాల్ రెడ్డి, సంగాల సనత్‌కుమార్, మంచాల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

– ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే



**ఆత్మకూరు, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి):** అర్హులైన ప్రతి వారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి గృహాలను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు స్వీట్లు తినిపించి, శాలువాలతో సన్మానించి, కుటుంబ సభ్యులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను వెంటనే చట్ట సభలో ప్రవేశపెట్టాలి



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 27 :** శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు బార్ అసోసియేషన్లు ఇచ్చిన పిలుపుమేరకు, న్యాయవాదుల హక్కులు పరిరక్షణ ధ్యేయంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సివిల్ జడ్జి కోర్టు కాంప్లెక్స్ ముందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒకరోజు న్యాయవాదులంతా విధులు బహిష్కరించి రిలే నిరాహార దీక్ష చేపడం జరిగింది. ఈ సందర్భంగా భూపాలపల్లి బార్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్ చారి, శ్రావణ్ రావు, రేగుల రాకేష్ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి చట్టసభల్లో న్యాయవాదుల రక్ష కోసం వెంటనే ప్రొటెక్షన్ అక్ట్ బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బారా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బల్ల మహేందర్, రావుల రమేష్, సైండ్ల నాగరాజుతో పాటుగా పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్







### శ్రీ భద్రకాళీ దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**హనుమకొండ, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం ను హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్‌పాయ్ శుక్రవారం ఉదయం సందర్శించి అమ్మవారినిదర్శించుకున్నారుఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ధర్మకర్త బింగి సతీష్‌లు పూర్ణకుంభం, మంగళ వాద్యాలతో ఘనస్వాగతం పలికారు. మొదట గోశాలలో గోవులకు గ్రాసం పెట్టిన కలెక్టర్, అనంతరంఆదిశంకరాచార్యులు మరియు వల్లభ గణపతిని దర్శించుకున్నారు. తదుపరి ఆలయంలో ప్రదక్షిణ చేసి గర్భగుడికి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలునిర్వహింపజేశారు. పూజా కార్యక్రమం అనంతరం ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అర్చకులు మహా దాశీర్వచనం నిర్వహించి, అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ రమేష్ రాథోడ్, తహశీల్దార్ రవీందర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధి, ప్రజాసేవలో విజయవంతంగా ముందుకు సాగాలని ఆలయ అర్చకులు కలెక్టర్‌కు ఆశీర్వాదాలు అందజేశారు.

## పరీక్షా కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్







**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 27, (ప్రజా జ్యోతి):** హనుమకొండలోని ప్రభుత్వ కో-ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ, వసతుల ఏర్పాట్లు మరియు భద్రతా చర్యలను పరిశీలించారు. పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదుల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు వార్షిక పరీక్షలు రాస్తుండగా, కలెక్టర్ ప్రత్యక్షంగా హాల్స్‌లోకి వెళ్లి పరిశీలించారు. పరీక్షల ప్రశాంత నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, హాజరైన విద్యార్థుల సంఖ్య, గైర్హాజరు వివరాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అంస్తున్న తాగునీరు, ప్రాథమిక వైద్య సదుపాయాలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ వంటి భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు. ప్రశ్నాపత్రాల భద్రపరిచే గ, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నాపత్రాలు తెరవడం వంటి ప్రక్రియలను తనిఖీ చేసి, పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాల్సింగా అధికారులకు ఆదేశించారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని డీఐఈఓ, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సుమన్, డిపార్ట్మెంటల్ అధికారి ఆజమ్‌లకు సూచించారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల ఆరోగ్య అవసరాల కోసం సిద్ధంగా ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడి, అవసరమైన సేవలను తక్షణమే అంంచాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అత్యవసర

# వైద్య ఖర్చుల కోసం సీఎం రిలీఫ్ ఫండ్

- అర్హు లైన వారందరికీ సమయాను కులంగా సహాయం అందేలా అధికారులు చూడాలి
- **61 మంది లబ్ధిదారులకు 38 లక్షల 50 వేల రూపాయల చెక్కులు పంపిణీపాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**





**రాయపర్తి ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం సహాయని చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడిం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి విచ్చేసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెంన మొత్తం 61 మం లబ్ధిదారులకు కలిపి రూ. 38,50,000/- విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనారోగ్య సమస్యలు, ప్రమాదాలు మరియు అత్యవసర వైద్య చికిత్సల కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపయుక్తమవుతుందని వారు తెలిపారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజల కష్టకాలంలో అండగా నిలవడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా కుంగిపోకుండా ఉండేందుకు సీఎం సహాయనిధి ఎంతోఉపయోగపడుతోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సమయానుకూలంగా సహాయం అందేలా అధికారులు చురుకుగా పనిచేయాలని వారు సూచించారు.. లబ్ధిదారులు తమకు అందిన సహాయానికి ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, పార్టీ నాయకులు, మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


## ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి క్రీడా పోటీలు



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 27 :** కేంద్ర ప్రభుత్వం మేర యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియం ప్రాంగణంలో భూపాలపల్లి జిల్లా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాంబమూర్తి మరియు సంఘమిత్ర డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ హరికృష్ణ మరియు క్రీడల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ జైపాల్ మరియు ఎస్ జి ఎఫ్ ప్రెసిడెంట్ రమేష్ పిడి రాజ్ కుమార్ గారు మరియు స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సాంబమూర్తి మాట్లాడుతూ. క్రీడల పట్ల అవగాహన కగి ఉండడం వల్ల మానసిక ఉల్లాసం, శారీరక ఉత్సాహం కలుగుతుంది అని వారు చెబుతూ భూపాలప్ల చిట్యాల ఘన్పూర్ భూపాలపల్లి మహదేవ్పూర్ బ్లాక్ లో గెలుపొంన క్రిడాకారులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు స్వాగతం పలుకుతూ మీరందరూ కూడా బ్లాక్ స్థాయిలో ఏ విధంగా అయితే అర్హత సాధించి జిల్లాస్థాయి వరకు వచ్చారు అదేవిధంగా జిల్లాస్థాయిలో కూడా మీరందరూ అర్హత సాధించిపై స్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వారు తెలపడం జరిగిం. ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సాంబమూర్తి ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెల్దండ సురేష్ గారు మరియు ఇతర బ్లాక్‌ల నుంచి వచ్చినటువంటి క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

## టేకుమట్ల మండలంలో ఆధార్ కేంద్రం ఉన్నట్టా? లేనట్టా?

– ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు





**ఎలుకటి రాజయ్య మాదిగ..**

**టేకుమట్ల ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి :** టేకుమట్ల మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలోని ఆధార్ కేంద్రం ఉన్నట్టా? లేనట్టా? అని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రం వల్ల చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు వెళ్లే అవసరం లేకుండా టేకుమట్లలోనే ఆధార్‌కు సంబందించిన పనులు చేసుకోవచ్చు అనే ఆశలో ఉన్న ప్రజల ఆశలు నిరాశలుఅయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ కేంద్రం నిర్వాహకులు గత కొన్ని రోజులుగా తీయడంలేదని, ఆధార్ అప్ డేట్ కోసం వచ్చే వృద్దులు, చిన్న పిల్లలు ఆధార్ కేంద్రం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని, గత్యంతరం లేక అనేక ఇబ్బందులు పడుతూ మళ్ళీ చిట్యాల, మొగుళ్లపల్లి మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి దాపూరించిందని సంబంధితఅధికారులు పట్టించుకోవడం లేదని, ఇకనైనా అధికారులు వృద్దులు, చిన్న పిల్లల ఇబ్బందులను గుర్తించి ఆధార్ కేంద్రం తెరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## పేద కుటుంబాల ఆర్థిక భారాన్ని తగ్గించడమే

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం లక్ష్యం







**– 66 మంది లబ్ధిదారులకు 66 లక్షల,07 వేల 656 రూపాయల కళ్యాణ లక్ష్మి, షాదీ బిముబారక్ చెక్కుల పంపిణీ**

**– ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి ఘన స్వాగతం పలికిన మండల ప్రజలుపాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి.**

**రాయపర్తి ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణం శుక్రవారం హర్షధ్వానాలతో మార్మోగిం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి -- షా ముబారక్ పథకాల కింద మండలంలోని వివిధ గ్రామాలకు చెంన లబ్ధిదారులకు మంజూరి అయిన చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గారె సయేంద్ర బిక్షపతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి విచ్చేసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగామండలంలోని వివిధ గ్రామాలకు చెంన మొత్తం 66 మం లబ్ధిదారులకు కలిపి రూ. 66,07,656/- మొత్తాన్ని ఎమ్మెల్యే స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల కు ఆర్థిక భారం తగ్గించడమే కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఆడపిల్లల వివాహ సమయంలో కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా లబ్ధి చేకూరేలా అధికారులు కృషి చేయాలని వారు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, పేద ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆమె స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్, గ్రామం పంచాయతీ కార్యదర్శి వినోద్,మండల ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఏఎంసీ వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్, రాయపర్తి సర్పంచ్ సయేంద్ర బిక్షపతి, నాయకులు కోతి వీరయ్య, నీలయ్య, కళ్యాణ్ గౌడ్, మహమూద్, రియాజ్, అప్రోజు పార్టీ నాయకులు, అధికారులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. 22రాయపర్తి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవంరాయపర్తి ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి : వరంగల్ జిల్లా రాయపర్తి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన నోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిం. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా కంది రశ్మిని, వర్ష డీఈవోగా, గారె నితీష్ ఎంఈఓ,గా బొమ్మెర సాయి ప్రియ కాంప్లెక్స్ హెచ్‌ఎంగా, అయిత శివకృష్ణ ఉపాధ్యాయని ఉపాధ్యాయులుగా, నంత, లాస్య ,రుత్విక ప ప్రేమ్ చంద్,అ యాన్, తేజ, శాన్వి అశ్విత్ కుందన, స్ఫూర్తి ,తస్లీమా, రోహిణి, వీణ, చైత్ర దీక్షిత్ మరియు సాయి చరణ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి మురళి, వివేక్, నరేష్ రాజేంద్రప్రసాద్ విజయవంతంగా నిర్వహించడం జరిగిం.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు తెలుసుకున్న చైర్‌పర్సన్ గడ్డం స్వప్న

మోత్కూరు ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య మున్సిపల్ కార్మికులతో సమావేశమై వారి




సమస్యలు, వసతుల గురించి ఆరా తీశారు. పట్టణ పరిశుభ్రతలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల సంక్షేమం తమకు ప్రాధాన్యత అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులు తమకు అవసరమైన రక్షణ పరికరాలు, పనికి సంబంధించిన సామగ్రి, తాగునీటి వసతి, విశ్రాంతి గదులు వంటి అంశాలపై వివరించారు. కార్మికుల సమస్యలను ఓర్పుతో విన్న చైర్‌పర్సన్ తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మున్సిపల్ కార్మికుల కృషి అభినందనీయం అని పేర్కొంటూ, వారి భద్రత, ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. కార్మికుల సంక్షేమమే మున్సిపాలిటీ అభివృద్ధికి పునాది అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బుజిలాపురం ప్రధాన రహదారిపై భారీ కొండచిలువ ప్రత్యక్షం-స్థానికుల్లో భయాందోళన

మోత్కూరు ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా లోని మోత్కూర్ మండలం పరిధిలోని బుజిలాపురం గ్రామ ప్రధాన రహదారిపై శుక్రవారం ఉదయం భారీ





కొండచిలువ ప్రత్యక్షమై కలకలం రేపింది. సుమారు 20 కిలోల బరువు ఉన్న ఈ భారీ సర్పం రోడ్డుపై నెమ్మదిగా సాగుతుండగా అటుగా వెళ్తున్న వాహన దారులు, స్థానికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. కొందరు వాహనాలను నిలిపివేసి దూరం నుంచి గమనించగా, మరికొందరు మొబైల్ ఫోన్లలో చిత్రీకరించారు. కొంతసేపు రాకపోకలు కూడా నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న అధికారులు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. గ్రామస్తులు, ముఖ్యంగా పొలాల వద్దకు వెళ్లే రైతులు మరియు పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అడవులు, పొలాల సమీప ప్రాంతాల్లో ఇలాంటి సర్పాలు సంచరించే అవకాశమున్నందున జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. ఈ ఘటనతో గ్రామంలో భయాందోళన వాతావరణం నెలకొంది. సంబంధిత శాఖలు సర్పాన్ని సురక్షితంగా అడవి ప్రాంతానికి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## తరచూ ప్రమాదాలకు కేరాఫ్ పాటిమట్ల మూలమలుపు - గ్రామస్తులు అగ్రహం

మోత్కూరు ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పరిధిలోని పాటిమట్ల గ్రామంలో ప్రమాదకర మూల మలుపు వద్ద మరోసారి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.



గ్రామస్తుల కథనాల ప్రకారం, ఈ మలుపు వద్ద తరచూ ప్రమాదాలు జ రుగుతున్న ప్పటికీ శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు లేకపోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. నిన్న రాత్రి సుమారు 8.00 గంటల సమయంలో హైదరాబాద్ నుంచి ఒక ఫంక్షన్‌కు వెళ్లి తిరుమలగిరి వైపు వెళ్తున్న షిఫ్ట్ కారు పాటిమట్ల గ్రామంలోని మూల మలుపు వద్ద అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న చెట్టుకు ఢీకొట్టింది. కారు ఓవర్ స్పీడ్‌లో ఉండటమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు. ప్రమాద సమయంలో కారులో నలుగురు వ్యక్తులు ఉండగా, అందరికీ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే సహాయక చర్యలు చేపట్టి గాయపడిన వారిని సమీప ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు తెలుస్తోంది. వారి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ప్రమాదకర మూల మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, స్పీడ్ బ్రేకర్లు వేయాలని, రహదారి విస్తరణ చేపట్టాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గ్రామ కార్యదర్శి మృతి

హాలియా,ఫిబ్రవరి27(ప్రజా జ్యోతి):



రోడ్డు ప్రమాదం లొ గ్రామ కార్యదర్శి మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే.అనుముల మండలంలోని పులిమామిడి గ్రామ కార్యదర్శి అవుట మోహన్ రావు(55) నల్లగొండ నుంచి పులిమామిడి విధులకు వెళుతుండగా కనగల్ మండలం లింగోటం స్టేజి సమీపంలో డీసీఎం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు.నల్లగొండ నుంచి ఉద్యోగరీత్యా పులిమామిడికి తన వాహనంపై వస్తుండగా వేగంగా వచ్చిన డీసీఎం వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. గ్రామ కార్యదర్శి మోహన్ రావు మృతి పట్ల గ్రామ సర్పంచ్ మాలే అరుణ సత్యనారాయణ రెడ్డి గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆత్మరక్షణ కు కరాటే దోహదం - యువతకు స్ఫూర్తిగా మారుతున్న శిక్షణ కార్యక్రమాలు

తుంగతుర్తి, ఫిబ్రవరి 27,(ప్రజా జ్యోతి): ప్రస్తుత సమాజంలో భద్రత ఎంతో ముఖ్యమైన అంశంగా మారిందనీ ముఖ్యంగా మహిళలు, విద్యార్థినులు ఆత్మరక్షణపై అవగాహన కలిగి ఉండటం అవసరమని సుమన్ షోటో ఖాన్ కరాటే ఫౌండేషన్ మాస్టర్ సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కరాటే శిక్షణ పొంది పూర్తిస్థాయిలో ఉత్తీర్ణులైన వారికి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రశంస పత్రం బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ శిక్షణలు యువతకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్నాయన్నారు. కరాటే ద్వారా శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా, మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసం



కూడా పెరుగుతాయన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో తక్షణ నిర్ణయాలు తీసుకోవడంలో ఇది సహాయపడుతుందనీ, పాఠశాలలు, కళాశాలల్లో కరాటే శిక్షణ తరగతులు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు ఆత్మరక్షణపై అవగాహన పెరుగుతోందన్నారు. శిక్షకురాలు బొంకూరి అరుణ మాట్లాడుతూ..కరాటే నేర్చుకోవడం అంటే కేవలం పోరాటం కాదు, క్రమశిక్షణ, సహనం, ధైర్యం అలవరుచుకోవడం అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను కరాటే తరగతులకు పంపించడం పై ఆసక్తి చూపుతున్నారన్నారు. సమాజంలో భద్రతతో పాటు వ్యక్తిత్వ వికాసానికి కరాటే ముఖ్య పాత్ర పోషిస్తోందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదనీ పలువురు తెలిపారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఓరుగంటి సత్యనారాయణ జ్ఞాపకార్థం విద్యార్థులకు ఆయన కుమారుడు ఓరుగంటి శ్రీనివాస్ ఫీల్డ్ లో స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పాలవరపు సంతోష్, సభ్యులు సంజీవ, ఎనగందుల గిరి, ఉపేందర్, వెంకన్న, బొంకూరి మధు, కృష్ణవేణి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ రోడ్లకు ఊపిరి పోయాలి

### పంచాయతీ రాజ్ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే మందుల

తుంగతుర్తి, ఫిబ్రవరి 27,(ప్రజా జ్యోతి): నియోజకవర్గంలో నెలలుగా నిలిచిపో



యిన రోడ్డు పనులను తక్షణమే పునఃప్రారంభించాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ శుక్రవారం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క)ని మర్యాదపూర్వకంగా కలిసి నూతనకల్ మండల కేంద్రం నుండి వెంకేపల్లి గ్రామం వరకు సుమారు 9 కిలోమీటర్ల మేర వరకు నిలిచిపోయిన రోడ్డు పనులను పునః ప్రారంభించాలని వినతి పత్రం అందజేశారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల దుస్థితి వల్ల రాకపోకలు కష్టంగా మారాయని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు మరింత దెబ్బతిన్నాయని, విద్యార్థులు, రైతులు, అత్యవసర సేవలు పొందేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి తెలియజేశారు. ఇప్పటికే ఆమోదం పొందిన పనులను వెంటనే ప్రారంభించి, అవసరమైతే అదనపు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో సమీక్షించి పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చొరవ తీసుకోవడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

తుంగతుర్తి, ఫిబ్రవరి 27,(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన కొండగడుపుల లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య బిఆర్ఎస్ నాయకులు తో కలిసి మృతుని కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని



అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గుండగాని వీరస్వామి,సర్పంచులు తునికి సాయిలు గౌడ్, కొండగడుపుల నాగయ్య, మాజీ వార్డు సభ్యులు చిటిపాక శ్రీనివాస్, మాదర బోయిన వీరస్వామి తూము బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

నిడమనూరు, ఫిబ్రవరి 27(ప్రజాజ్యోతి): నిరుపేద కుటుంబాల్లోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల



కేంద్రంలో 49మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, తహసీల్దార్ కృష్ణయ్య ,డిటి, తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది, సర్పంచ్ లు ఐతగోని మధు,చెరక శ్రీను సంధ్య, వెంకటరమణ,తదితరులు, పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అడ్డుపడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

### కాంగ్రెస్ సర్పంచులకే నిధుల కేటాయింపుపై బీఆర్ఎస్ సర్పంచుల ఆగ్రహం–ధర్నా

గుండాల, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి): గుండాల మండలంలో గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయ వివక్ష చూపుతు



న్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో వద్ద ధర్నా నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు గెలుపొందినప్పటికీ, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచులకు మాత్రమే నిధులు కేటాయిస్తూ,మిగతా గ్రామాలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచులు ఎంపీడీవో చండీరాణికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఇటీవల విడుదలైన అభివృద్ధి నిధులను అన్ని గ్రామపంచాయతీలకు సమానంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజకీయాల కారణంగా గ్రామాల అభివృద్ధిని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. మాజీ జెడ్పిటిసి మందాడి రామకృష్ణారెడ్డి, గడ్డమీద పాండరీ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేకుండా సమానత్వంతో వ్యవహరించాలని కోరారు.నిధుల కేటాయింపులో తేడాలు చూపడం సరైంది కాదని, ఇదే విధానం కొనసాగితే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అవసరమైతే కోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం నిధులు వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్న సమయంలో ఈ విధమైన వివక్షాత్మక వైఖరి ప్రజల ఆశలను దెబ్బతీస్తోందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్లు గడ్డమీద మహోదయ, బ్రాహ్మణపల్లి ఆలకుంట్ల సుధాకర్, పాచిల్ల సర్పంచ్ మహేష్, వెల్మజాల సర్పంచ్ కురిమిళ్ల కవిత శ్రీను, తురకల శాపురం సర్పంచ్ లిల్లీ గణేష్, నాయకులు నాగేష్, గోపాల్ దాస్, వెంకటయ్య, వట్టిపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ఉద్యమంపై అవగాహన

నేరేడుచర్ల (ప్రజా జ్యోతి ) ఫిబ్రవరి 27: సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు.. నేరేడుచర్ల




పట్టణంలోని ప్రగతి హై స్కూల్లో.. రోడ్డు భద్రత మహా ఉద్యమం రోడ్డు నియమ నిబంధనలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నేరేడుచర్ల ఎస్సై రవీందర్ మాట్లాడుతూ.. విద్యార్థులు బాధ్యతగా ఉండాలి రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించడంలో, రోడ్డు ప్రమాదాలు నివారించడంలో విద్యార్థులు ఆదర్శంగా, ప్రచారకర్తలుగా ఉండాలి అన్నారు. మానవ తప్పిదాల వల్ల అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవించి ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఏ ఒక్కరూ రోడ్డు ప్రమాదంలో ప్రాణం కోల్పోకూడదు అనేది పోలీస్ శాఖ లక్ష్యమని తెలిపారు. ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలతో సురక్షిత గమ్యం సాధ్యం అవుతుంది అన్నారు, డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడపవద్దు, మైనర్ డ్రైవింగ్ తో మీకు ఎదుటి వారికి ప్రమాదం సంభవిస్తుంది అన్నారు. రోడ్డుకు లెఫ్ట్ సైడ్ డ్రైవింగ్ ఆల్వేస్ రైట్ అని తెలిపినారు. మనం క్షేమంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలు సాధిస్తాం. రోడ్డు ప్రమాదాల్లో వికలాంగులు అయితే జీవితం వ్యర్థం అవుతుంది, లక్ష్యం ఆవిరౌతుంది. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో వాహనం నడిపే వారు వెనక కూర్చుని ఉన్నవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి, కార్లు పెద్ద వాహనాల్లో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలి అని కోరారు. మైనస్ డ్రైవింగ్ చేయడం వల్ల వాహనం నడిపేవారు ఇతరులు కూడా ప్రమాదంలో పడతారని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపకూడదని సూచించారు. అతివేగంగా వాహనాల నడపడం ప్రమాదం అన్నారు. ప్రతి వాహనానికి అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని వాహనదారుడు లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు సైబర్ నేరాలపై గంజాయి మహమ్మారి పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో ప్రగతి పాఠశాల ప్రిన్సిపల్ కొప్పుల భాస్కర్ రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీలత పోలీస్ సిబ్బంది మస్తాన్, శ్రీనివాస్ పోలీస్ కళాబృందం ఇంచార్జి యల్లన్న సభ్యులు గోపన్న, చారి, సత్యం, గురు లింగం, కృష్ణ, నాగార్జున, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు

## ఓ బీసీ లేసి తెలుసుకో పాట సిడి ఆవిష్కరించిన జూకంటి అనిల్

ఆలేరు ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి: యువకవి, రచయిత బైరపాక స్వామి రచించిన ఓ బీసీ లేసి తెలుసుకో ఇక మారదు భారతదేశం పాటను టంగుటూరు





సర్పంచ్ జూకంటి అనిల్ ఆవిష్కరించారు. శుక్రవారం స్థానిక గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నాగర్ కర్నూలు కుమ్మెర మల్లన్న జాతరలో మరణించిన 2 నెలల పసిపాప చిత్రపటానికి నివాళులు అర్పించి మాట్లాడారు. యువకవి, రచయిత బైరపాక స్వామి సమాజంలో జరుగుతున్న అన్యాయాల పట్ల తన కలంతో, గళంతో ఆధునిక సమాజానికి చైతన్యవంతంగా నిలవాలనీ ఓ బీసీ లేసి తెలుసుకో ఇక మారదు భారతదేశం అంటూ తన దృక్పథాన్ని పాట రూపకంగా తెలియజేయడం సంతోషం అన్నారు. అదే విధంగా మల్లన్న జాతరలో జరిగిన రజక కులాల మీద దాడిని, పసిపాప మరణాన్ని ఖండిస్తున్నానన్నారు. రోజుకింత సైన్స్ అభివృద్ధి చెందుతున్నా ఇంకా ఇవ్వాళ అగ్రకులం నాయకులమని చెప్పుకుంటూ కులపోరుల జాడలలో, కక్షలతో, కక్షసాధింపులతో సంఘంలో చలామణి కావడం దురదుష్ట కరమన్నారు. బాధిత కుటుంబంను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన వారి పట్ల చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బైరపాక కలం నుండి మరెన్నో ఆణిముత్యం వంటి పాటలు రావాలనీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో సభా అధ్యక్షత సీపీఐ సీనియర్ నాయకులు చెక్క వెంకటేష్ వహించగా, బీసీ సంఘం నాయకులు పేరపు రాములు, శ్రీ కళా తరంగిణి అధ్యక్షుడు చింతకింది రామానుజం, ఎర్ర జాన్సన్, బోడ శ్రీకాంత్, రామకృష్ణ, డాన్స్ మాస్టర్ సంగి వేణు, శ్రీను, శ్రీరాములు, ముల్లంగుల రవి, మహేందర్, బండ యాదగిరి, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మత ప్రచారం ఆరోపణ



**రాజంపేట ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో హోమియోపతి విభాగానికి చెందిన పద్మ అనే సిబ్బంది ఆసుపత్రికి వచ్చిన ప్రజలపై మత ప్రచారం నిర్వహిస్తున్నారని ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చే రోగులకు బైబిల్ చదవాలని, క్రైస్తవ మతంలోకి మారాలని సూచిస్తూ, తమ సమస్యలు తొలగిపోతాయని చెప్పుతున్నారని తెలిపారు. ఈ విషయంపై రాజంపేట హిందూ వాహిని ప్రతినిధులు శుక్రవారం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మిని కలిసి మెమొరండం సమర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో ఇలాంటి మత ప్రచారం చేయడం తగదని, సంబంధిత సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే, హోమియోపతి విభాగానికి చెందిన పద్మపై సరైన చర్యలు తీసుకోకపోతే జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మరియు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు హిందూ వాహిని ప్రతినిధులు వైద్యాధికారికి తెలిపారు.

# అంగన్వాడి, పాఠశాలలు, ఉపాధి పనుల పరిశీలన





**రాజంపేట ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని అరగొండ గ్రామంలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి, ఎంపీడీవో బాలకృష్ణ, ఉపసర్పంచ్ తుల రవి, ఏపివో శృతి, కార్యదర్శి లక్ష్మణ్ కలిసి గ్రామంలోని రెండు అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. అంగన్వాడి కేంద్రాలలో స్టాక్ నమోదు పుస్తకాలను పరిశీలించి, పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను తనిఖీ చేశారు. అలాగే కేంద్రాల్లో ఉన్న మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అదేవిధంగా గ్రామ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యా బోధన, హాజరు వివరాలను తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి పనులు నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామంలో ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలని, లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

### బోర్ మోటర్ మంజూరు

# పనులను ప్రారంభించిన సర్పంచ్

- రజక వీధిలో కల్వర్ట్ పనులు



**ఇందల్ వాయి : ( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి 27** ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామంలో పెద్ద హనుమాన్ వద్ద గురువారం ఉదయం నూతనంగా బోర్ మోటర్ పనులను గ్రామ సర్పంచ్ లోకాని గంగమణి గంగారం ప్రారంభించారు. రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి కృషితో మంజూరైన బోరు మోటర్ పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామంలోని రజకా సంఘం వీధి కల్వర్టు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఇట్టి కల్వర్టు పనులను చూసి రజక సంఘ సభ్యులు రూరల్ ఎమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోత్కూరి శ్రీనివాస్ గౌడ్. పంచాయతీ సెక్రెటరీ భరత్. వాళ్ల సభ్యులు కన్నయ్య. ఈశ్వర్. గంగ ప్రసాద్. నరసయ్య. నవీన్ గౌడ్. గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు,

### నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి

# మండల కేంద్రంలో చంద్రాయన్ పల్లిలో కోవత్తుల ర్యాలీ





**ఇందల్వాయి:ఫిబ్రవరి/27 (ప్రజా జ్యోతి)** కుల అహంకారుల చర్యలకు బలి అయిన బేబీ మౌనిక ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల నిరసన పనిచేస్తే మైల పడని దేవుడి గుడి మేము పూజలు చేస్తే మైల పడుతుందా? నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లిఖార్జున స్వామి జాతరలో అగ్ర కుల దాడి లో మరణించిన బేబీ మౌనిక కుటుంబానికి న్యాయం చేయాలని ఈ దుర్ఘటనకు కారకులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని , బాధితులకు న్యాయం జరగాలని. మరణించిన బేబీ మౌనిక ఆత్మ శాంతి కోసం కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరటి రఘు రజాకామండల అధ్యక్షుడు గంగాధర్ వీడీసీ చైర్మన్ నరసయ్య ఆశన్న మురళి యువతి యువకులు పాల్గొన్నారు.

### ఆబా కార్డు

# నమోదుకు ప్రజలు సహకరించాలి

- 30 సంవత్సరాలు ప్రతి ఒక్కరూ ఆబా కార్డుకు అర్హులు
- ఐదు లక్షల ఇన్సూరెన్స్ ను సద్వినియోగం చేసుకోవాలి
- ఏఎన్ఎం శారద



**ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ ) ఫిబ్రవరి. 27** ఇందల్వాయి మండల కేంద్రంలోని తీర్మానపల్లి సబ్ సెంటర్ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నేషనల్ హెల్త్ అథారిటీ,ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (అబా) కార్డును 30 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్డు పొందడం ద్వారా ఐదు లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను సేకరించడం జరుగుతుందని ఏఎన్ఎం శారద తెలిపారు. అలాగే ప్రజల ఆరోగ్యం పట్ల ఇంటింటికి తిరుగుతూ ప్రస్తుతం వేసవి కాలం ఉన్నందున ప్రజలు మురికి నీరు నిల్వ ఉండకుండా దోమలు లాంటివి ఇంట్లో బయట వాకిట్లో శుభ్రతను పాటించాలని ఆశ వర్కర్ జ్యోతి అన్నారు ఫ్రైడే గ్రేడే సందర్భంగా ఆశ వర్కర్ ప్రతి ఇంటికి తిరిగి శుభ్రతను పాటించాలని అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శారద. సెకండ్ ఏఎన్ఎం భానుప్రియ ఆశ వర్కర్లు పాశం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# జర ధేఖో ఏఈ సాబ్

- అయ్యవారిపల్లి సర్పంచ్‌కి తృటిలో తప్పిన ప్రాణాపాయం
- ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా
- గ్రామంలో విద్యుత్ సరఫరా పరిష్కరించే క్రమంలో విద్యుత్ ఘాతం
- వ్యవసాయ బావులకు, గ్రామానికి వేరువేరు ట్రాన్స్ఫార్మర్ల 2డిడిల చెల్లింపు
- డీడీలు చెల్లించి సంవత్సరం గడుస్తున్న పట్టించుకోని ఏఈ, డిఈ
- వీరి నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలయేది
- ఈ ఘటనపై విద్యుత్ అధికారులు స్పందిస్తారా లేదా
- అయ్యవారిపల్లి గ్రామాన్ని జిల్లాకి ఆదర్శంగా తీర్చాలన్నది ఆయన కళ



**కామారెడ్డి (ఆర్ సి) ఫిబ్రవరి 27 బిక్కనూరు (ప్రజా జ్యోతి)** నూతన పాలకవర్గం ఏర్పడ్డ రోజు నుండి గ్రామానికి, వ్యవసాయానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తూ... గ్రామాన్ని జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటూ గ్రామానికి సేవలు అందిస్తున్న జాల సత్యం. కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం అయ్యవారిపల్లి గ్రామ సర్పంచ్ జాల సత్యం గురువారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో గ్రామంలోనీ వ్యవసాయ భావుల వద్ద విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో... కొంతమంది వ్యక్తులతో కలిసి విద్యుత్ సమస్యను పరిష్కరించే క్రమంలో, వెంట వచ్చిన వారు వెళ్లిపోగా జాల సత్యం ఒక్కడే సమస్యను పరిష్కరిద్దామని ప్రయత్నిస్తున్న క్రమంలో వైరు కలిగి విద్యుత్ ఘాతం జరిగింది. విద్యుత్ ఘాతంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన సర్పంచ్ కాసేపటికి తేరుకొని గ్రామస్తులకు తెలియచేయగా వెంటనే వారు అత్యవసర చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మెడికేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటనను గురించి "ప్రజా జ్యోతి" పత్రిక విలేఖరికి ఫోను ద్వారా సమాచారం అందించాడు. గత సంవత్సరంలోనే వ్యవసాయ భావులకు, గ్రామానికి వేరువేరు ట్రాన్స్ఫార్మర్లను బిగించాలని డీడీలు చెల్లించామని, అయినప్పటికీ ఏ ఈ, డి ఈ లు స్పందించకపోవడంతో, ఇలాంటి ఘటన చోటు చేసుకుందని వాపోయాడు. ఈ ఘటనపై విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి నూతన ట్రాన్స్ఫార్మర్లు బిగించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశాడు. కొంతమంది గ్రామస్తులు మాట్లాడుతూ... సర్పంచిగా ఎన్నికైన నాటినుండి తన సొంత డబ్బుతో గ్రామానికి ఎంతో సేవ చేస్తున్నాడని, అందులో భాగంగా 9 మందికి వెయ్యి రూపాయల పెన్షన్ ఇస్తున్నాడని, నూతనంగా వివాహం చేసుకున్న వారికి తులం నర వెండితో పాటు 50 కిలోల బియ్యాన్ని ఇస్తూ, మరణించిన వారికి తన వంతు సహాయంగా 2500 అందిస్తున్న మనసున్న నేతకు ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరమని ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని నూతన ట్రాన్స్ఫార్మర్లు బిగించాలని వారు కోరారు.

# విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నుల వితరణ

- ఇంపాక్ట్ ప్రేరణ కార్యక్రమం





**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 27. (ప్రజాజ్యోతి)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అడ్లూరు ఎల్లారెడ్డిలో ఇంపాక్ట్ క్లబ్ కామారెడ్డి వారి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థుల కోసం ఇంపాక్ట్ ప్రేరణ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుబ్బాక శేఖర్ అధ్యక్షత వహించారు. ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి అధ్యక్షులు, అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామ పెద్దలు,మర్రి సదాశివ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే, ఇంపాక్ట్ క్లబ్ నేషనల్ అడ్వైజర్ నక్కా నవీన్,ఈ సంస్థ కార్యదర్శి గౌ. డాక్టర్ పల్స హరీష్ గౌడ్,సదాశివనగర్ మండల మెడికల్ ఆఫీసర్,పాఠశాల శ్రేయోభిలాషి మహమూద్‌విశిష్ట అతిథులుగా వేదికను అలంకరించారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు,9వ మరియు 10వ తరగతుల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు ప్రారంభ ఉపన్యాసంతో సభను ప్రారంభించారు. డాక్టర్ పల్స హరీష్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యంగా బాలికలు తీసుకోవలసిన పౌష్టికాహారం, తగిన శారీరక శ్రమ, సమృద్ధమైన విశ్రాంతి గురించి ఆరోగ్య సూత్రాలను వివరించారు. నేషనల్ అడ్వైజర నక్కా నవీన్ మాట్లాడుతూ, మైండ్ పవర్ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనదని, మైండ్ ట్రైనింగ్ ప్రాముఖ్యతను వివరిస్తూ, మంచి కలలు కనండి -- వాటిని సాకారం చేసుకోండి అని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రముఖ వ్యక్తులు కఠిన శ్రమతో ఉన్నత స్థాయికి చేరుకున్న ఉదాహరణలు తెలిపారు. ముఖ్య అతిథి మర్రి సదాశివ రెడ్డి మాట్లాడుతూ, నేటి ఆధునిక ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ, సెల్‌ఫోన్లలో పనికిరాని రీల్స్ చూసే బదులు సైన్స్, టెక్నాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు ఆధునిక సమాచారాన్ని అన్వేషించాలని సూచించారు. పరీక్షల పట్ల భయపడవద్దని, టైమ్ వేస్ట్ చేయకూడదని, ఫలితం గురించి ఆలోచించకుండా ప్రయత్నంపై దృష్టి పెట్టాలని కృష్ణబోధను గుర్తు చేశారు. అలాగే విద్యలో పోటీ తత్వం,బాధ్యతల నిర్వహణలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ అవసరమని, విద్యార్థులు అనవసర ఆకర్షణల వల్ల జీవితం పాడు చేసుకోవద్దని హితవు పలికారు. విద్యార్థులకు 3సి సూత్రం గురించి వివరించారు. ధ్యానం మరియు ప్రకృతి ప్రాముఖ్యతను కూడా తెలియజేశారు. అనంతరం, పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ పరీక్షా ప్యాడ్లు మరియు ప్రతి విద్యార్థికి రెండు పెన్నుల చొప్పున పంపిణీ చేయబడింది. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా పాఠశాల తెలుగు భాష ఉపాధ్యాయులు టి. వెంకటేశం వ్యవహరించారు. మహమూద్ విద్యార్థులకు "ఆల్ ది బెస్ట్" తెలియజేశారు. వందన సమర్పణతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

- 25 తులాల వెండి ఆభరణాలు దొంగతనం



**నాగిరెడ్డి పేట్, ఫిబ్రవరి27 (ప్రజాజ్యోతి):** తాళంవేసి ఉన్న ఇంటి తాళం పగుల గొట్టి చోరీ చేసి ఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని బొల్లారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం బొల్లారం గ్రామానికి చెందిన ధన్నారం దేవయ్య జీవనోపాధి కోసం హైదరాబాద్ జీవనం సాగిస్తున్నారు. ఈనెల 9న బొల్లారం గ్రామానికి వచ్చి తిరిగి హైదరాబాద్ వెళ్లగా, కాగా గురువారం రాత్రి బొల్లారం గ్రామానికి తిరిగి రావడంతో ఇంటితాళం విరగొట్టి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లోకి వెళ్లిచూడగా బీరువా అల్మారీని పగులగొట్టి అందులో ఉన్న 25 తులాల ఆభరణాలు దొంగిలించినట్లు గుర్తించారు. వెంటనే 100 కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి ఎస్సై భార్గవ్ గౌడ్ సిబ్బందితో కలిసి చేరుకొని ధన్నారం దేవయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి

# మండల కేంద్రంలో చంద్రాయన్ పల్లిలో కోవత్తుల ర్యాలీ



**ఇందల్వాయి:ఫిబ్రవరి/26 (ప్రజా జ్యోతి)** కుల అహంకారుల చర్యలకు బలి అయిన బేబీ మౌనిక ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల నిరసన పనిచేస్తే మైల పడని దేవుడి గుడి మేము పూజలు చేస్తే మైల పడుతుందా? నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లిఖార్జున స్వామి జాతరలో అగ్ర కుల దాడి లో మరణించిన బేబీ మౌనిక కుటుంబానికి న్యాయం చేయాలని ఈ దుర్ఘటనకు కారకులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని , బాధితులకు న్యాయం జరగాలని. మరణించిన బేబీ మౌనిక ఆత్మ శాంతి కోసం కొవ్వొత్తులతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరటి రఘు రజాకామండల అధ్యక్షుడు గంగాధర్ వీడీసీ చైర్మన్ నరసయ్య ఆశన్న మురళి యువతి యువకులు పాల్గొన్నారు

### రాష్ట్ర స్థాయి క్యారమ్‌లో

# జిల్లాకు మూడవ స్థానం

- క్రీడాకారులను అభినందించిన కలెక్టర్



**రామారెడ్డి ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి)** సిఎం కప్ లో భాగంగా రాష్ట్ర స్థాయిలో గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన క్యారమ్ పోటీలల్లో కామారెడ్డి జిల్లా నుండి పోటీలో పాల్గొని మూడవ స్థానంలో నిలిచి బెంజ్ మెడల్ ను సాధించిన రామారెడ్డి యువకులు పాముల ప్రణయ్,చింతల రాజు, పొట్టిగాటి జగదీష్, వీరిని ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అసిస్టెంట్ రెవెన్యూ కలెక్టర్ వి. విక్టర్, డివైఎస్ఓ రంగా, ఎస్ జి ఫ్ సెక్రెటరీ హీరలాల్, సలాం,లు జిల్లాకు మూడో స్థానం సాధించినందుకు ఘనంగా అభినందించారు.

# దర్పల్లి మండల కేంద్రంలో ఇంటర్ పరీక్షలు పూర్తి.



**దర్పల్లి: ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి)** దర్పల్లి మండల కేంద్రంలో గల జూనియర్ కాలేజ్ లొ 302 మంది పరీక్ష రాయాల్సి ఉండగా ముగ్గురు విద్యార్థులు హాజరు కాలేదు. ఆదర్శ కళాశాల లో 180 మందికి గాను ఒక్కరు హాజరు కాలేదు అంతా ప్రశాంతంగా జరిగిందని ప్రిన్సిపాల్ శ్రీనాథ్, ఆదర్శ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ లు తెలిపారు

# బాలికల సాధికారతపై అవగాహన




**కొండపాక, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):-** కుకునూర్‌పల్లి మండలంలోని పిఎంశ్రీ పాఠశాల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బాలికల సాధికారతపై శుక్రవారం రోల్ మాడల్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు పాల్గొన్నారు. ఫిజియోథెరపీ డాక్టర్ భవ్య మాట్లాడుతూ బాలికలు విద్య, క్రీడలు, సాంకేతిక రంగాల్లో ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఉన్న అడ్డంకులను అధిగమించి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, ఉన్నత విద్యావకాశాలు, ప్రభుత్వ పథకాల వినియోగం వంటి అంశాలపై మార్గదర్శనం ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎంఈఓ బచ్చలి సత్తయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు. బాలికలు తమ ప్రతిభను వెలికితీసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

## పరీక్షల భయాన్ని
# వీడి లక్ష్య సాధనగా సాగాలి

– వ్యక్తిత్వ వికాస నిపుణులు మామిడాల శ్రీనివాస్



**కొండపాక,ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):-** పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను సాధించాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మామిడాల శ్రీనివాస్ ఉద్బోధించారు. కుకునూరు పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పీఎం శ్రీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.పరీక్షల సమయంలో పాటించాల్సిన పద్ధతులు, సమయ నిర్వహణ, ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలి వంటి అంశాలపై విద్యార్థులకు సూచనలు అందించారు. పరీక్షలకు ముందు సరైన ప్రణాళిక, పునశ్చరణ విధానం, ఆరోగ్యకరమైన ఆహారం తగిన నిద్ర అవసరమని తెలిపారు. ఎంఈఓ బచ్చలి సత్తయ్య మాట్లాడుతూ ఎలాంటి కార్యక్రమాలు విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు సాఫీగా జరగాలి

– జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 27:** ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు. శుక్రవారం నర్సాపూర్ లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో జరుగున్న పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడు తూ..జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని,విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. త్రాగునీరు, విద్యుత్ సరఫరా,అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

– శిక్షణ పేరుతో నాటకం
– వార్డ్ మెంబర్ల గైర్హాజరుకు అధికారులే కారణం!





**ప్రజాజ్యోతి న్యూస్ సంగారెడ్డి జిల్లా కొండాపూర్:** మండల కేంద్రమైన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఐదు రోజుల వార్డ్ మెంబర్షిప్ శిక్షణ కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యానికి, అవ్యవస్థకు అద్దం పడుతోంది. శిక్షణ పేరుతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం పూర్తిగా దిక్కుతెలియని స్థితికి చేరింది. సరైన సమాచారం లేకపోవడం, ముందస్తు ఏర్పాట్లు చేయకపోవడం, సమయపాలన లోపించడం వంటి కారణాలతో వార్డ్ మెంబర్లు పెద్ద సంఖ్యలో గైర్హాజరయ్యారు. దీనికి పూర్తి బాధ్యత అధికారులదేనని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శిక్షణ పేరుతో కేవలం బిల్లులు వేసుకుని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే లక్ష్యంగా అధికారులు వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజల సమస్యలను గాలికి వదిలేసి, మీటింగ్ ఉందని, ఫైల్ పని ఉందని, పై అధికారుల ఆదేశాలున్నాయని ఏదో ఒక సాకు చెప్పి బాధ్యతల నుంచి తప్పించుకోవడం పరిపాటిగా మారిందని మండిపడ్డారు. గ్రామాల అభివృద్ధి కోసం, ప్రజల సేవ కోసం పని చేయాల్సిన అధికారులు తమ స్వార్థ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తూ వ్యవస్థను అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి నిర్లక్ష్య ధోరణి కొనసాగితే ప్రజా ఆగ్రహం ఉప్పొంగక తప్పదని హెచ్చరించారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని గౌరవప్రదంగా, ప్రయోజనకరంగా నిర్వహించాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన కలెక్టర్‌కు
# శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవోలు



**మెదక్ (ప్రజాజ్యోతి )** మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రతిమాసింగ్ ను టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూల మొక్కతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా పని చేసినప్పుడు సహకరించిన ఉద్యోగులు మునుముందు కూడా అదే విధంగా ప్రభుత్వ యంత్రాంగం ఉద్యోగులు సహకరించి జిల్లా అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా సహాధ్యక్షులు ఇక్బాల్ పాషా, ఉపాధ్యక్షులు పజాలుద్దీన్, రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు శంకర్, శివాజీ, కిరణ్ కుమార్, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు సతీష్, పంచాయతీ కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంతోష్, చంద్రహాస్, సహ అధ్యక్షుడు శ్రీకాంత్, స్వాతి తదితర ఉద్యోగులు ఉన్నారు.

# అదనపు బస్సులు ప్రారంభం

– బస్సుల ప్రారంభంతో ప్రజల హర్షం – పూర్తిస్థాయి బస్సు డిపోకు కృషి
– త్వరలోనే డిపోలో నెలకొన్న గుంతలను పూడుస్తాం












**దుబ్బాక ప్రతినిధి ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):-** రవాణా సౌకర్యం మెరుగుపడినప్పుడే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని దుబ్బాక డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షులు మాడబోయిన శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం రోజున దుబ్బాక బస్ డిపోలో నూతనంగా రెండు బస్సులను అదనపు రోడ్లకు కేటాయించడం జరిగింది. ఉదయం 5 గంటల 45 నిమిషాలకు దుబ్బాక నుండి ముస్తాబాద్ సిరిసిల్ల మీదుగా వేములవాడకు ఒక బస్సు మూడు ట్రిప్పులు చేస్తుందని వారు తెలిపారు. మరో బస్సు దుబ్బాక నుండి కాజీపూర్ మీదుగా చేగుంట నుండి సిద్దిపేట వరకు మూడు ట్రిపుల్ చేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేకంగా ఈ రెండు రూట్లకు బస్సులు నడుపుతున్న అధికారులకు సహకరించిన ప్రజాప్రతినిధులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బస్సులో ప్రయాణించి అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా దుబ్బాక డిపోను పూర్తిస్థాయిలో తీసుకోవచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం ఒకరినొకరు స్వీట్లు పంపిణీ చేసుకొని సంతోషం వ్యక్తం చేసుకున్నారు. – బస్సులో ప్రయాణం చేసిన కౌన్సిలర్‌లు నూతనంగా ప్రారంభమైన వేములవాడ బస్సులో ఉదయం తెల్లవారుజామున మున్సిపల్ వైస్ చైర్మన్ ఆస సులోచన స్వామి , 16 వ వార్డ్ కౌన్సిలర్ దేవుని రాజు ,17 వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ చాందుమియా,14 వ వార్డ్ కౌన్సిలర్ బండి శ్రీలేఖ రాజు తదితరులు ప్రయాణించారు. ఆర్టీసీ బస్సు డిపోను సందర్శించిన కౌన్సిలర్ లుశుక్రవారం రోజున నూతన రెండు బస్సులు ప్రారంభించిన తర్వాత ఆర్టీసీ డిపోను కౌన్సిలర్ లు పరిశీలించారు. ఆర్టిసి డిపో పూర్తిగా గుంతల మయంగా ఉందని చిన్న చినుకు పడితే బురదతో నిండిపోయి బస్సుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్నారు. త్వరలో జరిగే మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో దుబ్బాక బస్ డిపో లో మనం పోయించేందుకు ప్రత్యేక నిధుల కోసం తీర్మానం చేస్తామని డిపో అధికారులకు సూచించారు. వెంటనే అధికారులు కౌన్సిలర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ఫోరమ్ నాయకులు మార్గల రాజేష్,చారి ,రాజేష్ మహిళా నాయకురాలు కొట్టే ఇందిరా, దుబ్బాక పట్టణ వ్యాపారవేత్త చింత శ్రీనివాస్, పేపర్ ఏజెన్సీ సోమా రవి, తదితరులు పాల్గొన్నారు.

# చెత్తతో కూరుకుపోయిన డోనర్స్ రూములు

– దుర్వాసనలోనే భక్తుల బస – పట్టించుకోని అధికారులు – భక్తుల ఆవేదన





**కొమురవెల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):-** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తులకు కల్పించిన డోనర్స్ రూముల పరిస్థితి దారుణంగా మారింది. రూముల వెనుక భాగంలో చెత్త చెదారం పేరుకుపోవడంతో తీవ్రమైన దుర్వాసన వ్యాపించి, భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. పరిశుభ్రత లేకపోవడంతో దేవాలయానికి వచ్చిన యాత్రికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం సుమారు రూ.20 కోట్లకు పైగా ఆదాయం సమకూరుతున్నప్పటికీ, కనీస సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని భక్తులు ఆరోపిస్తున్నారు. "కోర మీసాల రాయుడు"గా భక్తుల కొంగుబంగారంగా వెలుగొందుతున్న మల్లన్న దేవాలయంలో ఈ స్థాయి నిర్లక్ష్యం ఎందుకని వారు ప్రశ్నిస్తున్నారు.బాత్రూంలకు డోర్లు లేవు... నీటి సదుపాయం లేక ఇబ్బందిడోనర్లు నిర్మించిన గదుల్లో బాత్రూంలకు డోర్లు లేకపోవడం, నీటి సరఫరా సరిగా లేకపోవడం వల్ల మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రూముల వెనుక చెత్త పేరుకుపోవడంతో దోమలు, పురుగులు పెరిగి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు చేసినా స్పందన లేదు ఈ సమస్యలపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదని భక్తులు చెబుతున్నారు. ఆలయ సిబ్బంది సమయపాలన పాటించకపోవడం, ఇష్టానుసారంగా వ్యవహరించడం వల్ల సమస్యలు మరింత పెరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. లక్షల్లో జీతాలు తీసుకుంటున్నప్పటికీ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించే అధికారులు కరువయ్యారని విమర్శిస్తున్నారు.దేవాదాయ శాఖ జోక్యం అవసరందేవాదాయ శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి అద్దె గదుల్లో పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.రూముల వెనుక భాగంలో పేరుకుపోయిన చెత్తను తొలగించిబాత్రూంలకు డోర్లు అమర్చడంనీటి సరఫరా సక్రమంగా కల్పించినిరంతర శుభ్రత పర్యవేక్షణ చేసిఇలాంటి చర్యలు తీసుకుంటేనే భక్తులకు ఇబ్బందులు తీరుతాయని వారు అంటున్నారు. పుణ్యక్షేత్రానికి వచ్చే వేలాది మంది భక్తుల సౌకర్యం దృష్ట్యా అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారా? లేక ఇదే పరిస్థితి కొనసాగుతుందా? అనేది ఇప్పుడు ప్రశ్నగా మారింది.

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

– అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి



**కొమురవెల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):-** రైతులకు బకాయి ఉన్న రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని, ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి పంట నష్ట పరిహారం అందించాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుడు బద్దిపడగ కృష్ణారెడ్డి అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా నిధుల కోసం రైతులు మూడు నెలలుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఎన్నికల వరకు హామీలు ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుతం రైతులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులు అప్పులు తెచ్చి పంటలు సాగు చేసి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వడ్డీలు చెల్లించలేక పెట్టుబడులు పెట్టలేని పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత, మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతు భరోసా నిధులు విడుదల చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని ఆరోపించారు.ఇటీవల అకాల వర్షాలతో మొక్కజొన్న, కూరగాయ తోటలు, ప్రొద్దుతిరుగుడు తదితర పంటలు జిల్లావ్యాప్తంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అధికారులు వెంటనే పంట నష్టం సర్వే నిర్వహించి నష్టపోయిన రైతులకు తగిన పరిహారం చెల్లించాలని, రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను ఏకం చేసి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి తాడూరి రవీందర్‌తో పాటు నాయకులు తేలు ఇస్తారు, నీల బిక్షపతి, తాడూరి మల్లేశం, నరేష్, ప్రశాంత్ బాబు, బక్కెల్లి బాలకిషన్, తాడూరి భరత్, కాగిత బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తునికిలో రోడ్డు భద్రతపై అవగాహన

– సీఐ జాన్ రెడ్డి



**కౌడిపల్లి, ఫిబ్రవరి 27:** తునికిలో ఎంజెపిటిబిసి డబ్ల్యూఆర్ స్కూల్ ఢ జూనియర్ కాలేజ్ లో శుక్రవారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి నర్సాపూర్ సీఐ జాన్ రెడీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించడం తప్పనిసరి అని సూచించారు. అధిక వేగంతో వాహనం నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం ప్రమాదకరమని హెచ్చరించారు. పాదచారులు జీబ్రా క్రాసింగ్ వద్దనే రోడ్డు దాటాలని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో పరస్పర చర్చ నిర్వహించి సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ హరిబాబు, ఏటీపీ జాన్ వెస్లీ, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ



**మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 27 :** మెదక్ జిల్లా5 నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రతిమ సింగ్ ని శుక్రవారం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అభివృద్ధి కార్యక్రమాల అమలులో జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్‌కు మొక్కను అందజేశారు.

# ప్రజావాణి ఫిర్యాదుపై చర్య

– రైస్ మిల్ సీజ్

**కొండపాక ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):-** మండలంలోని బందారం గ్రామంలో నివాస గృహాల మధ్య, హనుమాన్ దేవాలయానికి ఆనుకుని అనుమతులు లేకుండా నడుస్తున్న రైస్ మిల్‌ను అధికారులు సీజ్ చేశారు. మిల్ వల్ల ధూళి, శబ్ద కాలుష్యంతో ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పంచాయతీ తీర్మానం, పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన రాకపోవడంతో 29-12-2025న ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. తాజాగా అధికారులు సర్వే చేసి అనుమతులు లేవని నిర్ధారించి శుక్రవారం మిల్లును మూసివేశారు. ఈ చర్యపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# తాండూరు అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

**– బీఆర్ఎస్ నాయకులను ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అక్బర్**



**బాబాయాలాల్ ఫిబ్రవరి 27 ప్రజాజ్యోతి :** ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు అభివృద్ధిలో దూసుకుపోతుంటే ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని యాలాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు అక్బర్ బాబా అన్నారు. బుయ్యని సోదరులపై బీఆర్ఎస్ యాలాల మండల నాయకులు చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. యాలాల వార్డు సభ్యుడు ఉమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగయ్య, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షుడు బుర్ణపురి నర్సిములు, కార్యదర్శి అహ్మద్, నాయకులు గొల్ల శ్రీనివాస్, జోగు నర్సిములుతో కసి విలేకరుల సమావేశాన్ని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక మతి లేకుండా మాట్లాడుతున్నారన్నారు. డబుల్ బెడ్ రూమ్ ల పేరిట ఇసుక అక్రమ రవాణాకు పాల్పడింది బీఆర్ఎస్ నాయకులని అన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఇంటి నిర్మాణానికి టిప్పర్లతో ఇసుకను అక్రమంగా తరంచుకుపోయిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆర్బీఓఎల్ కంపెనీ తరపున ప్రతి ఏడాది రూ.3 లక్షల రూపాయలను భారత సైన్యానికి కేటాయిస్తున్న ఎమ్మెల్యే సోదరులపై నిందలు వేయడం తగదు అన్నారు ఇటువంటి ఇటువంటి ఆరోపణలు చేయడం పట్ల తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు టిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అక్బర్ బాబా ఈ సందర్భంగా హెచ్చరించారు.

# వికారాబాద్‌లో రబీ వరి ధాన్యం సేకరణకు విస్తృత ఏర్పాట్లు

**– జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి**



**వికారాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** రబీ సీజన్ 2025–26కు సంబంధించి వరి ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేటులోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో రబీ సీజన్ వరి ధాన్యం సేకరణపై కార్యాచరణ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేసిన 129 వరి ధాన్యం సేకరణ కేంద్రాలను అధికారులు స్వయంగా సందర్శించి మౌలిక సదుపాయాలు సమకూర్చాలని సూచించారు. ప్రతి సేకరణ కేంద్రంలో తూనికల సామాగ్రి, టార్పాలిన్లు, గన్నీ సంచులు, తేమ కొచే యంత్రాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు తీసుకువచ్చే ధాన్యం సకాలంలో కొనుగోలు చేసి, నిల్వ సమస్యలు తలెత్తకుండా వెంటనే మిల్లులకు తరంచే విధంగా సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అంచడమే లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం, జిల్లా సహకార అధికారి నాగార్జున, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, లీడ్ బ్యాంక్ మేనేజర్ యాదగిరి, జిల్లా తూనికలు–కొలతల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో భూమి పూజ





**ఉప్పల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** మల్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించబడిం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈటల రాజేందర్ బండారి లక్ష్మారెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధే సమాజ పురోగతికి మూలాధారం అని పేర్కొన్నారు ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు విద్యార్థులకు మెరుగైన వాతావరణంలో విద్య అంచాలనే లక్ష్యంతో ఈ నిర్మాణ పనులు చేపట్టడం అభినందనీయమని తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి టెక్నిప్ఎఫ్ఎంసీ సంస్థ స్పాన్సర్‌గా వ్యవహరించగా, హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ భాగస్వామిగా ఉం. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాస్ రెడ్డి మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత వ్యాపార రంగాల్లో రాణించాలి

**– బీజేపీ రాష్ట్ర నాయకులు బోయిని మహేష్ యాదవ్**



**శేరింగంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) :** హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మాధవనగర్ లో సోదరుడు లింగరాజు నూతన ఆర్మీ నంబర్ వన్ ఫోమ్ వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగిం. ఈ ప్రారంభోత్స వంలో ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొని వారి చేతుల మీదుగా వాషింగ్ సెంటర్ ను ప్రారంభించడం జరిగిం. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన వ్యాపార రంగంలోకి అడుగుపెట్టిన ఈ యువకుడిని ఆశీర్వంచి, ఆదరించాలని ప్రజలను కోరారు. రాబోవు రోజుల్లో యువత వ్యాపార రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, జానీ, నాయుడు, దేవేందర్ దాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.





**ప్రతి ప్రాణం విలువైనదే, రోడ్డు భద్రతలో నిర్లక్ష్యం ప్రాణాంతకంపరిగిలో**

# 'అరైవ్-అలైవ్' అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా ఎస్పీ స్నేహ







**మెహ్రాపరిగి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర డీజీపీ రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'అరైవ్ – అలైవ్' కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని శారద గార్డెన్స్‌లో భారీ రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా హాజరై, కొడంగల్ చౌరస్తా నుండి శారద గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించి, ఇట్టి అవగాహనా కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిగి సబ్ డివిజన్ పరిధిలోని వివిధ రవాణా సంఘాలకు చెందిన డ్రైవర్లకు ప్రముఖ కంటి ఆసుపత్రి మాక్స్ విజన్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోడులను పంపిణీ చేశారు. డ్రైవర్ల ఆరోగ్య సంరక్షణే రహదారి భద్రతకు మూలమని ఈ సందర్భంగా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సదస్సులో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి పౌరుడు క్షేమంగా తన గమ్యస్థానానికి చేరుకోవాలనే లక్ష్యంతోనే 'అరైవ్– అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు అనాథలవుతున్నాయని, ముఖ్యంగా వృత్తిపరమైన డ్రైవర్లు తమ ఆరోగ్యం పట్ల, ముఖ్యంగా కంటి చూపు పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "నిద్రలేమి, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం అలాగే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడమే మెజారిటీ రోడ్డు ప్రమాదాలకు కారణం. వాహనం నడిపే సమయంలో క్రమశిక్షణ పాటిస్తే మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలము" అని డ్రైవర్లను ఉద్దేశించి తెలిపారు. కంటి చూపులో లోపాలు ఉన్న డ్రైవర్లకు ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని, అందువల్ల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, సూచించిన కళ్లజోడులను తప్పనిసరిగా వినియోగించాలని ఎస్పీ కోరారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయడంతో పాటు, వాహనాలకు రిఫ్లెక్టర్ స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ భారీ అవగాహన కార్యక్రమంలో ఆటో, కార్, బస్సు, లారీ తోపాటు హెవీ వెహికల్ డ్రైవర్ యూనియన్ సభ్యులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువతతో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. డ్రైవర్లతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, మునిసిపల్ చైర్పర్సన్ కుడుముల రజిత వేంకటేష్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, పరిగి తహసీల్దార్ వెంకటేశ్వరి, సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పరిగి ఆర్టీఓ వీరేందర్ నాయక్, పరిగి ఆర్టిసి, డియం, కృష్ణమూర్తి, జిల్లా పోలీస్ ప్రెసిడెంట్ ఆశోక్, పరిగి సబ్ డివిజన్ ఎస్.ఐ లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**బషీరాబాద్ నవాంద్గి రైల్వే స్టేషన్‌లో**

# హుబ్లీ ట్రైన్ నిలుపుదల సంతోషకరం

**– జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ కొండ విశేష రెడ్డి – తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి**









**బషీరాబాద్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలంలో నవాంద్గీ రైల్వే స్టేషన్‌లో హుబ్లీ ట్రైన్ నిలుపుదల కార్యక్రమంలో భాగంగా స్థానిక పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి గారోతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి జెండా ఊపి హుబ్లీ ఎక్స్ప్రెస్ రైలును ప్రారంభించడం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఈ నిర్ణయం చాలా సంతోషకరమైన విషయమని,గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడి నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు మరియు స్థానిక ప్రజలందరి చిరకాల కోరిక హుబ్లీ ట్రైన్ బషీరాబాద్ లో నిలువాలని ఉండేదని నేటితో ఆ కోరిక నేరవేరిం తెలంగాణలోనే మారుమూల ప్రాంతంగా, కర్ణాటక సరిహద్దుకు ఆనుకుని ఉన్న బషీరాబాద్ మండల ప్రజలకు ఈ నిర్ణయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుం. ఇక్కడి ప్రజలు ఎక్కువగా తమ కష్టం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ముఖ్యంగా బషీరాబాద్ మరియు పరిసర గ్రామాల ప్రజలు రాష్ట్ర రాజధాని హైదరబాద్ వెళ్లేందుకు ఇబ్బందులు ఉండేవి, ఇప్పుడు హుబ్లీ ట్రైన్ నిలుపుదలతో ప్రయాణికులకు సౌకర్యం పెరగడంతో పాటు సమయం మరియు ఖర్చు కూడా ఆదా అవుతుం. ఈ రైలు నిలిపివేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికీ తెలుసుకెళ్ళి ప్రత్యేకంగా ప్రయత్నాలు చేశాను. అలాగే ఈ విషయాన్ని కేంద్ర స్థాయిలో ముందుకు తీసుకెళ్లిన స్థానిక ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు చాలా సంతోషంగా ఉందని అన్నారు. హుబ్లీ ట్రైన్ నిలుపుదలతో బషీరాబాద్ ప్రాంతం అభివృద్ధి దిశగా మరో ముందడుగు వేసిందని చెప్పవచ్చు అదేవిధంగా ఇక్కడ ఉన్న స్థానిక ప్రజలకు ప్రయాణికులకు,రవాణా భారం తగ్గడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుం అన్నారు ఈ సందర్భంలో చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నవాంద్గీ రైల్వే స్టేషన్లో ఉబ్లీ ఆపడం నా వంతు అయిపోయిం, ఇక మిగిలిం బషీరాబాద్ మండల ప్రజలది స్థానికుల ది బాధ్యత మీదే అని అన్నారు. రోజు ప్రయాణించేవారు తప్పకుండా టికెట్స్ పాసులు తీసుకొని అన్నారు. నా మీద నమ్మకం ఉంచినందుకు బషీరాబాద్ ప్రజలకు ధన్యవాదాలు అని అన్నారు. బషీరాబాద్ మండల ప్రజలకు ఎంతో అవసరమైన పని చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అశ్విని వైష్ణవి, వి సోమన్న, ఎస్ సి ఆర్ అధికారులు జిఎం శ్రీవాత్సవ, బిజిఎం ఉదయనాథ్, కిరణ్, సిపిఆర్ఓ శ్రీధర్ వీరందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు అని ఎంపీ అన్నారు. ఘనంగా స్థానికులు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యేబుయ్యాని మనోహర్ రెడ్డికి శాలువా పూలమాలతో స్థానికులు సన్మానించడం జరిగింఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వేంకటేష్ మహారాజ్, మర్కెట్ కమిటీ చైర్మన్ మాధవ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్,మాజీ జడ్పీటీసీ రాకేస్ మహారాజ్,సొసైటి మాజీ చైర్మన్ వెంకట్ రాం రెడ్డి,సొసైటి మాజీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసద్,మాజీ మర్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, బాల్ రెడ్డి, యు రమేష్ ఆర్ఎంపీ డాక్టర్ జయరాం చారి, రాజు కులకర్ణ, శంకర్ స్వామీజీ, పోలీస్ సిబ్బం ఎస్ఐ నుమాన్ అలీ పలు గ్రామల సర్పంచ్లు యువకులు స్థానిక నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ప్రారంభం

**బొల్లారం డౌటన్ బజార్ స్నేహ ఎన్‌క్లేవ్ కాలనీలో ఆరోగ్యానికి కొత్త అడుగు**





**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి):** నవ కంటోన్మెంట్ నిర్మాణ బాటలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చేపట్టిన కాలనీల పర్యటన ఫలితంగా బొల్లారం డౌటన్ బజార్ స్నేహ ఎన్‌క్లేవ్ కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయబడింది. కాలనీ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలన్న స్థానికుల విజ్ఞప్తిని ఎమ్మెల్యే సానుకూలంగా స్వీకరించి, వెంటనే అంచనాలు సిద్ధం చేయించి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పనులను పూర్తి చేయించారు.

శుక్రవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఓపెన్ జిమ్‌ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలు, బస్తీలలో ప్రజల సమస్యలను తెలుసు కుని "నవ కంటోన్మెంట్ నిర్మాణ బాట" ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. కాలనీ వాసులందరూ ఓపెన్ జిమ్ సదుపా యాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంటిలిజెన్స్ ఎయస్పీ వాసుదేవ రెడ్డి, కాలనీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నన్ నర్సింహన్, వేణుగోపాల్ రెడ్డి, కదిర్వన్, అరవింద్, బాలరాజు, రామ్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్**





**ఉప్పల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** రామంతపూర్ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు రామంతపూర్ రాజేంద్రనగర్ లో పత్తి గ్ల దోమల పొగ కొట్టడం జరిగింది ఈ సందర్భంగా రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ ప్రజారోగ్య కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు రామంతపూర్ డివిజన్ ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతున్న యువ నాయకుడు మహమ్మద్ రఫీక్‌ను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రుద్రాల నరసింహా రాజేంద్రనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రవీణ్ బొక్క సురేష్ మొగి లింగం, ఆదినారాయణ గౌడ్ ఎండి నయీమ్ కాశమల్ల శంకర్ రాకేష్ మహేందర్ జంగయ్య శ్రీనివాస్ పప్పు గణేష్ గౌతమ్ ఎండీ షకీల్ సూరి, ఐకాన్ ఎండి మతిన్, స్వామి మధు, సుధాకర్, సాయి, బాలు, ఎండి జహంగీర్, తదితరులు పాల్గొన్నారు.

# తీపరిగి మున్సిపాలిటీలో నేడు బిఎల్ఓ, బిఎల్ఏల సన్నాహక సమావేశం

**పరిగి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం అలాగే జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పరిగి మున్సిపల్ పరిధిలో రాబోయే ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం నేపథ్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవల్ ఆఫీసర్లు (బిఎల్ఓ), బూత్ లెవల్ ఏజెంట్లు (బిఎల్ఏ) కోసం సన్నాహక సమావేశం నేడు (ఫిబ్రవరి 28 శనివారం) మధ్యాహ్నం 3.00 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ మేరకు వికారాబాద్--54 పరిగి నియోజకవర్గం ఎన్నికల నమోదు అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రకటన విడుదల చేశారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల గుర్తింపు, ఫారాల పంపిణీ, పోలింగ్ కేంద్రాల పునఃవ్యవస్థీకరణ వంటి అంశాలపై చర్చించనున్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

**చేసిన ఆకుల మహేందర్ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** ఉప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రభుత్వ పాఠశాల లో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్.సీనియర్ నాయకులు సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివిమంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులు గురువులు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వాలి


**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కల్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**ఉప్పల్ ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి :** ఉప్పల్ మునిసిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెంన 151 కల్యాణ లక్ష్మి షా ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ పూల్ సింగ్ చౌవన్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖాటూ శ్యామ్ బాబా జయంతి వేడుకలు

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మిరియాల ప్రీతమ్**



**శేరింగంపల్లి, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి) :** ఖాటూ శ్యామ్ బాబా జయంతి సందర్భంగా చందానగర్‌లోని గాంధీ స్టాట్యూ రోడ్ వద్ద నిర్వహించిన భక్తి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ... ఖాటూ శ్యామ్ బాబా ఆశీస్సులతో ప్రజల జీవితాల్లో శాంతి, సౌఖ్యం, విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలిచే దేవుడిగా శ్యామ్ బాబా విశ్వాసాన్ని మరింత బలపరుస్తారని తెలిపారు. అలాగే, భక్తులతో కలిసి జయంతి వేడుకల్లో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని,సమాజంలో ఆధ్యాత్మికత మరియు సానుకూల భావన పెంపొందేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించగా,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అజిత్,పరదేశి నాయుడు, భాటియా,వెంకటేష్, మధు,పలువురు భక్తులు, స్థానిక నాయకులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 27( ప్రజాజ్యోతి ):



కరీంనగర్ జిల్లా నూతన కలెక్టర్ గా చిత్రా మిశ్రా శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చిత్రా మిశ్రాను కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, ఏవో సుధాకర్ , పలువురు జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 27 ( ప్రజాజ్యోతి ):



కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా శుక్రవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు.

## మద్దికుంటలో ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ

ముస్తాబాద్, ఫిబ్రవరి 27( ప్రజా జ్యోతి ): మద్దికుంట గ్రామంలో ఈరోజు బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు కదిరే తిరుపతి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారులందరికీ ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేశారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే మద్దికుంట గ్రామ సర్పంచ్ దొంకుల రాజమళ్ళవ్వ, ఉపసర్పంచ్ జింక మల్లేశం, మాజీ ఎంపీపీ శరత్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హన్మంత్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ, కరికే దాసు, తాండ్ర రాంగోపాల్, అనిల్, వేణు మరియు బీజేపీ కుటుంబ శ్రేణులు పాల్గొన్నారు. ప్రముఖులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం మరియు సంక్షేమం కోసం ఉజ్వల యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని, గ్రామీణ ప్రాంతాల్లో గ్యాస్ వినియోగం పెరగడం వల్ల పొగరహిత వంటగదులు సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి మరియు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు బంగారు "భవిత"

చొప్పదండి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి): చొప్పదండి జెడ్పిహెచ్ఎస్ పరిధిలోని "భవిత" కేంద్రం ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బంగారు భవితను అందిస్తోంది. ప్రత్యేక పిల్లలకు సమాన అవకాశాలు లభించేందుకు ఒక ఆశాజ్యోతి లా పనిచేస్తున్నది. సమాజ ప్రగతిని కొలిచేది ఎత్తైన భవనాలు కాదు. అతి బలహీనుల పట్ల చూపే బాధ్యతే అసలైన అభివృద్ధి. ఈ సూత్రానికి నిలువెత్తు నిదర్శనంగా చొప్పదండి జడ్పిహెచ్ఎస్ లో కొనసాగుతున్న భవిత సెంటర్ నిలుస్తుంది. సాధారణ విద్యా వ్యవస్థలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఎన్నో అవరోధాలు ఎ దుర్కొంటున్నారు. మాట్లాడడంలో లోపాలు, నేర్చుకునే సామర్థ్యంలో తేడాలు, శారీరక పరిమితులు ఇవన్నీ వారి ప్రతిభను కుంచించే అంశాలుగా మారుతున్నాయి. అటువంటి పరిస్థితుల్లో భవిత సెంటర్ వారి జీవితాల్లో ఆశా దీపంలా మారింది. చొప్పదండి మండలంలో మొత్తం 64 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉండగా, భవిత సెంటర్లో 21 మంది పిల్లలు రెగ్యులర్గా హాజరవుతున్నారు. భవిత కేంద్రంలో ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు (ఐ ఈ ఆర్ పి ) పి. శ్రీనివాస్, డి. పద్మలు పిల్లల సామర్థ్యాలను గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా బోధన అందిస్తున్నారని జడ్పీహెచ్ఎస్ (బాలురు) ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. మాట అభివృద్ధి ,కదలికల మెరుగుదల, మానసిక ధైర్యం పెంపొందించే కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని నాటుతున్నాయి. ఫిజియోథెరపీ, హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్, స్టైఫండ్, రవాణా సౌకర్యం తదితర కార్యక్రమాలు కూడా పిల్లల తల్లిదండ్రులను ఆకట్టుకుంటున్నాయి. సాధారణ తరగతులతో సమన్వయంగా సాగుతున్న ఈ శిక్షణ వల్ల వారు సమాజంలో వెనుకబడిన వర్గంగా కాకుండా సమాన హక్కులున్న పౌరులుగా ఎదుగుతున్నారు. భవిత సెంటర్ మరో విశిష్టత తల్లిదండ్రులలో కలిగిస్తున్న నమ్మకం. గతంలో తమ పిల్లల భవిష్యత్తుపై ఆందోళనతో ఉన్న కుటుంబాలు, ఇప్పుడు ఆశతో పాఠశాల వైపు నడుస్తున్నాయి. పిల్లలలో మార్పు కళ్ళముందే కనిపిస్తుండటమే ఇందుకు కారణం. అయితే ఇంత మంచి ప్రయత్నం ఇక్కడితో ఆగిపోకూడదు. భవిత సెంటర్లకు మరింత మౌలిక సదుపాయాలు ఆధునిక పరికరాలు, నిపుణులైన సిబ్బంది అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. భవిత కేంద్రాలు బలోపేతం కావాలంటే ప్రభుత్వం విద్యాశాఖ సమాజం సమిష్టిగా ముందుకు రావాల్సిన అవసరం ఉంది. ప్రత్యేక అవసరాల పిల్లలపై ఖర్చు చేయడం వ్యయం కాదని, అది రేపటి సమాజంపై పెట్టుబడి అని, ఆ పెట్టుబడికి చొప్పదండి జడ్పిహెచ్ఎస్ భవిత సెంటర్ ఒక ఉదాహరణగా నిలుస్తున్నదని పలువురు వ్యాఖ్యానించారు.




# ఇండ్లు కట్టడంలో మోదీ పోటీ.. కూల్చివేతల్లో కాంగ్రెస్ పోటీ

### కూల్చివేతలు తప్ప కాంగ్రెస్ సాధించిందేమిటి?

### రైతు భరోసా ఎందుకు జమ కాలేదు?

### కాళేశ్వరం అవినీతి విచారణకు లేఖ రాయాలి

### కాంగ్రెస్ - మజ్లిస్ రెండూ ఒక్కటే

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 27( ప్రజాజ్యోతి ) కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "పేదల కోసం ఇండ్లు కట్టడంలో ప్రధాని నరేంద్రమోదీ పోటీ పడుతుంటే... పేదల ఇండ్లను కూల్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోటీ పడుతోంది" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కరీంనగర్ నగరంలోని 51వ డివిజన్లో రూ.16 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆరోపించారు. "నానా కష్టాలు పడి పేదలు ఇండ్లు కట్టుకుంటే వాటిని కూల్చడం దుర్మార్గం. రేవంత్ తీరు మారకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రజలే కూల్చేస్తారు" అని హెచ్చరించారు.మున్సిపల్ ఎన్నికల అనంతరం 'రైతు భరోసా' వేస్తామని సీఎం ప్రకటించారని గుర్తుచేస్తూ, ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో నిధులు జమ కాలేదని ప్రశ్నించారు. మూడు వాయిదాలుగా కలిపి రూ.27 వేల కోట్లు రైతులకు బాకీ ఉన్నాయని తెలిపారు. తక్షణమే రైతు భరోసా చెల్లించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో కలిసి పోటీ చేశాయని, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. సీఎం గతంలో చేసిన వ్యాఖ్యలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని గతంలో ఆరోపణలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు విచారణకు ముందుకు రావాలని కోరారు. అవసరమైతే కేంద్రం విచారణ చేపట్టేందుకు సిద్ధంగా ఉందని, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయాలని సూచించారు.51వ డివిజన్లో వర్షాకాలంలో సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో డ్రైనేజీ పనులు చేపట్టామని తెలిపారు. కేంద్ర నిధులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువస్తామని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధే లక్ష్యమని, అన్ని పార్టీల నేతలు కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ భండారి వేణు తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ జిల్లా ఆస్పత్రికి కేంద్ర నిధులే ఊపిరి

### కేంద్ర మంత్రి బండి సంజయ్ –సిఎస్ఆర్‌తో ఆధునిక పరికరాల ప్రారంభం

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 27( ప్రజాజ్యోతి ): పేదలకు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా ఆస్పత్రిలో సిఎస్ఆర్ నిధులతో సమకూర్చిన ఆధునిక వైద్య పరికరాలను ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జిల్లా ఆస్పత్రి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిరంతరం సహకరిస్తోందని పేర్కొన్నారు. ఎన్టీపీసీ సిఎస్ఆర్ నిధులతో లాప్రోస్కోపీ, ఈసీజీ, సిటిజి మిషన్లు సహా పలు ఆధునిక పరికరాలు అందించామని తెలిపారు. ఇంకా అవసరమైన పరికరాలను కూడా త్వరలో సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.జిల్లా ఆస్పత్రి నిర్వహణకు ప్రతి ఏడాది సగటున రూ.50 నుంచి 70 కోట్ల వరకు ఎన్‌హెచ్ఎం నిధులు అందుతున్నాయని చెప్పారు. ఇది పేదలపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.కరోనా మహమ్మారి సమయంలో పీపీఈ కిట్ ధరించి ఆస్పత్రిని సందర్శించానని, ఫ్రంట్‌లైన్ వారియర్ల సేవలు తనను కదిలించాయని గుర్తుచేశారు. ఆ సమయంలో గ్లౌజులు, మాస్కులు లేని పరిస్థితుల్లో సిబ్బంది ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తించి, ఎంపీ నిధుల నుంచి తక్షణ సాయాన్ని అందించామని తెలిపారు.గతంలో అవసరమైన పరికరాల కొరత వల్ల పేద రోగులను ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేయాల్సిన పరిస్థితి ఉండేదని, ఇకపై అలాంటి పరిస్థితి రాకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కరీంనగర్ జిల్లా ఆస్పత్రిని ఉత్తర తెలంగాణలో ఆదర్శవంతమైన హాస్పిటల్‌గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.కేంద్ర నిధులు, సిఎస్ఆర్ సహకారంతో ఆస్పత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు.





## తెలంగాణ ఉద్యమకారుల సమావేశం విజయవంతం చేయాలి

### అమరవీరుల స్థూపం నుంచి ర్యాలీ ఫిలిం భవన్‌లో కీలక చర్చలు

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి ): కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నగర అధ్యక్షుడు గోడిశాల రమేశ్ గౌడ్ పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలోశుక్రవారం నగరంలోని ఒక ప్రముఖ హోటల్‌లో



ప్రాథమిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన ఉద్యమకారులకు, తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కార్యాచరణ రూపొందించాలని కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఒక కమిటీ ఏర్పాటు చేయడం స్వాగతార్హమని పేర్కొన్నారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్‌లో జరిగే సమావేశానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపం నుంచి ర్యాలీ ప్రారంభమై ఫిలిం భవన్‌కు చేరుకుంటుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు రామరాజు రామారావు, రాష్ట్ర కార్యదర్శి దయ్యాల ఓం ప్రసాద్, నగర అధ్యక్షుడు గోడిశాల రమేశ్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఊకంటి ఓంకార్, కేంసారం సమ్మయ్య, నగర ఉపాధ్యక్షుడు గోడిశాల సతీష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి మంద వెంకన్న, నగర సహాయక కార్యదర్శి పల్లె నారాయణ గౌడ్, వట్నాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ నిదర్శనం

### మంత్రి పొన్నం ప్రభాకర్ లయన్స్ క్లబ్‌లో 'లయన్ బొమ్మ వెంకటేశ్వర్' బ్లాక్ ప్రారంభం

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 27 (ప్రజాజ్యోతి ):




కరీంనగర్ లయన్స్ క్లబ్‌లో 'లయన్ బొమ్మ వెంకటేశ్వర్' పేరుతో నిర్మించిన నూతన బ్లాక్‌ను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మ వెంకన్న పేరుతో బ్లాక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు. సామాజిక సేవకు లయన్స్ క్లబ్ నిదర్శనమని అన్నారు. రేకుర్తి ప్రాంతంలో దూరదృష్టితో ఏర్పాటు చేసిన ఐ హాస్పిటల్ ద్వారా లక్షలాది మంది పేదలకు వైద్యసేవలు అందుతున్నాయని చెప్పారు.1988 సంవత్సరం నుంచి లయన్స్ క్లబ్ నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. ఇప్పటివరకు 8 లక్షల 52 వేల మందికి ఓపీ సేవలు అందించగా, 1,21,000 మందికి ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించారని వివరించారు. అదనంగా 95 వేల మంది బీపీఎల్‌కు పైబడిన వారికి కూడా శస్త్రచికిత్సలు చేసినట్లు వెల్లడించారు. 9,000 గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించడం గర్వకారణమని అన్నారు. తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు 2010లో అన్యాక్రాంతమైన స్థలాన్ని అధికారులతో మాట్లాడి సుమారు నాలుగున్నర ఎకరాలను స్మశాన వాటిక కోసం కేటాయింపునకు సహకరించానని గుర్తుచేశారు. లయన్స్ క్లబ్ లేకపోతే ఆ ప్రాంత అభివృద్ధి సాధ్యపడేదే కాదని వ్యాఖ్యానించారు. సామాజిక కార్యక్రమాలకు లయన్స్ క్లబ్ ఒక వేదికగా నిలుస్తోందని, విద్యా మరియు వైద్య రంగాల్లో విశేష సేవలు అందిస్తోందని కొనియాడారు. భవిష్యత్తులో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.సామాజిక సేవల పట్ల యువతలో ఆసక్తి పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. బొమ్మ వెంకన్న సోదరునిగా వ్యక్తిగతంగానూ ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సేవాభావంతో పనిచేస్తున్న కార్యకర్తలు పాల్గొన్నారు.



## గర్భిణీ మహిళలకు, చిన్నారులకు కీలక సేవలు అందిస్తున్న అంగన్వాడి కేంద్రాలు

చొప్పదండి, ఫిబ్రవరి 27 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలంలో మొత్తం 46 అంగన్వాడి కేంద్రాలు పనిచేస్తూ గ్రామీణ,పట్టణ ప్రాంత ప్రజలకు కీలక సేవలు అందిస్తున్నాయి. ముఖ్యంగా గర్భిణీ మహిళలు, బాలింతలు, ఐదేళ్ల లోపు చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యకు ఈ కేంద్రాలు పునాదిగా నిలుస్తున్నాయి. చొప్పదండి మండలాన్ని చొప్పదండి, ఆర్నకొండ రెండు సెక్టార్లుగా విభజించి పర్యవేక్షిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్లు సంతోషి, మస్రత్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు పౌష్టికాహారం, ఆరోగ్య పరీక్షలు, టీకాలపై అవగాహన, పిల్లలకు పౌష్టిక భోజనం, ప్రీ ప్రైమరీ విద్య అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యే ప్రధాన కేంద్రాలుగా ఇవి పనిచేస్తున్నాయి. చిన్నారుల్లో కుపోషనను నివారించడం, అక్షరాభ్యాసానికి అలవాటు చేయడం, తల్లుల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించడం అంగన్వాడి కేంద్రాల ప్రధాన లక్ష్యాలు. ప్రతిరోజు పిల్లలకు గుడ్డు, పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఎదుగుదలను పర్యవేక్షిస్తున్నారు. అంగన్వాడీ టీచర్లు ,ఆయాలు తక్కువ వేతనాలతోనే అయినా సమాజసేవనే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఇంటింటి సర్వేలు, గర్భిణీల నమోదు, టీకాల పర్యవేక్షణ వంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్నారు. కాగా కొన్ని కేంద్రాల్లో సొంత భవనాల లేమి, తాగునీరు ,మరుగుదొడ్లు, మౌలిక సదుపాయాల కొరత సమస్యగా మారింది . వేతనాల ఆలస్యం, పని భారం అధికంగా ఉండటం వల్ల సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారిస్తే గ్రామీణ ప్రాంతాల్లో తల్లి, బిడ్డల ఆరోగ్యం మరింత పెరుగుపడే అవకాశం ఉంది. సొంత భవనాలు, ఆధునిక వసతులు, సిబ్బందికి తగిన గౌరవ వేతనాలు అందిస్తే ఈ వ్యవస్థ మరింత ప్రభావవంతంగా మారనుంది. గ్రామీణ సమాజానికి వెన్నెముకలా నిలుస్తున్న అంగన్వాడి కేంద్రాలు నిజంగా ప్రజా ఆరోగ్యానికి తొలిమెట్టు అని చెప్పవచ్చు.



## అనారోగ్యంతో పోరాడుతున్న
# సభ్యునికి టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్-2843) అండ

– ఆర్థికసహాయం అందించిన నాయకత్వం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (హెచ్--2843) ఖమ్మం జిల్లా కమిటీ తమ సభ్యుని సంక్షేమం విషయంలో మానవత్వాన్ని చాటుకుంది. తీవ్ర అనారోగ్యంతో ఖమ్మం నగరంలోని కార్తీక్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మర్కారపు (బస్టాండ్) రమేష్‌ను జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ, కోశాధికారి అర్వపల్లి నగేష్ ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించి సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేశారు.సభ్యుల కష్టసుఖాల్లో తోడుగా నిలవడం తమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రమేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, యూనియన్ అండగా ఉ ంటుందని భరోసా ఇచ్చారు.వైద్యుల నుంచి రమేష్ ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకున్న నాయకులు,మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు.అవసరమైన పరీక్షలు,చికిత్సలు సమగ్రంగా చేపట్టి త్వరగా కోలుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (హెచ్ – 2843) ధ్యేయమని,అత్యవసర సమయంలో సంఘం అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కందరబోయిన నాగకృష్ణ, ఈసీ సభ్యులు ఓరుగంటి కిరణ్, లింగాల రామ్మూర్తి, కొణతాలపల్లి నాగేశ్వర రావు, టీబీజేఎ జిల్లా కోశాధికారి కాసోజు శ్రీధర్, నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్, పట్టణ కార్యదర్శి కప్పల మధు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ తదితరులు పాల్గొని ఐక్యతను చాటుకున్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్

– చిన్నయ్య నాయక్



**రఘునాథపాలెం ప్రజాజ్యోతి** రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండా గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ భూక్య చిన్నయ్య నాయక్ మరియు గ్రామ కార్యదర్శి సిరిగిరి రూపా దేవి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఎండలు ముదురుతున్న సందర్భంగా వాళ్లకు షెడ్ నెట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కొత్తగా వచ్చిన రూల్స్ ప్రకారం పనులు చేసుకుంటూ కూలీల పూర్తి వేతనం పొందాలని సూచించారు. కచ్చితంగా నాలుగు గంటలు పని ప్రదేశంలోనే ఉ ంటూ మొదటి ఫోటో చివరి ఫోటో దిగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాను భీమ్లా నాయక్,మేట్ భూక్యా కృష్ణ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను జాగ్రత్తగా నడపాలి




**ఇల్లందు, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి:** ప్రతి ఒక్క వాహనదారుడు వారి వాహనాలను జాగ్రత్తగా నడపాలని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ సూచించారు. శుక్రవారం స్థానిక ఐతా ఫంక్షన్ హాల్ లో ఎర్రైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి ఆదేశాలు, ఇల్లందు డిఎస్పి సూచనల మేరకు ఆటో, లారీ డ్రైవర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు. డ్రైవర్లు వాహనాలను అతి వేగంగా కాకుండా సురక్షితంగా నడపాలని కోరారు. ప్రతి డ్రైవర్ కు తప్పనిసరిగా లైసెన్స్ తో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో అతి నమ్మకం, నిర్లక్ష్యం ఉండవద్దని పేర్కొన్నారు. ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహనా లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అనంతరం వెంకటేశ్వర ఆప్టికల్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కళ్లద్దాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంధం వెంకటేశ్వర్లు, ఎస్ఐ సమ్మిరెడ్డి, పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ మరమ్మత్తులు చేయాలని వినతి

**ఇల్లందు, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు 24 ఏరియాలో గల మున్సిపల్ వాటర్ ట్యాంక్ మరమ్మత్తులు చేయాలని శుక్రవారం 22వ వార్డు కౌన్సిలర్ కోర్లపాటి శివకిరణ్ మున్సిపల్ డిఈ కి వినతిపత్రం అందజేశారు. వాటర్ ట్యాంక్ నుంచి నీరు కారడం వల్ల ప్రక్కన నివసించే వారి ఇల్లు కూలే ప్రమాదం లేకపోలేదని వివరించారు. త్వరితగతిన వాటర్ ట్యాంక్ మరమ్మత్తులు చేయించాలని కోరారు.



# రోడ్డు ప్రమాద బాధితునికి ఆర్థికసాయం

– భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా చెక్కు అందజేత




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 27:**,ప్రజాజ్యోతి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెండు కాళ్లు నుజ్జునుజ్జు అయిన భద్రాచలం పట్టణానికి చెందిన లక్కోజు ప్రసాద్‌కు వసుధ ఫౌండేషన్ సభ్యులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. లక్కోజు ప్రసాద్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఆయనకు కుటుంబ సభ్యులు ఎవరూ లేని నేపథ్యంలో మిత్రులు వసుధ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాసరాజును సంప్రదించారు. వెంటనే స్పందించిన వసుధ ఫౌండేషన్ తరఫున రూ.7,000 ఆర్థిక సాయంగా చెక్కును భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా బాధితుడి మిత్రుడు రాజుకు అందజేశారు.అనంతరం భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని చాటుతాయని అన్నారు. అవసరమైన సమయంలో ముందుకు వచ్చే దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ, కుటుంబ అండదండలు లేని లక్కోజు ప్రసాద్‌కు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. చికిత్స ఖర్చులు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మరింత సహాయం అవసరమని పేర్కొన్నారు. దాతలు తన ఫోన్ పే నంబర్ 9989549634 ద్వారా సహాయం అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేతన మీసేవ నిర్వాహకులు భూక్యా రంజిత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం,
# క్రీడా నైపుణ్యం గురుకులాలోనే సాధ్యం: ప్రిన్సిపల్ రాధిక



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి** నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం, క్రీడా నైపుణ్యం విద్యార్థుల్లో పెంపొందించే సామర్థ్యం గురుకులాలకే సాధ్యమని పాసంగులపాటి రాధిక అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ రాధిక శుక్రవారం ప్రజా జ్యోతితో మాట్లాడారు. వైరా జ్యోతిరావు పూలే గురుకులంలో ప్రస్తుతం 400 మంది విద్యార్థులు చదువుతున్నారని చెప్పారు. ఇక్కడ హై క్వాలిఫైడ్ టీచర్లచే విద్యాబోధన జరుగుతుందన్నారు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు అందిస్తున్నామని, నెలలో 2 సార్లు మటన్, 2సార్లు చికెన్ మెనూ ఉ ంటుందన్నారు. ప్రతిరోజు గుడ్డుతో పాటు ఈవినింగ్ సీజనల్ ఫ్రూట్స్, అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం మెష్ చార్జీలు పెంచడంతో, విద్యార్థులకు పుష్కలంగా నాణ్యమైన మెనూ, అందిస్తున్నామని అన్నారు., బుక్స్, నోట్స్, ఏడాదికి 3 జతల బట్టలు, షుతో పాటు ప్రతినెల కాస్మోటిక్ ఖర్చులకు ప్రభుత్వం 270 ప్పిల్లల అకౌంట్లోనే వేస్తుందన్నారు. విద్య,తో పాటు క్రీడల్లోనూ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని తెలిపారు. 8మంది స్కేల్ టీచర్లు ఉండగా, మరో 14 మంది ఔట్సోర్సింగ్ టీచర్లు ఉన్నారని తెలిపారు. క్రీడల్లో నైపుణ్యం కలిగిన, జేఎల్ క్యాడర్ పిడి సమక్షంలో ప్రతిరోజు సాయంత్రం గ్రౌండ్లో ఆటలాడిస్తామని చెప్పారు. వేసవికాలంలో బయట ప్రాంతాలకు తీసుకెళ్లి, సిమ్మింగ్ తో పాటు, పిల్లల ఆసక్తిని బట్టి ఇతర ఆటలు నేర్పిస్తామని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని, ప్రభుత్వం గురుకులాలపైన ప్రత్యేక దృష్టి పెట్టి ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తుందని గుర్తుచేశారు. పేద విద్యార్థుల తల్లిదండ్రులు అపోహలకు లోనై, ప్రైవేట్ స్కూళ్ల ఆకర్షణ ప్రచారాలకు మొగ్గు చూపుతున్నారని అన్నారు. పేద విద్యార్థుల కోసమే గురుకులాలు ఉన్నాయని వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత తమపై ఉందన్నారు. 480 మంది పిల్లలు సామర్థ్యం ఉన్న వైరా జ్యోతిరావు పూలే గురుకులంలో 400 మంది చదువుతున్నారని, వచ్చే ఏడాదికి సీట్లు పూర్తిగా భర్తీ అవుతాయని చెప్పారు. 14 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన సౌకర్యాలతో కూడిన భవనాలను కే వి సి ఎం డిగ్రీ కళాశాల చైర్మన్ కొండబోలు రవి ప్రభుత్వానికి బదలాయించిన విషయాన్ని తెలియజేశారు. విశాలమైన కాలేజీ ప్రాంగణం దొరకడం విద్యార్థుల అదృష్టం అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలోనే చదివించాలని ప్రిన్సిపల్ రాధిక సూచించారు.

## విద్యార్థుల క్రీడా నైపుణ్యం
# గురుకులాలోనే సాధ్యం: ప్రిన్సిపల్ రాధిక

**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 27 ప్రజా జ్యోతి** నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం, క్రీడా నైపుణ్యం విద్యార్థుల్లో పెంపొందించే సామర్థ్యం గురుకులాలకే సాధ్యమని పాసంగులపాటి రాధిక అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ రాధిక శుక్రవారం ప్రజా జ్యోతితో మాట్లాడారు. వైరా జ్యోతిరావు పూలే గురుకులంలో ప్రస్తుతం 400 మంది విద్యార్థులు చదువుతున్నారని చెప్పారు. ఇక్కడ హై క్వాలిఫైడ్ టీచర్లచే విద్యాబోధన జరుగుతుందన్నారు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు అందిస్తున్నామని, నెలలో 2 సార్లు మటన్, 2సార్లు చికెన్ మెనూ ఉ ంటుందన్నారు. ప్రతిరోజు గుడ్డుతో పాటు ఈవినింగ్ సీజనల్ ఫ్రూట్స్, అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం మెష్ చార్జీలు పెంచడంతో, విద్యార్థులకు పుష్కలంగా నాణ్యమైన మెనూ, అందిస్తున్నామని అన్నారు., బుక్స్, నోట్స్, ఏడాదికి 3 జతల బట్టలు, షుతో పాటు ప్రతినెల కాస్మోటిక్ ఖర్చులకు ప్రభుత్వం 270 ప్పిల్లల అకౌంట్లోనే వేస్తుందన్నారు. విద్య,తో పాటు క్రీడల్లోనూ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని తెలిపారు. 8మంది స్కేల్ టీచర్లు ఉండగా, మరో 14 మంది ఔట్సోర్సింగ్ టీచర్లు ఉన్నారని తెలిపారు. క్రీడల్లో నైపుణ్యం కలిగిన, జేఎల్ క్యాడర్ పిడి సమక్షంలో ప్రతిరోజు సాయంత్రం గ్రౌండ్లో ఆటలాడిస్తామని చెప్పారు. వేసవికాలంలో బయట ప్రాంతాలకు తీసుకెళ్లి, సిమ్మింగ్ తో పాటు, పిల్లల ఆసక్తిని బట్టి ఇతర ఆటలు నేర్పిస్తామని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని, ప్రభుత్వం గురుకులాలపైన ప్రత్యేక దృష్టి పెట్టి ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తుందని గుర్తుచేశారు. పేద విద్యార్థుల తల్లిదండ్రులు అపోహలకు లోనై, ప్రైవేట్ స్కూళ్ల ఆకర్షణ ప్రచారాలకు మొగ్గు చూపుతున్నారని అన్నారు. పేద విద్యార్థుల కోసమే గురుకులాలు ఉన్నాయని వారి భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత తమపై ఉందన్నారు. 480 మంది పిల్లలు సామర్థ్యం ఉన్న వైరా జ్యోతిరావు పూలే గురుకులంలో 400 మంది చదువుతున్నారని, వచ్చే ఏడాదికి సీట్లు పూర్తిగా భర్తీ అవుతాయని చెప్పారు. 14 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన సౌకర్యాలతో కూడిన భవనాలను కే వి సి ఎం డిగ్రీ కళాశాల చైర్మన్ కొండబోలు రవి ప్రభుత్వానికి బదలాయించిన విషయాన్ని తెలియజేశారు. విశాలమైన కాలేజీ ప్రాంగణం దొరకడం విద్యార్థుల అదృష్టం అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలోనే చదివించాలని ప్రిన్సిపల్ రాధిక సూచించారు.

# కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకో

– భూదాన్ భూముల విషయంలో కేటీఆర్ వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన పలువురు కాంగ్రెస్ నేతలు

– బాలసాని లక్ష్మీనారాయణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ కార్పొరేటర్ కమర్తపు మురళీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక విలేఖరుల సమావేశంలో శాసనమండలి మాజీ సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సీనియర్ కార్పొరేటర్ కమర్తపు మురళీ లు మాట్లాడుతూ భూదాన్ భూములపై ప్రతిపక్షాలు తలా ఒకమాట చెపుతున్నాయన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ వాళ్ళు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన విమర్శించారు.జిల్లా మంత్రులను మూర్ఖులంటున్న కేటీఆర్ అతి పెద్ద మూర్ఖుడని ఆయన మండిపడ్డారు..గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో పరిష్కారం చేయకపోవడం వల్లే ఇప్పుడు ఈ విషయం రాద్ధాంతం అయిందని ఆయన అన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములకు పరిష్కారం చూపించబోతుందని ఆయన పేర్కొన్నారు.జిల్లా మంత్రులు పేదలకు వ్యతిరేకం కాదని ఆయన చెప్పారు..ఇందిరమ్మ రాజ్యంలో వారు మంత్రులుగా ఉండి పేద ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని ఆయన తెలిపారు.దళారుల మాటలు విని ఇక్కడ నివాసం ఉంటున్న వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం మంచి దారి చూపించే ప్రయత్నం చేస్తోందని ఆయన చెప్పారు.అర్హత ఉ న్న వారిని ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.ప్రతిపక్షలు ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలి కానీ ఇలా పేద ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదని ఆయన చెప్పారు.మూడు సంవత్సరాలు ఇక్కడే ఉండండి అని బి ఆర్ ఎస్ నాయకులు వచ్చి మోస పూరిత మాటలు చెపుతున్నారని వారిలాగా మోసం చేసే ప్రభుత్వం కాదని ఆయన అన్నారు..ఇళ్ళు కోల్పోయిన అర్హులైన పేదలకు ప్రభుత్వ స్థలంలోఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని ఆయన తెలిపారు.ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిని ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని ఆయన చెప్పారు.భూదాన్ భూముల్లో పేదల నుండి డబ్బులు వసూలు చేసిన వారిని శిక్షించాలని కలెక్టర్ ను కోరడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మేయర్ పునుకొల్లు నీరజ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి,మూడుముంతల గంగరాజు యాదవ్ బచ్చలకూరి నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు
# భరోసాగా పీవీఆర్ యూత్ కమిటీ

– పరసా వెంకట్ ఆధ్వర్యంలో పరీక్షా సామగ్రి అందజేత – క్లాస్ ఫస్ట్‌కు పది వేల రూపాయల ప్రోత్సాహకం




**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 27,ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి సార్వత్రిక పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పీవీఆర్ యూత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పరసా వెంకట్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు, స్కేలు అందజేశారు.ఈ సందర్భంగా పరసా వెంకట్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. లక్ష్యసాధన కోసం సమయపాలన ఎంతో ముఖ్యమని తెలిపారు. చదువు ద్వారానే భవిష్యత్తు బలపడుతుందని, పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోనాలని విద్యార్థులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి ఆనంద్ కుమార్, స్థానిక ఎస్సై విజయసింహారెడ్డి, మండల అధికారులు కూడా విద్యార్థులను ఉద్దేశించి చదువు ప్రాముఖ్యతను వివరించారు. పరీక్షల సమయంలో ఆత్మవిశ్వాసంతో ప్రశ్నలకు సమాధానాలు రాయాలని, ఒత్తిడికి లోనుకాకుండా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. అంతేకాకుండా తరగతిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థికి పది వేల రూపాయల నగదు బహుమతిని పరసా వెంకట్ ప్రకటించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రకటనతో విద్యార్థుల్లో మరింత ఉత్సాహం నెలకొంది.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి మహాలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంగోతు వెంకటేశ్వరావు, బీసీ సంక్షేమ ప్రత్యేక అధికారి ఎస్.కే. బురాన్, మాజీ సర్పంచ్ బోడ పద్మ, శివాలయ ఉ పాధ్యక్షుడు గుజ్జా పూర్ణ, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల వెంకట్రావు, మండల కాంగ్రెస్ నాయకులు బొల్లికొండ సత్యం, పరసా రాము, ఇనపనూరి జమలయ్య, గుగులోత్ సాయిరామ్, లకావత్ రాజు, బాలసాని శ్రీను, చింతం నరసింహారావు, చల్ల లక్ష్మణ్ రావు, పోతుగంటి రాంబాబు, లాలు, భూక్యా నాగరాజు, గోదా వెంకటేశ్వర్లు, సిద్దెల వెంకటేశ్వర్లు, బడుగు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిఓ, ఎస్పిని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్



**ఇల్లందు, ఫిబ్రవరి 27, ప్రజాజ్యోతి:** ఐటిడిఎ పిఓ రాహుల్, జిల్లా ఎస్పి రోహిత్ రాజు లను శు క్రవారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి నేడు సింగరేణి స్కూల్ గ్రౌండ్ లో జరగనున్న సంత్ సేవాలాల్ జయంతి ముగింపు వేడుకలకు అతిథులుగా హాజరు కావాలని ఆహ్వానం అందజేశారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎంపి బలరాం నాయక్ లు హాజరవుతున్నట్లు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో రెపల్లెవాడ సర్పంచ్ బానోత్ శారద, సుదిమళ్ల మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, టౌన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, నాయకులు బానోత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# చిలుకూరు పూర్వ ప్రధానార్చకుడు సౌందర్ రాజన్ కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు ఆయన తనయుడు, ఆలయ ప్రస్తుత ప్రధాన అర్చకుడు రంగరాజన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఈ ప్రసిద్ధ ఆలయాన్ని సౌందర్ రాజన్ ఎంతో కాలం క్రమశిక్షణతో, సేవానిరతితో నిర్వహించారు. భక్తులతో మమేకమై స్వామి వారి ప్రసాదాన్ని, సేవా విధానాన్ని ఎంతో ప్రశాంతంగా వివరించేవారు. వీసా దేవుడిగా చిలుకూరి ఆలయాన్ని ఆయన ప్రసిద్ధి పొందేలా చేశారు. ఇక్కడ భక్తులందరికీ ఒకేతరహా దర్శనంతో అవకాశ కల్పించారు. హుండీ లేకుండా చేశారు. భక్తులు నేరుగా దర్శనం కలిగించుకునేలా ఆలయాన్ని



తీర్చిదిద్దారు. అలాగే ఆలయాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం ప్రయత్నించినా కోర్టుల ద్వారా దివంగత సౌందర్ రాజన్ పోరాడి అడ్డుకున్నారు. ఇకపోతే సౌందర్ రాజన్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కామర్స్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. సుదీర్ఘ కాలం ప్రొఫెసర్‌గా, తరవాత ఆయన ఉస్మానియా వర్సిటీ రిజిస్ట్రార్‌గా కూడా పనిచేసి రిటైర్ అయ్యారు. తరవాత వంశపారంపర్య ఆలయ అర్చకవృత్తిలో స్థిరపడ్డారు. ఆయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. సమాచారశాఖ మాజీ కమిషనర్ కెవి రమణాచారి, తెలంగాణ శ్రీవైష్ణవసంఘం ప్రతినిధులు కూడా సంతాపం తెలిపారు. సౌందర రాజన్ మరణించారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అధ్యాపకుడిగా, రిజిస్ట్రార్‌గా ఎంతో మంచి పేరు గడించిన సౌందర రాజన్ ఆధ్యాత్మిక చైతన్యం విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. చిలుకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. సౌందర రాజన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని భగవంతుడిని ప్రార్థించారు. సౌందర రాజన్ మృతిపట్ల ముఖ్యమంత్రి వారి కుటుంబానికి, శ్రేయోభిలాషులకు సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. చిలుకూరు ఆలయ ప్రధాన అర్చకులు సౌందరరాజన్ మృతిపై మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాలపాటు చిలుకూరు బాలాజీ స్వామి సేవలో అంకితభావంతో పనిచేశారని తెలిపారు. గొప్ప అధ్యాత్మికవేత్తగా గుర్తింపు పొందారని వివరించారు. ఆయన మరణం ఆధ్యాత్మిక రంగానికి తీరనిలోటని తెలిపారు.

## విద్యా కమిషన్‌లో విద్యావేత్తలేరీ?

### విద్యావేత్తలే లేని కమిటీ నివేదికతో సాధించేదేమిటి? బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్‌లో అనుభవమున్న విద్యావేత్తలు లేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్‌లో స్కూల్ పిల్లలకు గానీ, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై హరీష్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు విద్యావేత్తలే లేని కమిటీని వేసి, వారితో విద్యా విధానంపై నివేదిక ఇప్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యా కమిషన్‌లో అసలైన విద్యావేత్తలు ఎక్కడ అని ప్రశ్నించారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు మినహా, ఎడ్యుకేషన్ లో పీహెచ్‌డీ చేసిన వాళ్లు కానీ, స్కూల్ సిలబస్ తయారీలో, కోర్ సైన్స్ సబ్జెక్టుల్లో పట్టున్న వాళ్లు కానీ ఈ కమిటీలో ఒక్కరైనా లేరని పేర్కొన్నారు. ఈ కమిటీ చైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అని పైగా ఆయనొక ఇంజనీర్ అని అన్నారు. ఆఫీసులు నడపడం వేరు. చదువులు చెప్పడం వేరు. పరిపాలనలో అనుభవం ఉన్నంత మాత్రాన. పిల్లల సైకాలజీ, పాఠాలు చెప్పే పద్ధతుల మీద పూర్తి అవగాహన ఉన్నట్టా. తెలంగాణ విద్యా భవిష్యత్తును మార్చేంత అర్హత, నైపుణ్యం ఈ కమిటీకి ఉందని మీరు నిజంగానే నమ్ముతున్నారా అంటూ ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్‌లో విద్యావేత్తలు, అనుభవం ఉన్న టీచర్లు, పిల్లల మనస్తత్వం తెలిసిన చైల్డ్ సైకాలజిస్టులు, సబ్జెక్ట్ నిపుణులు లేకుండానే రాష్ట్రానికి ఏకంగా ఒక కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచన మీకే దక్కుతుందని పేర్కొన్నారు.సిలబస్ ఎలా ఉండాలి, బోధనా పద్ధతులు ఎలా ఉండాలి అనేది గ్రౌండ్ లెవెల్లో పాఠాలు చెబుతున్న సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్ కు తెలుస్తుంది కానీ.. అసలు ఆ సంబంధమే లేని అధికారులకు, వేరే రంగాల వారికి ఎలా తెలుస్తుందని నిలదీశారు. విద్యావ్యవస్థ మీద కనీస అవగాహన లేకుండా, అర్హత లేని వారితో ప్రయోగాలు చేయడం అంటే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని అన్నారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి ఎంత నిర్లక్ష్యంగా గాలికి వదిలేశారో చెప్పడానికి ఈ కమిటీ ఏర్పాటే ఒక ఉదాహరణ అని విమర్శించారు. కొత్త విద్యా విధానం విషయంలో తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పారదర్శకతను కోరుకుంటున్నారని తెలిపారు. గడిచిన రెండేండ్లుగా విద్యాశాఖను గాలికి వదిలేసి, సబ్జెక్ట్ తెలిసిన విద్యావేత్తలకు ఈ బాధ్యత అప్పగించకుండా, సంబంధం లేని వారితో కమిటీ వేసి కాలయాపన చేసి ఏం సాధించినట్లని ఆరోపించారు. వేసిన కమిటీ ఎంత గొప్పగా ఉంటే, వారిచ్చిన నివేదిక ఇంకెంత గొప్పగా ఉంటుందో అర్థమవుతున్నదని, విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించే నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు.

# కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలోని 7, 36 డివిజన్ లలో పర్యటించిన మేయర్ కొలగాని

కరీంనగర్ కార్పొరేషన్ ఫిబ్రవరి 27(ప్రజా జ్యోతి) డివిజన్ పరిసరాలను పరిశుభ్రంగా మార్చి.... పారిశుధ్య పనులను మరింత మెరుగు పరచాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులు, కార్మికులను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుధ్య నిర్వాహణలో భాగంగా శుక్రవారం ఉదయం 7,36 డివిజన్ లలో పర్యటించారు. మొదటగా 36 వ డివిజన్ లో కార్పోరేటర్ తోట అనిల్ తో కలిసి మారుతి నగర్ జెండా చౌరస్తా వద్ద పారిశుధ్య కార్మికుల హాజరు రికార్డును తనిఖీ చేశారు. పారిశుధ్య అధికారులు, కార్మికులను పారిశుధ్య పనులు చేపడుతున్న తీరు వాటి వవరాలను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య పనుల నిర్వహణపై కార్మికులకు పలు సూచనలు చేసి....కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీస్కరావాలని కార్మికులకు సూచించారు. అనంతరం 7 వ డివిజన్ హౌజింగ్ బోర్డులో కార్పోరేటర్ ఆకుల నందిని ఉదయ్ తో కలిసి పాదయాత్ర ద్వారా పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. పలు కాలనీల్లో పరిసర ప్రాంతాలను పరిశుభ్రం చేస్తున్న కార్మికులతో మాట్లాడి... సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హౌజింగ్ బోర్డులో స్థానికంగా రెండు పార్కులను సందర్శించి... పరిశీలించారు. పార్కులో వాకర్ల సమస్యలు అడిగి తెలుసుకొని...వాకర్లు దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని



హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ...నగర పారిశుద్యాన్ని మరింత మెరుగు పరిచేందుకు కార్మికులు, అధికారులు, సిబ్బంది కృషి చేయాలని అన్నారు. కార్మికులు, సిబ్బంది ప్రతి రోజు విధులకు తప్పక హాజరై... పరిసరాలను పరిశుభ్రం చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు జవానులు, ఎస్సెలు స్పందించి... వెను వెంటనే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీస్కోవాలన్నారు. కార్మికులకు అవసరాలను బట్టి కావల్సిన పనిముట్లు సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. డివిజన్ల వారిగా స్వచ్ఛ్ ఆటో వాహనాలు ప్రతి ఇంటి నుండి చెత్తను వేరు వేరుగా సేకరించేలా జవానులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉదయం పారిశుధ్య పనులు కొనసాగే సమయంలో జవానులు, ఎస్సెల, ససుపర్ వైజర్లు పర్యవేక్షణ చేయాలన్నారు. స్వచ్ఛ్ ఆటోలు, ట్రాక్టర్ వాహనాల ద్వారా చెత్తను ఎప్పటికప్పుడు డీఆర్ సీసీలు, డంపు యార్డుకు తరలించాలన్నారు. సెగ్రిగేషన్ ప్రక్రియ ను తప్పక పాటించి... డంపు యార్డుకు వెల్లే చెత్తను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి స్వచ్ఛ్ ఆటోలో తడి, పొడి చెత్తకు సంబంధించి పార్టేషన్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎక్కడ జీవిపి ( గార్బేజ్) పాయింట్ల వద్ద చెత్త కనబడకుండ చూడాలని... గార్బేజ్ పాయింట్ల వద్ద చెత్త పడకుండ జవానులు బాధ్యత వహించాలని ఆదేశించారు. డివిజన్ల లో కార్మికులను సర్దుబాటు చేస్తూ... పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డివిజన్లలో పార్కులను కూడ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని.... పార్కులలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించాలని అన్నారు. వాకర్లు, స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కుల నిర్వహణ చేపట్టాలన్నారు. డివిజన్ లలో డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఓపెన్ డ్రైనేజీలు ఉన్న చోట చెత్త, సిల్టును తొలగించి... మురుగు నీరు నిలువకుండ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా రెండు లేక మూడు డ్రైనేజీలు ఒకే చోట కలిసే జంక్షన్ వద్ద, కల్వర్టుల వద్ద చెత్త పేరుకు పోకుండ చూడాలని... చెత్త, సిల్టును ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. డివిజన్ లలో పారిశుధ్యం మెరుగ్గా ఉంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని... ఆదిశగా పారిశుధ్య అధికారులు, సిబ్బంది, కార్మికులు పారిశుధ్య పనులు చేయాలని ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు కూడ తమ ఆరోగ్యం పట్ల కూడ శ్రద్ధ వహించాలని... పనులు చేసే సమయంలో నగరపాలక సంస్థ ద్వారా అందించిన ఆప్రాన్ లు, చేతులకు గ్లౌజులు, బూట్లు తప్పక వేస్కోవాలని అన్నారు. తెల్లవారు జామున రోడ్లను శుభ్రపరిచే సమయం కార్మికులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పారిశుధ్య పనుల పై సూపర్ వైజర్లు, ఎస్సె, జవానులు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి... సంబంధిత సమస్యను వెంటనే పరిష్కరించేలా పారిశుధ్య కార్యక్రమాలు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు తోట అనిల్, ఆకుల నందిని ఉదయ్, ఎంహెచ్ఓ సుమన్, సానిటేషన్ సూపర్ వైజర్ శ్యామ్ రాజ్, ఎస్సె శ్రీధర్, జవానులు పాల్గొన్నారు. మాజీ కార్పోరేటర్ ఆకుల పద్మప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి

మొదటిపేజీ తరువాయి..

చర్చించారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తి చేసేందుకు హోటల్స్‌కి రేటింగ్, సర్టిఫికేట్ ఇచ్చే విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ విషయంలో అడ్వాన్స్‌డ్ ఎక్విప్‌మెంట్ వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు. నగరంలోని సిగ్నల్ జంక్షన్స్, సర్కిల్స్‌లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసి పట్టాలని సూచించారు. ఇందుకు



అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ఉన్న అన్ని స్ట్రీట్‌లైట్స్‌కు ప్రత్యేక నెంబర్ ఇచ్చి డ్యాష్ బోర్డుకు కనెక్ట్ చేయాలని సూచించారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నగర పరిధిలో ఫుడ్ సేఫ్టీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. హోటల్స్‌లోని కిచెన్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు. తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలిని సీఎం రేవంత్‌రెడ్డిసూచన చేశారు. టెక్నాలజీ ద్వారా సమస్య తలెత్తిన చోట వెంటనే పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. హోటల్స్ లోని కిచెన్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలి తరచూ తనిఖీలు నిర్వహించడంతో పాటు ప్రత్యేక మానిటరింగ్ వింగ్ ఎప్పటికప్పుడు పరిశీలించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు ముందుగా కొన్ని ఏరియాలను గుర్తించి పైలట్ ప్రాజెక్టుగా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలన్నారు.

# లొంగిన మావోయిస్టులకు అండ

మొదటిపేజీ తరువాయి..

మావోయిస్టుల పునరావాసంపై హామీ ఇచ్చారు. లొంగిపోయిన మావో నేతలపై ఉన్న రివార్డును వెంటనే అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అనుమతిస్తే జైల్లో ఉన్న



మావోయిస్టులను కలుస్తామని మావోయిస్టు నేతలు పేర్కొన్నారు. అలాగే , లొంగిపోయిన మావోయిస్టుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. లొంగిపోవ టానికి చొరవ చూపిన ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కి మావోయిస్ట్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. చట్టప్రకారం పునరావాసం, రక్షణ పరమైన సహకారం తమ ప్రభుత్వం అందిస్తుందని భరోసా కల్పించారు. మావోయిస్టుల లొంగుబాటుపై తెలంగాణ అసెంబ్లీలో ప్రకటన చేస్తానని తెలిపారు. మావోయిస్టులతో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు బాగున్నాయని మావోయిస్టులు అన్నారు. ఈ ప్రభుత్వ లొంగుబాటు పాలసీ బాగుందని సీఎంకు మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ తెలిపారు. తమ భవిష్యత్ ప్రణాళికలపై సీఎం రేవంత్‌రెడ్డికి మావోయిస్టు అగ్రనాయకులు వివరించారు.

# తమిళనాట ఒకే విడతలో ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

జరిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల రాష్ట్రంలో జరిపిన ఎస్ఐఆర్ పక్రియ దేశానికే ఒక మోడల్‌గా నిలిచిందని, విజయవంతంగా ఈ పక్రియ పూర్తయిందని చెప్పారు. ఎస్ఐఆర్‌తో పెద్ద ఎత్తున ఓటర్లను జాబితా నుంచి తొలగించనున్నట్టు కొన్ని రాజకీయల పార్టీలు విమర్శించినప్పటికీ, ఓటర్ల జాబితా ప్రక్షాళన విషయంలో ఈసీ అధికారులు ఎంతో ప్రొఫెషనలిజం కనబరిచారని ప్రశంసించారు. ఇటీవల కాలంలో ఏమాత్రం పొరపాట్లకు తావీయకుండా బీహార్ ఎన్నికలు జరిగాయని, అంతకు మించి మరింత మెరుగ్గా తమిళనాడులో ఎన్నికలు నిర్వహిస్తామని, సరికొత్త రికార్డు సృష్టిస్తామని తెలిపారు. ఓట్ల లెక్కింపు పక్రియ పూర్తయిన ఏడు రోజుల వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల్లో నమోదైన ఓట్లతో వీవీపాట్ల స్లిప్పులను వెర్గి÷ చేసుకోవడానికి అభ్యర్థులను అనుమతిస్తామని సీఈసీ తెలిపారు. అయితే ఇందుకు కొంత మొత్తం చెల్లించాలని అన్నారు. ఈవీఎం రౌండ్లకు ముందు పోస్టల్ బ్యాలెట్లను రెండు రౌండ్లు కౌంటింగ్ జరుపుతామని చెప్పారు.

# సౌత్ గ్రూప్ అంటూ పేర్కొనడాన్ని తప్పపట్టిన కోర్టు

మొదటిపేజీ తరువాయి..

న్యాయస్థానం హెచ్చరించింది. 'సౌత్ గ్రూప్' అనే పదానికి చట్టంలో ఎలాంటి ఆధారం లేదని స్పష్టం చేసింది. నేరం నిరూపించడానికి ప్రాంతం లేదా వారు ఎక్కడి వాళ్లు అన్నది సంబంధం లేదని తేల్చిచెప్పింది. మరి మిగతా నిందితులను 'నార్త్ గ్రూప్' అని ఎందుకు పేరు పెట్టలేదని... ఇది ఒకపక్షపాతంగా కనిపిస్తోందని మందలించింది. ప్రాంతం ఆధారంగా ఇలా పిలవడం వల్ల ప్రజల్లో, కోర్టులో కూడా ఒక తప్పుడు భావన కలుగుతుందని సీబీఐ కోర్టు అభిప్రాయపడింది. క్రిమినల్ కేసులు వ్యక్తి చేసిన పనిపై ఆధారపడి ఉండాలని, అతను ఎవరు..?, ఎక్కడి వాళ్లు,? అన్నవిషయంపై కాదని స్పష్టం చేసింది.

# రాష్ట్రంలో కాంగ్రెస్ ఉన్నా.. నడిగడ్డ బిఆర్ఎస్ వెనకే

మొదటిపేజీ తరువాయి..

ష్లలె ప్రకృతి వనాల్లో చెట్ల నరుకులు వంటి చర్యలు రాష్టాన్ని వెనక్కి నెడుతున్నాయని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని, రైతు బంధు, ఎరువుల సరఫరా వంటి అంశాల్లో రైతులను తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇప్పుడు కాంగ్రెస్ నిజ స్వరూపం అర్థమైందన్నారు.ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామి రెడ్డి ప్రజల సమస్యలపై అంకితభావంతో పనిచేసే నాయకుడని, ఎమ్మెల్యే విజయుడు కూడా అదే తత్వాన్ని కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే ప్రయత్నాలు చేస్తుందని ముందుగానే హెచ్చరించిన కేటీఆర్, పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరోసారి కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.




## సౌమ్య కుటుంబానికి విశ్రాంత ఉద్యోగుల బాసట

హైదరాబాద్,ఫిబ్రవరి27(ప్రజాజ్యోతి): విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి ఎక్సైజ్ శాఖ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అండగా నిలిచింది. అసోసియేషన్ సభ్యులు తమ ఒక రోజు పెన్షన్ మొత్తాన్ని విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు రూ.2.80 లక్షల చెక్కును ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సౌమ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కష్టకాలంలో ఉన్న ఒక సహోద్యోగి కుటుంబానికి విశ్రాంత ఉద్యోగులు తమ పెద్ద మనసుతో అండగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. అంకితభావంతో పనిచేస్తూ ప్రాణాలు కోల్పోయిన సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం ఇప్పటికే రూ. కోటి ఆర్థిక సాయంతో పాటు, ఆమె సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించిందని గుర్తుచేశారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఎక్సైజ్ సిబ్బంది కృషిని ప్రభుత్వం గుర్తిస్తుందని, వారికి అన్నివేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో గంజాయి, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ఎక్సైజ్ శాఖలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న బదిలీల పక్రియకు మోక్షం లభించనుందని మంత్రి జూపల్లి వెల్లడించారు. వారం రోజుల్లోగా సుమారు 2,500 మంది కానిస్టేబుళ్ల బదిలీలను పూర్తి చేస్తామని, అనంతరం ఇతర హోదాల్లోని అధికారుల బదిలీలను దశలవారీగా చేపడతామని వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లికార్జున స్వామి జాతరలో చిన్నారి మృతి చెందడం పట్ల మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారని, మిగిలిన వారి కోసం గాలిస్తున్నారని తెలిపారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967